
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు
శుక్రవారం 4 ఆగస్టు 2017 | 16

'ఫిదా' సందడి



నెల్లూరులో 'ఫిదా' చిత్ర యూనిట్ సందడి చేసింది. దర్శకుడు శేఖర్ కమ్ముల, నిర్మాత దిల్‌రాజ్, హీరో వరుణ్‌తేజ్, సాయిపల్లవి, ఇతర నటీనటులు గురువారం రాత్రి నగరంలో విజయోత్సవ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం థియేటర్‌లో అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు.

- వివరాలు 2లో..



అవును.. ఇంతింతై వటుడింతైన చందంగా ఏదో సరదాగా క్రికెట్ బెట్టింగ్ ఆడిన వారే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బుకీలుగా మారారు. ఈ ఆట మాయలో పడి ఎంతోమంది సర్వం పోగొట్టుకుని చివరకు బలి దానాలకు సిద్ధమయ్యారు. నిర్వాహకులు మాత్రం రూ.కోట్లకు పడగలెత్తారు. క్రికెట్ బెట్టింగ్ కేసులో కృష్ణసింగ్‌తో పాటు మరో ఎనిమిదిమందిని ప్రధాన సూత్రధారులుగా పోలీసులు గుర్తించారు. వీరిలో ఎక్కువమంది కృష్ణసింగ్ శిష్యులే ఉండటం గమనార్హం. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన పీహెచ్‌డీ రామకృష్ణ క్రికెట్ బెట్టింగ్, పేకాటపై ప్రత్యేక దృష్టి పెట్టారు. స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ద్వారా ముమ్మర గాలింపు చేపట్టి 115 మందిని గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. పరారీలో ఉన్న మరో 27 మందిని పట్టుకునేందుకు గాలిస్తున్నారు.

ఇంతింతై బుకీ అంతై!



- జాతీయ క్రికెట్ బుకీలుగా 9 మంది
- ఎక్కువ మంది కృష్ణ సింగ్ శిష్యులే!
- మొదట సరదా.. ఆ తర్వాత అదే సర్వస్వం
- ఒక్కొక్కరిది ఒక్కో ప్రస్థానం
- తొలిదశలో 115 మంది అరెస్టు
- మరో 27 మంది కోసం ముమ్మర గాలింపు
- టీడీపీ, వైసీపీ నేతల అనుచరులే కీలకం
- జూదంలో ఎంతో మంది సమిధలు

8లో..

"క్రికెట్ బెట్టింగ్ ఎందరినో వీధులపాలు చేసింది. ఫిర్యాదులూ అందాయి. ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి పెట్టాం. జిల్లావ్యాప్తంగా దాడులు నిర్వహించి సూత్ర, పాత్రధారులతోపాటు ఎందరినో అరెస్టు చేశాం. పరారీలో ఉన్నవారినీ వదలం. ఇద్దరు డీఎస్పీలు, సీఐలను వీఆర్‌కు పంపాం. మిగిలినవారిపై కూడా విచారణ జరుగుతోంది. ఇంతటితో టాస్క్‌ఫోర్స్ ఆగదు. నిత్యం పని చేస్తుంటుంది. జిల్లాలో క్రికెట్ బెట్టింగ్‌లు ఉండకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నాం."

- గురువారం సాయంత్రం విలేఖరుల సమావేశంలో ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ

ఎవరినీ వదలం

- క్రికెట్ బెట్టింగ్‌లపై నిత్యం టాస్క్'ఫోర్స్'!
- ఇప్పటికి కొందరినే.. ఇంకా అరెస్టులు ఉంటాయ్!
- పోలీస్ శాఖపైనా విచారిస్తున్నాం
- నెల్లూరు కేంద్రంగానే క్రికెట్ పందేలు
- పార్టీల నేతలెవరూ ఒత్తిళ్లు తేలేదు!
- ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ
- 9 మంది బుకీలు అరెస్టు
- 21 మంది సహాయ బుకీలు, 85 మంది పంటర్లు, బెట్టింగ్ రాయుళ్లు
- నగదు, బంగారం స్వాధీనం
- కార్లు, బెట్టింగ్ పరికరాలు కూడా..
- జిల్లావ్యాప్తంగా కేసుల నమోదు



క్రికెట్ బుకీల (వెనుక) వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రామకృష్ణ, స్వాధీనం చేసుకున్న నగదు, నగలు



డెంగ్యూ, మలేరియా
వ్యాధులపై సర్వే
దోమల నివారణపై వైద్యశాఖ అవగాహన

ఇంటింటికి వెళ్లి ప్రచారం

14వ పేజీలో

వరములీయవే
వరలక్ష్మీ!
నేడు వరలక్ష్మీ వ్రతం

16వ పేజీలో

'పసుపు'పై దర్యాప్తు ముమ్మరం

6వ పేజీలో

సోమశిల దక్షిణ కాలువకు
మహర్దశ!
నీరు-చెట్టు కింద రూ.20 కోట్లతో మరమ్మతులు

9





ఉప్పలపాడులో పన్నీలు తయారు చేస్తున్న మహిళలు

పన్నీతో పట్టుకున్నారు!

- పట్టు చీరల్లో ఉపయోగపడే పరికరం
- పేద కుటుంబాల్లో ఆర్థిక తోడ్పాటు
- ఆదర్శంగా నిలుస్తున్న ఉప్పలపాడు నారీమణులు

ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు.. నేడు పలు వృత్తుల్లో రాణిస్తూ.. కుటుంబాలకు చేయూతగా నిలుస్తున్నారు. ధర్మవరం, పట్టు, కంచి చీరల తయారీకి ఉపయోగపడే పరికరాలు (పన్నీలు) తయారు చేస్తూ చేతి వృత్తిలో తమ నైపుణ్యం ప్రదర్శిస్తున్నారు. ఆర్థిక స్వావలంబనకు బాటలు వేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.. అనంతసాగరం మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన పలువురు మహిళలు.

- అనంతసాగరం

మండల పరిధిలోని ఉప్పలపాడులో 300 కుటుంబాలు ఉన్నాయి. ఇందులో 70 ముస్లిం కుటుంబాలు పన్నీ చేతివృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్నాయి. వచ్చే ఆదాయంతో పిల్లలను చదివించుకుంటూ, కుటుంబపోషణకు వెన్నుదన్నుగా ఉంటున్నారు. పన్నీ వృత్తి చేపడుతున్న వారిలో పలు మైనార్టీ కుటుంబాలు, చిన్న, సన్నకారు రైతులు ఉన్నారు. కొందరికి పొలాలు ఉన్నాయి. అయితే ఏడాదిలో ఒక్కసారే పంట వస్తోంది. దీంతో కుటుంబపోషణ భారమవుతున్న తరుణంలో కొన్నేళ్లుగా చేతివృత్తి అయిన పన్నీల తయారీపై వారు దృష్టి సారించారు. ప్రభుత్వం తమకు ఎటువంటి చేయూత అందించడం లేదని, వయస్సుతో సంబంధం లేకుండా పెన్షన్లు, సబ్సిడీ రుణాలు అందజేయాలని మహిళలు కోరుతున్నారు.

● **పన్నీలంటే...**

చేనేత, పట్టు, కంచి చీరల తయారీకి డిజైన్ వేసే ముఖ్య పరికరం పన్నీలు. వీటిని జొన్న ఈనెలతో తయారు చేస్తారు. ఇద్దరు కలిసి రోజంతా కష్టపడితే ఒక పన్నీ తయారవుతుంది. తయారీకి సంబంధించి ముడిసరుకు (జొన్నఈనెలు) పుదుచ్చేరి నుంచి తెప్పిస్తారు. జొన్నఈనెలను శుభ్రం చేసి చిన్న ముక్కలుగా చేసి పన్నీ తయారు చేసే పరికరం మీద దారాల మధ్యలో జొన్నఈనెలను అమర్చుతారు. మన రాష్ట్రంలో అనంతసాగరం మండలంలోని ఉప్పలపాడుతో పాటు చిత్తూరు జిల్లాలోని శ్రీకాళహస్తి వద్ద వరదాయపాళెం, రామిరెడ్డిపాళెంలో మాత్రమే పన్నీల తయారీ కార్మికులు ఉన్నారు. ఓ పన్నీ తయారీకి రూ.400 పెట్టుబడి అవుతుందని, వ్యాపారులు ఒక్కొక్క పన్నీని రూ.600 నుంచి రూ.750 వరకు కొనుగోలు చేస్తారని కార్మికులు చెబుతున్నారు. ఈ క్రమంలో ఒక్కొంటికి రూ.200 నుంచి రూ.300 వరకు ఆదాయం వస్తుంది. ఇతర వృత్తులు తెలియక చేతివృత్తి అయిన పన్నీల తయారీనే నమ్ముకుని జీవిస్తున్నట్లు వారు చెబుతున్నారు. తయారు చేసిన పన్నీలను చెన్నై, కంచి, ధర్మవరం, హిందూపురం ప్రాంతాల్లో వ్యాపారులు అమ్ముకుంటారని వారు తెలియజేశారు.



చేనేత కార్మికులుగా గుర్తించాలి

పన్నీలు తయారు చేసే తమను చేనేత కార్మికులుగా గుర్తించి, ప్రభుత్వం ఆదుకోవాలని కార్మికులు కోరుతున్నారు. తమ జీవనోపాధి మెరుగుపరచుకునే విధంగా సబ్సిడీలో రుణాలు, పింఛన్లు అందజేయాలంటున్నారు.

కుటుంబానికి ఆధారం



పన్నీలు తయారు చేయడం అలవాటైంది. ఈ వృత్తినే నమ్ముకుని జీవిస్తున్నాం. మా కుటుంబాలకు పన్నీల తయారీ ఆధారంగా ఉంది.

- మస్తాన్‌బీ, ఉప్పలపాడు

సబ్సిడీ రుణాలు ఇవ్వాలి



తమను చేనేత కార్మికులుగా గుర్తించి సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి. దీంతో పన్నీల తయారీ పనుల్లో మరింత నైపుణ్యం సాధిస్తాం.

- హబీబా, ఉప్పలపాడు

పిల్లల చదువు కోసం..



పన్నీల తయారీ మా ప్రధాన వృత్తి. వచ్చిన ఆదాయంతో పిల్లలను చదివించుకుంటూ ఇంటి యజమానులకు భారం కాకుండా బాసటగా నిలుస్తున్నాం.

- హైరాన్‌బీ, ఉప్పలపాడు

పెద్దల నుంచి పన్నీల తయారీ



పన్నీల తయారీ వృత్తిని మా పెద్దలకాలం నుంచి చేస్తున్నాం. బయట పనులకు వెళ్లలేక ఇంటి వద్దనే ఉంటూ పన్నీలు తయారు చేస్తూ జీవనం సాగిస్తున్నాం. మాకు పింఛన్లు అందజేసి ఆదుకోవాలి.

- మస్తాన్‌బీ, ఉప్పలపాడు

అట్టహాసంగా 'ఫిదా' విజయోత్సవం

● 'మెగా' అభిమానులకు వరుణ్‌తేజ్ కృతజ్ఞతలు



ఫిదా చిత్ర యూనిట్ విజయోత్సవ ర్యాలీ

నెల్లూరు (సాంస్కృతికం) : 'ఫిదా' చిత్రం విజయోత్సవాలు గురువారం రాత్రి అంబరాన్ని అంటాయి. దర్శకుడు శేఖర్ కమ్ముల, నిర్మాత దిల్‌రాజ్ కలయికతో నిర్మించిన ఫిదా చిత్రం ఘన విజయం సాధించడంతో ఆ చిత్ర యూనిట్ ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపేందుకు హైదరాబాద్ నుంచి నెల్లూరు వచ్చింది. హీరో వరుణ్‌తేజ్ ఈ విజయోత్సవంలో పాల్గొనడంతో చిరంజీవి యువత, మెగా, పవర్‌స్టార్ కుటుంబ అభిమానులు ఆ యూనిట్‌కు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ఓపెన్ టాప్ వాహనంలో చిత్ర యూనిట్‌తో నెల్లూరు వీఆర్ కళాశాల మైదానం నుంచి ప్రారంభమైన ఊరేగింపు ఎస్-2 థియేటర్స్ వరకు రెండు గంటలపాటు హంగామాగా సాగింది. వీరికి అభిమానులు హారతులు, కేరింతలు, నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. దీంతో పట్టణంలో దాదాపు 2 గంటల పాటు ట్రాఫిక్ స్తంభించింది. అనంతరం థియేటర్‌లో జరిగిన సభలో వరుణ్‌తేజ్ మాట్లాడుతూ మెగా అభిమానులే కాక, పవర్‌స్టార్ అభిమానులు తనకు ఇచ్చిన ఆదరణ మరువలేనిదన్నారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో కుటుంబం, గ్రామీణ వాతావరణం వంటి ఇతివృత్తంతో నిర్మించిన ఫిదా చిత్రాన్ని ఆదరించినందుకు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. తాను చాలా చిన్న వయసులో మా తాతగారు కొణిదల వెంకట్రావ్ నెల్లూరులో ఉన్నప్పుడు వచ్చానని, ఆ వీధులు ఇప్పుడు గుర్తులేవని అన్నారు ఇప్పుడు కొన్ని కొత్త చిత్రాలు ఉన్నాయని, ఇంకా పేర్లు ఖరారు కాలేదని చెప్పారు. హీరోయిన్ సాయిపల్లవి మాట్లాడుతూ ఇప్పటి వరకు తాను నటించిన చిత్రాలు ఒక ఎత్తు, ఫిదా మరొక ఎత్తు అని తెలిపారు. ఈ చిత్రంలో అచ్చమైన తెలంగాణ యాసలో డైలాగ్‌లు చెప్పేందుకు చాలా కష్టపడ్డానన్నారు. చిత్ర నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ తన చిత్రాల్లో బొమ్మరిల్లుకు కడపలో ఫుల్‌టాక్ వచ్చిందని, ఫిదాకు నెల్లూరులో ఫస్ట్ టాక్ వచ్చిందని తెలిపారు. తమ చిత్రం ఏదైన ఒక సందేశాన్ని సమాజానికి అందిస్తుందని చెప్పారు. దర్శకుడు శేఖర్ కమ్ముల మాట్లాడుతూ గ్రామీణ వాతావరణంతోపాటు అమెరికాలో వాతావరణాన్ని ముడిపెడుతూ ఈ చిత్రం తీశామని, వరుణ్‌తేజ్, సాయిపల్లవి అద్భుత నటనతో తమ కృషి విజయవంతమైందని అన్నారు. చిత్ర యూనిట్‌కు, ప్రేక్షకులు, మెగా కుటుంబ అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సత్యం రాజేష్, హీరోయిన్ శరణ్య, డిస్ట్రిబ్యూటర్ హరి, ఆర్‌వీ సుబ్బా రెడ్డి, ఆదిత్యరెడ్డి, లీలామోహన్‌లతోపాటు చిరంజీవి యువత నాయకులు కొట్టే వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, రవికుమార్, కిషోర్ తదితరులు పర్యవేక్షించారు.



మాట్లాడుతున్న వరుణ్‌తేజ్

జోన్‌లో ఐదుగురు ఏవోలకు

ఏడీలుగా పదోన్నతులు

● నెల్లూరులో నలుగురికి పోస్టింగ్

(గుంటూరు - ఆంధ్రజ్యోతి): వ్యవసాయశాఖలో నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాల పరిధిలోని జోన్‌లో ఐదుగురు ఐదుగురు ఏవోలకు అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)లుగా పదోన్నతులు కల్పిస్తూ గురువారం రాత్రి వ్యవసాయశాఖ కమిషనర్ డాక్టర్ హరిజవహర్‌లాల్ ఉత్తర్వులు ఇచ్చారు. గుంటూరు జిల్లా అచ్చంపేటలో పని చేస్తున్న ప్రవీణ, చిలకలూరిపేటలో పని చేస్తున్న కె.శ్రీనివాసరావు మండల వ్యవసాయశాఖాధికారులు (ఎంఏవో) ఏడీలుగా పదోన్నతులు ఇచ్చారు. నెల్లూరుజిల్లాలో పని చేస్తున్న దేవసేనమ్మ, జి. అనిత, గుంటూరు కమిషనర్ కార్యాలయంలో పని చేస్తున్న జయకృష్ణలు ఏడీలుగా పదోన్నతులు పొందారు. వీరిలో దేవసేనమ్మ, జి.అనిత, ప్రవీణలను నెల్లూరు జిల్లాకు కేటాయించారు. కమిషనర్ కార్యాలయంలో పని చేస్తున్న జయకృష్ణను అక్కడే ఏడీగా నియమించారు. చిలకలూరిపేటలో పని చేస్తున్న ఏవో శ్రీనివాసరావుకు పదోన్నతి కల్పించినా పోస్టింగ్ ఇవ్వలేదు. శ్రీనివాసరావుకు గుంటూరు ఏడీ పోస్టు ఇవ్వాలనే ప్రతిపాదనలతో ప్రస్తుతం పోస్టింగ్ ఇవ్వలేదని చెబుతున్నారు. గుంటూరు ఏడీనున్నా వెంకటేశ్వర్లుకు త్వరలో డీడీగా పదోన్నతి రాబోతుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని శ్రీనివాసరావు గుంటూరు ఏడీ పోస్టుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు దీనిలో భాగంగానే ప్రస్తుతం పోస్టింగ్‌లు ఇవ్వలేదని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

జెండా పండుగకు విస్తృత ఏర్పాట్లు : కలెక్టర్

నెల్లూరు(కలెక్టరేట్): జిల్లాలో 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ముత్యాలరాజు అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్ష జరిగింది. ఆయన మాట్లాడుతూ ముఖ్యమైన ప్రభుత్వ శాఖలు ఈ ఏడాది సాధించిన అభివృద్ధి, లక్ష్యాలను



స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై సమీక్షిస్తున్న కలెక్టర్

తెలుపుతూ సంక్షిప్త సమాచారాన్ని పంపితే ప్రగతి నివేదికలో పొందు పరుస్తామన్నారు. వేడుకలకు పోలీసు కవాతు మైదానంలో ఏర్పాట్లు చేయాలని కార్పొరేషన్ కమిషనర్, ఇతర అధికారులకు సూచించారు. విద్యార్థులతో ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అదేరోజు సాయంత్రం కస్తూర్బా కళాక్షేత్రంలో దేశభక్తిని ప్రభోదించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో జాయింట్ కలెక్టర్ ఇంతియాజ్ అహ్మద్, నగర పాలక సంస్థ కమిషనర్ ఢిల్లీరావు, డీఆర్‌డీఏ పీడీ లావణ్యవేణి, ఆర్డీవోలు పాల్గొన్నారు.

● గిరిజన హక్కులను చట్టపరంగా కాపాడాలి

అటవీ ప్రాంతాలలో గిరిజన హక్కులను కాపాడాలని కలెక్టర్ ముత్యాలరాజు సూచించారు. గురువారం కలెక్టర్ బంగ్లాలో అటవీశాఖాధికారులతో ఆయన సమీక్షించారు. అప్రోచ్ రోడ్ల నిర్మాణ లక్ష్యాలను సాధించాలన్నారు. అటవీ భూములను కాపాడాలన్నారు. ఈ సమీక్షలో గూడూరు ఆర్డీవో అరుణ్‌బాబు, నాయుడుపేట ఆర్డీవో శీనానాయక్, డీఎఫ్‌వోలు మహబూబ్‌బాషా, హిమశైలజ, అధికారులు అల్లాభక్షు, ఉదయగిరి, ఎన్ ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

రూ.71 కోట్ల రుణ పంపిణీ లక్ష్యం

● స్త్రీనిధి ఏజీఎం రమణారెడ్డి




ఏజీఎం రమణారెడ్డి

మనుబోలు : జిల్లాలో 2017-18 ఆర్థిక సంవత్సరానికి పొదుపు సంఘాలకు స్త్రీనిధి కింద రూ.71 కోట్ల రుణం ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని స్త్రీ నిధి ఏజీఎం వీవీ రమణారెడ్డి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. అంతర్జాలంలో నమోదైన సభ్యుల వివరాలు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు 1268 సంఘాలకు 23 కోట్ల రుణాలు అందజేశామన్నారు. తమ లక్ష్యం ప్రకారం నేటికి నూరు శాతం సాధించామన్నారు. ఇచ్చిన రుణాలకు 85 శాతం రికవరీ అవుతున్నాయన్నారు. మనుబోలు మండలంలో రూ.50వేలు మినహా పూర్తిగా రుణాలు తిరిగి చెల్లించారన్నారు. వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం మంజూరు చేస్తే ఇస్తామన్నారు. స్త్రీనిధిని పొదుపు మహిళలు వినియోగించుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర అధ్యక్షురాలు నిర్మల, శశికళ, సీసీలు ప్రసన్న, రాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో దుకాణం దగ్ధం : ఒకరికి గాయాలు

కావలిరూరల్: కావలి రూరల్ మండలం రుద్రకోట లో గురువారం సాయంత్రం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు వ్యాపించి కిరాణా దుకాణం దగ్ధమయింది. రెండు లక్షల ఆస్తినష్టం జరిగిందని దుకాణం నిర్వాహకుడు దాసరి వెంకటేశ్వర్లు వాపోయాడు. అతడి చేతికి మంటలు అంటుకొని స్వల్పంగా గాయపడ్డాడు. గాయపడ్డ ఆతడిని స్థానికులు ఏరియా వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. దుకాణం నుంచి మంటలు రావడాన్ని గుర్తించి స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా వారు రాకపోవడంతో స్థానికులే మంటలను అదుపులోకి తెచ్చారు. అగ్ని మాపక శాఖ వారు స్పందించ పోవడంపై వారు ఆగ్రహించారు.

● ఇంటర్వ్యూ



బలవంతపు వసూళ్లపై విచారణ చేపడతాం

ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ సుబ్బారావు

? : ఏరియా వైద్యశాలలో మార్చురీ వద్ద బలవంతపు వసూళ్లపై మీ స్పందన.

! : ఆరోపణలున్నమాట వాస్తవమే. ఎవరైనా ఫిర్యాదుచేస్తే విచారించి చర్యలు తీసుకుంటాం

? : మార్చురీలో ఫ్రీజర్ బాక్స్‌లు పనిచేయడం లేదంటున్నారు.

! : ఫ్రీజర్ బాక్స్‌లు విద్యుత్ కనెక్షన్ లోపంతో పనిచేయడం లేదని గుర్తించాం. బాగుచేయించేందుకు చర్యలు తీసు కున్నాం.

? : వైద్యుల ఖాళీల భర్తీ ఎప్పుడు.

! : ఏరియా వైద్యశాలలో ఒక ఎముకలు, కీళ్ల వైద్య నిపుణుడు, రెండు గర్భకోశవ్యాధుల నిపుణులు, ఒక సివిల్ సర్జన్, జనరల్ సర్జన్, ఒక సివిల్ అసిస్టెంట్ సర్జన్ మొత్తం ఆరు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆగస్టు 2వ తేదీ నుంచి జరుగనున్న వైద్యుల కౌన్సిలింగ్‌లో కొన్ని ఖాళీలు భర్తీ అయ్యే అవకాశం ఉంది.

? : ఎన్టీఆర్ బేబీకేర్ కిట్లు అందుబాటులో ఉన్నాయా.

! : ఎన్టీఆర్ బేబీకేర్ కిట్ల సరఫరా సక్రమంగాలేదు. అవి అందిన వెంటనే లబ్ధిదారులకు అందిస్తున్నాం.

? : ఆసుపత్రిలో ఎన్టీఆర్ వైద్యసేవలు సక్రమంగా అందుతున్నాయా.

! : రోగులకు వైద్యపరీక్షలు ఎన్టీఆర్ వైద్యసేవలు విభాగంలో సక్రమంగానే అందుతున్నాయి.

- కావలి(క్రైం)

సినిమా గైడ్

కావలి

మానస :	నక్షత్రం
లత ఏ/సీ : వార్‌ఫర్‌ది ప్లానెట్ ఆఫ్‌ది ఏప్స్	
స్రవంతి:	దర్శకుడు
ఎస్వీ వెంకటేశ్వర	పిదా

చైనా వస్తువులకు వ్యతిరేకంగా ఉద్యమం

కావలి: చైనా వస్తువులు బహిష్కరించాలని కోరుతూ జిల్లాలో ఇంటింటికి తిరిగి కరపత్రాల పంపిణీ చేపట్టామని స్వదేశీ జాగరణ మంచ్ జిల్లా ప్రముఖ్ బయ్యా వాసు పేర్కొన్నారు. కావలి ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో గురువారం చైనా వస్తువుల కొనుగోలు, వాడకానికి వ్యతిరేకంగా ముద్రించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఏ దేశమైనా అభివృద్ధి చెందాలన్నా, రక్షణ, భద్రత పటిష్ఠంగా ఉండాలన్నా ఆ దేశ ప్రజలు తప్పని సరిగా పాలనలో భాగస్వాములు కావాలన్నారు. ప్రస్తుతం మన దేశానికి రక్షణ విషయంలో చైనా నుంచి ప్రమాదం పొంచి ఉన్నదని, దీని నుంచి బయటపడాలంటే ఆర్థిక వ్యవస్థను బలహీన పరిచేందుకు గాను దేశ ప్రజలందరు చైనా వస్తువులను కొనుగోలు, విక్రయాలను తిరస్కరించాలన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు వివరించడానికి స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో జిల్లాలో ఇప్పటికి 30 వేల ఇళ్లు తిరిగి ప్రచారం చేశామన్నారు. ఈ నెల 15 లోపు జిల్లాలో రెండు లక్షల ఇళ్ల లక్ష్యంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి జిల్లా కార్యవాహ (ఆర్ఎస్ఎస్)జీవీ నగేష్‌బాబు, కావలి నగర కార్యవాహ (ఆర్ఎస్ఎస్) సీహెచ్‌వీ వేణుగోపాల్, కావలి ప్రచార ప్రముఖ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఆర్ఎస్ఎస్ బాధ్యులు

అధ్యాపకేతర సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలి

కావలి(క్రైం): కావలి జవహర్‌భారతి కళాశాలలో తొలగించిన అధ్యాపకేతర సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలని చేస్తున్న నిరసన దీక్ష గురువారం 25వ రోజుకు చేరింది. అధ్యాపకేతర సిబ్బంది నాయకుడు ఎం.కృష్ణ మాట్లాడుతూ అధ్యాపకేతర సిబ్బందిని విధులనుంచి తొలగించిన జేబీ యాజమాన్యం కుటుంబ సభ్యులతో విహారయాత్రలు చేయడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. కళాశాలకు వచ్చిన యూజీసీ నిధుల జమా ఖర్చులపైసీబీసీఐడీ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విశ్వోదయ సంస్థ నడుపుతున్న విద్యాసంస్థలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

ఓర్వలేకనే వైసీపీ నేతల విమర్శలు : టీడీపీ

కావలి: కావలిలో టీడీపీ చేస్తున్న అభివృద్ధి పనులు బీఎంఆర్‌కు టీడీపీ చైర్మన్ పదవి ఇస్తారనే ప్రచారం జరుగుతున్న తరుణంలో ఆయన ఎదుగుదలను చూసి ఓర్వలేకనే వైసీపీ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని టీడీపీ నాయకులు ధ్వజమెత్తారు. కావలి టీడీపీ కార్యాలయంలో గురువారం విలేకర్ల సమావేశంలో టీడీపీ నాయకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, పీ అలేఖ్య, అమరా వేదగిరి, గుత్తికొండ కిషోర్, సర్ఫార్ కిర్మాణి, తిరువీధి ప్రసాద్, పులి రజని, దేవకుమార్ తదితరులు మాట్లాడారు. బీఎంఆర్‌పై ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆరోపణలు చేయడం వెనుక ఓర్వలేనితనం కనిపిస్తోందన్నారు. ఒక బీసీ నాయకుడికి టీటీడీ చైర్మన్ పదవి వస్తే ఎక్కడ ఎదిగిపోతాడోనని అగ్రవర్ణాల వైసీపీ నాయకులు ఆధారంలేని ఆరోపణలు చేస్తున్నార్నారు. బెట్టింగ్‌ల విషయంలో టీడీపీ నాయకులపై ఎమ్మెల్యే చేస్తున్న ఆరోపణలు నిరూపిస్తే పదవుల నుంచి తప్పుకుంటామని అలా చేయకపోతే ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలన్నారు. బీద మస్తాన్‌రావు సొంత నిధులు వెచ్చించి పలు సేవలు అందిస్తున్నారన్నారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి మంత్రి సోమిరెడ్డికి విదేశాల్లో ఆస్తులు ఉన్నట్లు నిరూపించలేక కోర్టు చుట్టూ తిరుగుతున్నారన్నారు. కాకాణితోపాటు కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిపై కూడ పలు కేసులు ఉన్నాయనివారు బీఎంఆర్‌ను విమర్శించడం బాధాకరమన్నారు. వైసీపీ నాయకులు చేసే నిరాదార ఆరోపణలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఇప్పటికైనా వైసీపీ నాయకులు విమర్శలుమాని కావలి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు డీ వెంకటరావు, రవ్వా సుబ్బారావు, కోసూరి వెంకటేశ్వర్లు, పోతుగంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

బెట్టింగ్ సూత్రధారులను వదలవద్దు : బీజేపీ

కావలి: రాజకీయాలకు అతీతంగా బెట్టింగ్ తెరవెనుక సూత్రధారులు, పాత్రధారులను ఎవ్వరిని వదలకూడదని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు జీ. భరత్‌కుమార్ పేర్కొన్నారు. బెట్టింగ్ వెనుక కొందరు వైట్‌కాలర్స్, పోలీసుల పాత్ర కూడా ఉందని దీనిపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. కావలి ఉత్తరంపేట రామాలయం కల్యాణ మండపంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో పలువురు బీజేపీ నేతలు ప్రసంగించారు. భరత్‌కుమార్ మాట్లాడుతూ గంజాయి, గుట్కా, మద్యం బెల్టు దుకాణాలు నిర్వహిస్తున్నవారంతా స్థానిక పోలీసులకు తెలుసన్నారు. పట్టణంలో సింగిల్ నెంబర్ ఆట నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కొందరు అధిక వడ్డీల వ్యాపారం చేస్తు పేదలకు వేధిస్తున్నారన్నారు. ఎస్పీ రామకృష్ణకు రాజకీయాలకు అతీతంగా నేతలు సహకరించాలారు. అలాగే కావలి జవహర్ భారతి యాజమాన్యం విద్యా సంస్థలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తు ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేయడం బాధాకరమన్నారు. విద్యార్థులకు ఉచితంగా విద్య నేర్పేందుకు ప్రభుత్వం ఇచ్చిన 100 ఎకరాలను అన్యాక్రాంతం చేసేందుకు జేబీ యాజమాన్యం ప్రయత్నిస్తోందన్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీ అవినీతి మయమైందన్నారు. కొందరి స్వార్థం కోసం నామినేషన్ కింద టెండర్లు అప్పగిస్తున్నారన్నారు. విశ్వోదయ యాజమాన్యం నుంచి మున్సిపాలిటీకి 16 కోట్లు బకాయిలు ఎందుకు వసూలు చేయలేదని ప్రశ్నించారు. చైనా వస్తువులు బహిష్కరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు వై. రమణయ్య, వల్లెల తిరుపతయ్య, మద్దిశెట్టి నరేంద్ర, జీ. ప్రసన్నకుమార్, పూనూరు మాధవి, రంగనాథ్‌సింగ్, మధుసూదన్ రావు, వై బాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భరత్‌కుమార్ తదితరులు

13 మంది బెట్టింగ్ బాబుల అరెస్టు

8.5 లక్షల నగదు, 20 కిలోల గంజాయి స్వాధీనం

కావలి(క్రైం): జిల్లాలో సంచలనాత్మకమైన క్రికెట్ బెట్టింగ్ కేసులో కావలి పోలీసులు గురువారం 13 మందిని అరెస్టు చేశారు. కావలి కలుగోళమ్మ పేటలో గుర్రం వెంకటేశ్వర్లు అలియాస్ జీవీకి చెందిన ఇంటిలో క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న కావలికి చెందిన గుర్రం వెంకటేశ్వర్లు, బుచ్చిరెడ్డిపాలెంకు చెందిన సందాల అరుణ్‌కుమార్, పొదలకూరుకు చెందిన మన్నం శ్యాంప్రసాద్, నెల్లూరుకు చెందిన దాసరి సుశాంత్ కుమార్‌లను 1వ పట్టణ సీఐ ఎం.రోశయ్య అరెస్టు చేశారు. వారి నుంచి 8.5లక్షల నగదు, ఏడు సెల్‌ఫోన్లు, రెండు లాప్‌టాప్‌లు, గుర్రం వెంకటేశ్వర్లుకు చెందిన కారులో ఉంచిన 20 కిలోల 300 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిపై గేమింగ్ యాక్ట్‌తోపాటు ఎన్‌డీపీఎస్ యాక్ట్ పరిధిలో కేసులు నమోదు చేసి వీరిని ఎస్పీ ముందు హాజరుపరచి అనంతరం కావలికి తీసుకువచ్చారు. అలాగే కావలి ఒకటో పట్టణ పరిధిలోని మహేంద్ర లే అవుట్ సమీపంలో క్రికెట్ బెట్టింగులకు పాల్పడుతున్న నలుగురిని ఒకటో పట్టణ ఎస్ఐ జీ.అంకమ్మ అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారిలో కావలికి చెందిన నున్నా శివప్రసాద్, వల్లెపు కిషోర్, యడవల్లి నాగేశ్వరరావు, గొర్రెల విజయ కృష్ణలను అరెస్టుచేసి వారినుంచి రెండు సెల్ ఫోన్‌లు, 4,120 నగదు స్వాధీనం చేసుకున్నారు. రెండో పట్టణ ఎస్ఐ. ఎస్. వెంకటేశ్వరరాజు స్థానిక వైకుంఠపురం మంచాలవీధిలో బెట్టింగుకు పాల్పడుతున్న ఐదుగురిని పోలీసులు అరెస్టుచేశారు.

అరెస్టు నిందితులలో కావలికి చెందిన మల్లిబోయిన దయాకర్, మల్లిబోయిన రాము, మక్కే కిరణ్, మండాడి తిరుపాలు, ప్రకాశంజిల్లా గుడ్లూరుకు చెందిన వల్లేటి మాలకొండయ్య ఉన్నారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు

కావలి(క్రైం): ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెట్టాలని కావలి మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట చేస్తున్న దీక్షలు గురువారం 15వ రోజుకు చేరాయి. ఈ దీక్షలో చేవూరి మాల్యాద్రి, అక్కలగుంట ఏసుమాదిగ, పరుసుబార్హుబాన్ భాస్కర్, చేవూరు శ్రావణ్‌కుమార్, గడ్డం గోవిందమ్మ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి మాదిగలకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కొండాపురం: ఎస్సీ వర్గీకరణ కోసం పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్ఆర్‌పీఎస్ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 15 వ రోజుకు చేరాయి. గురువారం తూర్పు ఎర్రబల్లికి చెందిన కార్యకర్తలు దీక్షలో పాల్గొన్నారు. మండల కన్వీనర్ ఆంథోని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేయనట్లయితే రాబోయే ఎన్నికలలో ఓటుతో బుద్ధి చెబుతామన్నారు. ఈ దీక్షలో పీ.బాబూరావు, బీ. మాల్యాద్రి, ఎమ్.జీవన్‌బాబు, బీ.రాజబాబు, బీ.ప్రవీణ్, ఎమ్. కొండయ్య, కే. కిషోర్, జే.మాల్యాద్రి, బీ.మాల్యాద్రి పాల్గొన్నారు.

'పవర్ యూత్' రక్తదాన శిబిరం

కావలి: పవర్‌యూత్ ఆధ్వర్యంలో గురువారం కావలి చేవూరివారి తోటలో రక్తదాన శిబిరం జరిగింది. మేనకూరు వెంకటసుబ్బారెడ్డి వర్ధంతి సందర్భంగా ఈ శిబిరాన్ని రెండో పట్టణ సీఐ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఆయన వెంకటసుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు, పవర్‌యూత్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ రవిప్రకాష్, దామిశెట్టి సుధీర్‌నాయుడు జి మాల్యాద్రి, వై. పుల్లయ్య ప్రసంగించారు.

పేదలకు అన్నదానం

కావలి: సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి బుడమగుంట గిరిజన కాలనీ వాసులకు గురువారం పేదలకు అన్నదానం చేశారు. కావలి రెండో పట్టణ సీఐ శ్రీనివాసరావు తనయుడు నాగసాయి పుట్టినరోజు సందర్భంగా సీఐ సహకారంతో సేవా సంస్థ సభ్యులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సురేంద్ర, మాధురి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఆవుల రామకృష్ణ

కావలిరూరల్: జాతీయ మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడిగా తుమ్మలపెంటకు చెందిన ఆవుల రామకృష్ణను ఎంపికచేస్తు గురువారం జాతీయ మత్స్యకార సంఘం ప్రకటించింది. విశాఖపట్నంలో జూలైలో జరిగిన జాతీయ మత్స్యకారుల సదస్సులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకార సంఘం అధ్యక్షుడు అనంత నగేష్ అధ్యక్షతన ఆప్కాప్ చైర్మన్ కొండూరు పాలిశెట్టి ఆధ్వర్యంలో జిల్లా కమిటీ ఎంపిక చేశారు. ఈ కమిటీలో ఆవుల రామకృష్ణను జిల్లా అధ్యక్షుడిగాను, సంయుక్త కార్యదర్శిగా సోమయ్యగారి రమణను ఎంపిక చేశారు. ఆవుల రామకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి వచ్చేందుకు కృషిచేసిన బీద సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణను ఆప్కాప్ చైర్మన్ పాలిశెట్టి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు నాగన్నగారి శ్రీనివాసులు, మత్స్యకార నాయకులు సన్మానించారు.

'పసుపు' నిందితులను అరెస్టు చేయాలి

కలిగిరి: ఉదయగిరి నియోజకవర్గంలో పసుపు కుంభకోణం నిందితులను అరెస్టు చేయాలంటూ బహుజన సమాజ్‌పార్టీ ఉదయగిరి డివిజన్ అధ్యక్షుడు నేలపాటి నరహరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ పసుపు కుంభకోణంలో అధికారపార్టీ నాయకుల అవినీతి దమనకాండలో 19మంది వీఆర్వోల సస్పెండుకు కారణమైన నాయకులలో ఇప్పటి వరకు ఒక్కరిని అరెస్టు చేయకపోవడం దుర్మార్గమన్నారు. పసుపు కొనుగోళ్ళలో అక్రమాలకు పాల్పడిన వారిని అరెస్టు చేస్తేనే ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం కలుగుతుందన్నారు. లేదంటే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు.

ఇల్లులేని గ్రామీణులకు పక్కా ఇల్లు

కొండాపురం: గ్రామాలలో ఇల్లులేని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు మంజూరుచేస్తామని ఇన్‌చార్జి ఎంపీడీవో గోపీనాథ్ అన్నారు. పక్కా ఇళ్ళ మంజూరుకు గ్రామ సభలు గురువారం మండలంలోని కొమ్మి పంచాయతీలో జరిగింది. ఆయన మాట్లాడుతూ ఇల్లు అవసరమైన వారిని పంచాయతీలో 45 మందిని అర్హులుగా గుర్తించామన్నారు. ప్రభుత్వ ఆదేశాలు అందగానే వీరికి ఇల్లు మంజూరు చేస్తామన్నారు. తహసీల్దార్ ప్రమీల, వెలిగండ్ల, వ్యవసాయ అధికారిణి సుధారాణి గరిమెనపెంట పంచాయతీలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు రమణయ్య, శేషయ్య, కార్యదర్శి సమీర్, వీఆర్‌వో మాల్యాద్రి పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణంపై గ్రామ సభలు

జలదంకి: మండలంలో 17 పంచాయితీలలో గృహవసతి లేని పేదలను ఎంపిక చేసేందుకు అధికారులు గ్రామసభలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ సభల్లో కేంద్ర ప్రభుత్వం 13 అంశాల ప్రాతిపదికన సర్వే చేస్తోందని, అందులో అర్హులైన వారికి ఇళ్లు మంజూరు చేస్తుందన్నారు. ఇల్లు లేని పేదలు తమ వివరాలు అందిస్తే పక్కాఇళ్ల లబ్ధిదారులుగా ఎంపిక చేస్తారని హౌసింగ్ ఏఈఈ సింగ్ గురువారం పేర్కొన్నారు.

పార్వతిదేవికి ప్రత్యేక పూజలు

అల్లూరు : అల్లూరులోని పార్వతి అమ్మవారి ఆలయం(దసరా దేవాలయం)లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ 17 వ వార్షికోత్సవం సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు సాయిపేటలో వైద్యశిబిరం

కొండాపురం: మండలంలోని సాయిపేట పంచాయతీలో నేడు నారాయణహస్పిటల్ నెల్లూరు వారు వైద్యశిబిరం నిర్వహిస్తారని పీఆర్‌ఓ శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలవరకు పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆసుపత్రి వైద్య బృందంతో వివిధ వ్యాదులకు సంబంధించి పరీక్షలుచేసి అవసరమైన వారికి మందులు ఇస్తామన్నారు. శస్త్రచికిత్సలు ఉచితంగా చేస్తామని ఆయన అన్నారు.

నారాయణకు కాపుల గురించి మాట్లాడే అర్హత లేదు

బిట్రగుంట: మంత్రి నారాయణకు కాపు జాతి గురించి మాట్లాడే అర్హత లేదని రాష్ట్ర యువ కాపునాడు మహిళ అధ్యక్షురాలు మెతుకు రాజేశ్వరి అన్నారు. బుధవారం మంత్రి నారాయణ రాజధానిలో మూడు నెలలు ఆగలేరా అని ముద్రగడపై ధ్వజమెత్తడం కాపుజాతి తలవంచుకునేలా చేసిందన్నారు. ముద్రగడ పవన్‌కల్యాణ్, జగన్‌లకు లేఖలు రాయడాన్ని మంత్రి తప్పుపట్టడం విడ్డూరంగా ఉందన్నారు.

రామిరెడ్డి వ్యాఖ్యలు సరికాదు : టీడీపీ

బిట్రగుంట: టీటీడీ చైర్మన్ పదవి ఇస్తున్నారని తెలుసుకుని బీద మస్తాన్‌రావుపై కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చేస్తున్న ఆరోపణలు సరికాదని ఆయన నోరు అదుపులో ఉంచుకోవాలని టీడీపీ మండల కార్యదర్శి పాయసం శ్రీనివాసులు, ఉపసర్పంచు దొడ్డ అంజయ్యయాదవ్ అన్నారు. బోగోలు టీడీపీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ లిక్కర్ తో ప్రజలను చంపిన ప్రతాప్‌కుమార్‌రెడ్డి బీద మస్తాన్‌రావు గురించి మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాశం రవీంద్రబాబు, షైడి హర్ష, మాకా హరవత్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

బొల్లినేనిని విమర్శించే అర్హత వైసీపీకి లేదు

కొండాపురం: ఉదయగిరి ఎమ్మెల్యే బొల్లినేని అవినీతికి పాల్పడ్డాడంటూ విమర్శించే అర్హత వైసీపీ నాయకులకు లేదని మండల తెలుగు యువత అధ్యక్షుడు జాగర్లమూడి శ్రీనివాసులు అన్నారు. గురువారం గానుగపెంట పంచాయతీ ఆదిమూర్తిపురంలో ఆయన మాట్లాడారు. జాతీయస్థాయిలో కాంట్రాక్టులు చేస్తూ ఉత్తమ కాంట్రాక్టర్‌గా పేరు తెచ్చుకున్న బొల్లినేని అవినీతిపరుడంటూ యాగీచేయడం సరికాదన్నారు. బొల్లినేని నిత్యం నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షించే ఏకైక వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐతా వెంకటేశ్వర్లరావు, వీరబ్రహ్మం, బాను తదితరులు పాల్గొన్నారు.

మాయని మచ్చ పసుపు కుంభకోణం : కాంగ్రెస్

జలదంకి: ఉదయగిరి అంటే దేశంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందని అలాంటి ప్రాంతానికి పసుపు కుంభకోణం మాయని మచ్చని తెచ్చిపెట్టిందని మాజీ జడ్పీ చైర్మన్ పి.చెంచలబాబుయాదవ్ ఆవేదన చెందారు. జలదంకి పద్మావతి కళ్యాణమండపంలో గురువారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేలమూరి శివశేఖర్‌రెడ్డి ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉదయగిరి నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలు పేరు ప్రఖ్యాతులు గాంచారన్నారు. వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎన్‌డీఏ తరుపున నిలవడం గర్వకారణమని, అదే సమయంలో పసుపు కుంభకోణంలో టీడీపీ, వైసీపీల నేతల పేర్లు కలెక్టర్ విచారణలో రావడం బాధాకరమన్నారు. ఈ సమావేశంలో నేతలు కాసు రాజేంద్రప్రసాద్, షేక్ మస్తాన్, ఇంటూరి శ్రీహరి, బుట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మొండి బకాయిలు



- వసూలు కాని ఇంటిపన్నులు
- శ్రద్ధచూపని పంచాయతీ అధికారులు
- కుంటుపడుతున్న గ్రామీణాభివృద్ధి
- మండలంలో పేరుకుపోయింది రూ.20 లక్షలు

దగదర్తి: మండలంలో 20 పంచాయతీల పరిధిలో ఇంటి పన్ను బకాయిలు లక్షల్లో పేరుకుపోయాయి. బకాయిల వసూళ్లలో అధికారులు ఆశించిన స్థాయిలో శ్రద్ధ చూపకపోవడంతో ఏటికేటికి బకాయిలు పెరిగిపోతూనే ఉన్నాయి. గ్రామ పంచాయతీలు సొంతగా నిధులు సమకూర్చుకుని అభివృద్ధికి బాటలు వేసుకోవాలని ప్రభుత్వాలు చెప్తున్నా క్షేత్ర స్థాయిలో పంచాయతీలకు ప్రధాన ఆదాయ వనరు అయిన ఇంటి పన్నులు వసూలు కావడం లేదు. మండలంలోని అనంతవరం పంచాయతీ రూ. 50,250, బోడిగుడిపాడులో రూ. 98,769, చెన్నూరు రూ. 2,29,134, చవటపుత్తేడు రూ. 22,171, దగదర్తి రూ. 2,52,726, దామవరం రూ.1,68,743, ధర్మవరం రూ. 97,274, దుండిగం రూ. 42,704, కేకే గుంట రూ. 78,492, కాట్రాయపాడు రూ. 67,278, మనుబోలుపాడు రూ. 81,940, పెదపుత్తేడు రూ. 41,8215, రంగసముద్రం రూ. 22,839, తడకలూరు రూ. 54,320, తిరివీధిపాడు రూ. 27,653, తురిమెర్ల రూ. 10,2134, ఉచగుంటపాలెం రూ. 56,989, ఉలవపాళ్ల రూ. 1,28,822, వెలుపోడు రూ. 50,982, యలమంచిపాడు రూ. 48,323 వంతున దగదర్తి మండల పరిధిలో మొత్తం రూ. 20,99,758 లక్షలు పన్ను బకాయిలు వసూలు కావాల్సి ఉంది.



పన్ను వసూలుపై ప్రత్యేక దృష్టి

గ్రామ పంచాయతీల్లో శిస్తు వసూలు చేయాలని సంబంధిత కార్యదర్శులకు సూచించాం. గ్రామస్థుల సహకారంతో శిస్తు బకాయిలు వసూలు చేసేందుకు కృషి చేస్తున్నాం. కొంత మేరకు స్పందన కనిపిస్తోంది.

- శ్రీహరినాయుడు, సర్పంచు తడకలూరు



లక్ష్యాలు నిర్దేశించాం

20 పంచాయతీల్లో సుమారు రూ. 21 లక్షల మేర ఇంటి పన్ను బకాయిలున్నాయి. వసూలులో భాగంగా ప్రతి వారం సంబంధిత కార్యదర్శికి లక్ష్యాన్ని నిర్దేశించాం. త్వరితగతిన పన్నులు వసూలు చేసేలా చర్యలు తీసుకుంటాం.

- టీ పరంధామయ్య, ఎంపీడీవో దగదర్తి



రోజూ వసూలు చేస్తున్నాం

గ్రామ పంచాయతీలో ఇంటి పన్నులు వసూలు నిరంతర ప్రక్రియగా చేపడుతున్నాం. ఎన్ను చెల్లించేందుకు గ్రామీణులు సహకరించడంలేదు. వారిని చైతన్యవంతులు చేసి పన్ను వసూలు చేస్తున్నాం.

- అక్బర్, కార్యదర్శి, దగదర్తి

ఆరోపణలకు ప్రజల సమక్షంలో సమాధానం ఇవ్వాలి

బిట్రగుంట: సీఈసీడీపీ సభ్యుడు బీద మస్తాన్‌రావ తనపై వస్తున్న ఆరోపణలకు ప్రజల సమక్షంలో సమాధానం చెప్పాలని బోగోలు మండల వైసీపీ కన్వీనర్ మద్దెబోయిన వీరరఘు, ఎంపీటీసీ మేకల శ్రీనివాసులు పేర్కొన్నారు. అల్లూరు మండలంలోని ఇస్కపల్లిలో నకిలీ ఉప్పు సొసైటీల పేరుతో దోచుకోలేదా, దగదర్తి మండలం దామవరంలో నిర్మించిన రొయ్యల సీడ్ ఫ్యాక్టరీ ఎస్సీల భూమికాదా, ఉలవపాళ్లలో ఎస్సీల భూమి కబ్జా చేయలేదా అనివారు ఆరోపించారు. టీడీపీ పాలనలో బోగోలు మండలం రెవెన్యూ రికార్డులు తెలుగు తమ్ముళ్ల ఇళ్లకు చేరడం ఎంత వరకు సమంజసమన్నారు. అధికారులను సొంత ప్రయోజనాలకు వాడుకోవడం, ప్రభుత్వ చెరువు పోరంబోకు భూమికి నకిలీ పట్టాలను సృష్టించి కొల్లగొట్టడం చేయలేదా అన్నారు. ఈ విషయంపై కలెక్టర్ బోగోలు, దగదర్తి, అల్లూరు మండలాల్లో అధికార పార్టీ నాయకుల ప్రోద్బలంతో జరిగిన అన్ని భూ కుంభకోణాలపై న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తూపిరి పెంచలయ్య, రమణయ్యనాయుడు, పర్రి అంకులయ్య, మాటూరు రామచంద్రారెడ్డి, మేకల సాల్మన్‌రాజ్, కల్యాణ్‌కుమార్, వెంకరెడ్డి, మోహన్‌శర్మ, సునీల్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మద్దెబోయిన వీరరఘు

విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ



ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న వైద్యసిబ్బంది

అల్లూరు : ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని మండలంలోని అల్లూరు పంచాయతీలో గురువారం కొనసాగించారు. ఇస్కపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి శేషమ్మ ఆధ్వర్యంలో తొమ్మిది బృందాలుగా ఏర్పడి ఏడు పాఠశాలల్లో 1446 మందికిగాను 1216 మందికి వ్యాక్సిన్ వేసి 84 శాతం పూర్తి చేశారు. శేషమ్మ మాట్లాడుతూ 100 శాతం పిల్లలకు ఈ వ్యాక్సిన్‌ను వేస్తారన్నారు. గైర్హాజరైన విద్యార్థులకు మలివిడతలో ఈ వ్యాక్సిన్ వేస్తామన్నారు. ఈ వ్యాక్సిన్ పిల్లలను తట్టు, రూబెల్లా వ్యాధుల నుంచి కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల హెచ్‌ఎం కొప్పు శ్రీనివాసులు, వైద్య సిబ్బంది పరమేశ్వరి, సూపర్ వైజర్లు పద్మజ, పీ కృష్ణయ్య, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

వేధిస్తే వేతలే..



జిల్లాలో ఇటీవల జరుగుతున్న అఘాయిత్యాలు యువతులను, వారి తల్లిదండ్రును ఆందోళనకు గురి చేస్తున్నాయి. పాశ్చాత్య సంస్కృతి, అబ్బాయిలు, అమ్మాయిల మధ్య హద్దు మీరుతున్న స్నేహం, సినిమాల్లో మితిమీరుతున్న సంభాషణలు, వేషధారణల ప్రభావం, సోషల్ నెట్వ ర్క్‌లో తెలియని వ్యక్తులతో పరిచయాలు, వ్యక్తిగత పరిణితి లేకపోవ డం వల్లే ఇలాంటి ఘోరాలు జరుగుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. వీటిని అరికట్టేందుకు ప్రభుత్వం పలు చట్టాలను అమలు చేస్తున్నది. అయితే వాటికి ప్రచారం కరువైంది.

- నెల్లూరు (క్రైం)

● ఆడవాళ్లను ఆటపట్టిస్తే అరదండాలే
● హద్దుమీరితే ఆపదే
● మహిళలను వేధించేవారిపై కఠిన చర్యలు
● చట్టాలపై ప్రచారం కరువు

● యువతులూ జాగ్రత్త

నేడు ప్రతిచోటా మృగాళ్లు కాచుకుని ఉంటారు. అమ్మాయిల బల హీనతలను ఆసరాగా చేసుకుని స్నేహం, ప్రేమ అంటూ మాయమా టలు చెప్పి అదునుచూసి కాటేస్తారు. ఇటీవలి జిల్లావ్యాప్తంగా ఇలాంటి ఘటనలు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో బాలికలు, యువతులు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

● సామాజిక మాధ్యమాల ప్రభావం

ఇంటర్‌నెట్‌తోపాటు వాట్సాప్, ఫేస్‌బుక్ లాంటి పలు సామాజిక మాధ్యమాల ద్వారా అశ్లీలం వ్యాపిస్తున్నది. ఫలితంగా పుట్టుకొస్తున్న మృగాళ్లు అమ్మాయికు ఎరవేయడమే లక్ష్యంగా పెట్టుకుంటున్నారు. ఇలాంటి వారి ఉచ్చులో పడితే పథకం ప్రకారం అసభ్యకరంగా చిత్రీకరించి సోషల్ మీడియాలో పెడతామని బెదిరిస్తూ మళ్లీ, మళ్లీ తప్పులు చేస్తున్నారు. దీంతో యువతుల చదువు, కెరీర్‌తో పాటు వారిపై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలు అడియాసలవుతున్నాయి.

రక్షణగా ఎన్నో చట్టాలు

● లైంగిక నేరాల ఆర్డినెన్స్-2013 (క్రిమినల్ లా అమిండ్‌మెంట్ బిల్) మహిళలకు రక్షణగా ఉంది. మహిళలపై వివిధ నేరాలకు పాల్పడితే విధించే శిక్షలు ఇలా ఉన్నాయి.

● మహిళపై యాసిడ్‌తో గానీ, మరేదైనా రసాయనంతోగానీ గాయపరిచినా, దాడిచేసినా 326(ఏ) ప్రకారం పదేళ్లకు తగ్గకుండా యావజ్జీవ శిక్ష, రూ.10లక్షల వరకు జరిమానా విధించి, ఈ జరిమా నాను బాధితులకు చెల్లిస్తారు.

● యాసిడ్‌తో, ఏదైనా రసాయనంతో దాడిచేసే ప్రయత్నం చేసినా 326 (బీ) ప్రకారం కనీసం ఐదేళ్లకు తగ్గకుండా ఏడేళ్ల వరకు శిక్ష విధిస్తారు.



● మహిళలను వివస్త్రను చేసినా, అర్ధనగ్నంగా ఉండేలా చేసినా 354 (బీ) ప్రకారం మూడేళ్ల నుంచి ఏడేళ్ల వరకు శిక్ష విధిస్తారు.

● మహిళలను వేధించినా, భయాందోళనకు గురిచేసినా 354 (డీ) ప్రకారం మూడేళ్ల శిక్ష వేస్తారు.

● వ్యభిచారం, ఇతరత్రా రూపాల్లో మహిళలను లోబరుచుకున్నా, ప్రలోభ పెట్టినా, బలప్రయోగం చేసినా 370 ప్రకారం ఏడేళ్లకు తగ్గకుండా యావజ్జీవ జైలుశిక్ష విధిస్తారు.

● ఉద్దేశపూర్వకంగా దాడిచేసి కామ వాంఛ తీర్చుకునే ప్రయత్నం చేస్తే 375 ప్రకారం ఏడేళ్ల లేదా యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తారు.

● పోలీసులూ, వైద్యులనూ శిక్షించవచ్చు

376 (ఈ)లో మరో చట్టం ఉంది. లైంగికదాడి బాధితురాలు ఫిర్యాదు చేసేందుకు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లినప్పుడు సరిగ్గా స్పందించకపోతే వారికి 6 నెలలు నుంచి రెండేళ్లదాకా జైలుశిక్ష విధించే అవకాశాలున్నాయి. వైద్య సహాయం కోసం ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లినప్పుడు సంబంధిత సిబ్బంది, వైద్యులు చికిత్స అందించకపోయినా ఏడాదిపాటు జైలుశిక్ష విధించే అవకాశాలున్నాయి.

● మరణానికి దారితీసేలా లేదా జీవచ్ఛవంలా ఉండేలా దాడిచేస్తే 376 (ఏ) ప్రకారం కనీసం 20 ఏళ్ల నుంచి యావజ్జీవ శిక్ష లేదా ఉరిశిక్ష విధిస్తారు.

● లైంగిక వేధింపులకు శిక్షలు ఇలా..

లైంగిక చర్యలకు పాల్పడిన వారికి, పద్దెనిమిదేళ్లలోపు ఉన్న బాలికల అనుమతితో లైంగిక చర్యలకు పాల్పడిన వ్యక్తిని నేరస్థుడిగానే పరిగణిస్తారు. అవాంఛనీయ శారీరక స్పర్శ లేదా చొరవ తీసుకోవడం, లేదా ఎదుటివారు గ్రహించేలా స్పష్టమైన రీతిలో లైంగికంగా వికృత చర్యలకు పాల్పడినా, లైంగిక పరమైన సానుకూల ధోరణికి డిమాండ్ చేసినా, కోరినా, విజ్ఞప్తి చేసినా, అశ్లీల చిత్రాలు చూపినా, ఇతర అవాంఛనీయ రీతిలో శారీరకంగా, మాటల ద్వారా లేదా ఇతర విధాలుగా లైంగిక ప్రవృత్తిని ప్రదర్శించినా నేరంగానే పరిగణిస్తారు.

● అధికార దుర్వినియోగం చేస్తూ కిందిస్థాయి మహిళా ఉద్యోగినిలను లోబర్చుకుంటే 376 (సీ) ప్రకారం ఐదేళ్లకు తగ్గకుండా పదేళ్ల వరకు శిక్ష, జరిమానా విధిస్తారు.

● మహిళలపై సామూహికంగా లైంగిక దాడికి పాల్పడిన వారికి 376 (డీ) ప్రకారం ఎనిమిదేళ్లకు తగ్గకుండా యావజ్జీవశిక్ష, జరిమానా విధిస్తారు.

● తరచూ ఇలాంటి నేరాలకు పాల్పడితే 376 (ఈ) ప్రకారం యావజ్జీవం లేదా ఉరిశిక్ష విధిస్తారు. కావాలని మహిళలను తాకే ప్రయత్నం చేసినా ఏడాది నుంచి ఐదేళ్ల దాకా జైలుశిక్ష వేస్తారు.

● ప్రచారం కరువు

లైంగిక వేధింపులకు గురవుతున్న వారి రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం అనేక చట్టాలు చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా చొరవ తీసుకుని పలు నూతన విధానాల ను అమల్లోకి తెస్తున్నది. అయితే వీటిపై తగిన ప్రచారం లేకపోవడంతోనే లైంగిక దాడులు ఆగడం లేదని తెలుస్తుంది. ఈ చట్టాలపై విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతో ఉంది.

మహిళలను వేధిస్తే కఠిన చర్యలు



మహిళలను వేధిస్తే కఠిన చర్యలుంటాయి. బాలికల కోసం ఫోక్సో చట్టాలు అమలు చేస్తున్నారు. వీటి వల్ల కొంత వరకు వేధింపులు తగ్గినా, ఇంకా వీటిపై మహిళలు అవగాహన పెంచుకో వాలి. దీనిపై మున్ముందు మరింత ప్రచారం కల్పిస్తాం.

-శ్రీనివాసాచారి, మహిళా స్టేషన్ డీఎస్పీ

ముమ్మరంగా 'పసుపు' విచారణ

ఉదయగిరి: ఉదయగిరి మార్కెటింగ్ శాఖ గోదాముల్లో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో పసుపు కొనుగోళ్ల కేంద్రంలో జరిగిన కుంభకోణంలో పాత్రధారులపై పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. గురువారం ఉదయగిరి సీఐ కార్యాలయంలో పోలీసులు విచారణ చేపట్టి వారి నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ రమాదేవితోపాటు కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి మోహన్, మధు, సిబ్బందిని విచారించారు. అలాగే ఉదయగిరి మండలానికి చెందిన కృష్ణంపల్లి వీఆర్వో ఏ.రవిబాబు, శకునాలపల్లి వీఆర్వో కేశవరావు, జీ.అయ్యవారిపల్లి వీఆర్వో జీ.దయానందం, ఉదయగిరి-1 వీఆర్వో కె.నాగరాజు, జీ.అయ్యవారిపల్లి వీఆర్వో షేక్ ఖాజావలీలను సైతం విచారించి స్టేట్‌మెంట్లు రికార్డు చేశారు. పసుపు కొనుగోళ్లల్లో ఎవరి పాత్ర ఏ మేరకు ఉందన్న అంశాన్ని వివరాలను సేకరించారు. అలాగే ఉదయగిరి, వరికుంటపాడు మండలాలకు చెందిన పలువుర్ని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు. పసుపు కుంభకోణంలో బాధ్యులైన వారు అజ్ఞాతంలోకి వెళ్లడంతో వారి అచూకీ కోసం పోలీసులు గాలింపు చేపడుతున్నారు. సర్కిల్ పరిధిలో 60 మందికిపైగా కేసులు నమోదు కావడంతో వీరందరూ అజ్ఞాతంలోకి వెళ్లారు. వారిని అరెస్టు చూపేందుకు పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు.

విద్యుత్ తీగ తెగి పడి ఒకరి మృతి

ముత్తుకూరు: విద్యుత్ తీగ తెగి పైన పడడంతో ఒకరు మృతి చెందారు. ఈ ఘటన ముత్తుకూరు మండలం లింగాయపాళెంలో జరిగింది. లింగాయపాళెంకి చెందిన మన్నేపల్లి శ్రీనివాసులు(45) బుధవారం రాత్రి మోటరుసైకిల్‌ను ఇంటిలో పెడుతుండగా 11 కేవీ విద్యుత్ తీగ తెగి పైన పడింది. విద్యుదాఘాతంలో శ్రీనివాసులు అక్కడికక్కడే మృతి చెందాడు. 108 సిబ్బంది వచ్చి శ్రీనివాసులు మృతిని నిర్ధారించారు. ఈ విషయాన్ని తెలిపేందుకు లింగాయపాళెం వాసులు సబ్‌స్టేషన్‌కు ఫోను చేయగా ఎవ్వరూ స్పందిచలేదు. గ్రామస్థులు ఆగ్రహంతో బ్రహ్మదేవం సబ్‌స్టేషన్‌కు చేరుకున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించి, ఒకరి మృతికి కారణమయ్యారని సిబ్బందిపై దాడి చేశారు. ముత్తుకూరు ఎస్ఐ సాంబశివరావు వచ్చి పరిస్థితిని సమీక్షించారు. వాచ్‌మెన్‌ను గాయపర్చారని లింగాయపాళెం గ్రామస్థులపై రెండు కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామన్నారు.

తొమ్మిది ఎర్రచందనం దుంగల స్వాధీనం

రాపూరు: వెలుగొండల్లో అక్రమ రవాణాకు సిద్ధంగా ఉన్న 9 ఎర్రచందనం దుంగలను జిల్లా పోలీస్ టాస్క్‌ఫోర్సు అధికారులు గురువారం స్వాధీనం చేసుకుని నెల్లూరుకు తరలించారు. డక్కిలి మండలానికి చెందిన ఒక స్మగ్లరును అదుపులోకి తీసుకుని విచారించగా దుంగల వ్యవహారం బయటపడింది.

లారీ అసోసియేషన్ నేతల దౌర్జన్యం

● ఎస్పీకి జిల్లా రైస్ మిల్లింగ్ ఇండస్ట్రీ నిర్వాహకుల ఫిర్యాదు

నెల్లూరు (క్రైం): 'జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకుల దౌర్జన్యాలు అధికమయ్యాయి.. సింహపురి లారీ ఓనర్స్ వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో దాడిచేసి వస్తువులు ధ్వంసం చేశారు. మీ అంతు చూస్తామని బెదిరిస్తున్నారు'.. అని జిల్లా రైస్ మిల్లింగ్ ఇండస్ట్రీ నిర్వాహకులు గురువారం సాయంత్రం ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణను కలిసి వినతిపత్రం అందచేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్నేళ్లుగా తమ ఇండస్ట్రీ సరకులను లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు పంపే లారీల ద్వారానే ఎగుమతి చేసేవాళ్లమ న్నారు. అయితే ఈ మధ్యకాలంలో బాడుగలను పెంచడంతో అసోసియేషన్ నేతలను ప్రశ్నించామన్నారు. దీంతో వారు దౌర్జన్యంగా వ్యవహరించారని పేర్కొన్నారు. దీంతో విసిగిపోయిన తాము సింహపురి లారీ ఓనర్స్ వెల్ఫేర్ సొసైటీ పేరుతో సొంత రవాణా వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.



ఎస్పీ రామకృష్ణకు సమస్య తెలియచేస్తున్న అసోసియేషన్ నాయకులు

ఈ క్రమంలో ఈ ఏడాది మే 21వతేదీన ఎన్‌టీఆర్ కార్యాలయం కూడా ఏర్పాటు చేసుకున్నామన్నారు. దీన్ని జీర్ణించుకోలేని నేతలు తమ కార్యాలయంపై దాడి చేసి బోర్డులను, ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారని తెలిపారు. ఈ సంఘటనపై అదే రోజున ఆరోపట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశామన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి, మాకు రక్షణ కల్పించాలని ఎస్పీని కోరారు. ఎస్పీ స్పందిస్తూ రెండు రోజుల్లో ఈ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దీనిపై విచారణ చేపట్టాలని సీసీఎస్ డీఎస్పీ, నగర ఇన్‌చార్జి డీఎస్పీ బాలసుందరరావును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లింగ్ ఇండస్ట్రీ అసోసియేషన్ నాయకులు రంగయ్యనాయుడు, సుబ్రహ్మణ్యంరెడ్డి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారం

ఇందుకూరుపేట: మండలంలోని ముదివర్తిపాళెం గ్రామానికి చెందిన 17 ఏళ్ల బాలికపై అత్యాచారం జరిగినట్లు నెల్లూరు రూరల్ సీఐ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. అదే గ్రామానికి చెందిన ఓ యువకుడు ఈ యువతిని మాయమాటలతో మభ్యపెట్టి కొంతకాలంగా అత్యాచారం చేస్తున్నట్లు ఫిర్యాదు అందిందన్నారు. బాధితురాలు కూడా బుధవారం పోలీసులకు సమాచారం ఇవ్వటంతో గురువారం పిలిపించి గ్రామంలో విచారించి కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

జిల్లాను భ్రష్టు పట్టించారు

● నిందితులను కఠినంగా శిక్షించాలి ● త్వరలో ముఖ్యమంత్రిని కలుస్తా
● బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి

నెల్లూరు (వైద్యం) : జిల్లాలో అక్రమార్కులు పెట్రేగిపోతున్నారని, అక్రమార్జనకు అలవాటుపడ్డ వారు జిల్లాను భ్రష్టు పట్టించారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరలోని బీజేపీ కార్యాలయంలో గురువారం విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పథకాల్లో కూడా పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడడం దుర్మార్గమన్నారు. ఇందులో అధికారులేకాక వివిధ పార్టీల నేతలు కూడా ఉన్నారని ఆరోపించారు. నీరు-చెట్టు, పసుపు కుంభకోణం, ఎర్రచందనం, క్రికెట్ బెట్టింగ్, పేకాట వంటి వాటిలో పెద్ద ఎత్తున అక్రమాలు వెలుగు చూస్తున్నాయన్నారు. నీటి పారుదల శాఖాధికారులతోపాటు రెవెన్యూ అధికారులు అవినీతికి పాల్పడి పెద్ద మొత్తంలో వెనకేసుకుంటున్నారని విమర్శించారు. బెట్టింగ్ కేసులో ఎస్పీ విశాల్ గున్నీపై విచారణ జరిపించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే గతంలో జాయింట్ కలెక్టర్‌గా పని చేసిన రేఖారాణిపై, సిలికా, బెట్టింగ్ కేసులో గూడూరు డీఎస్పీ శ్రీనివాస్‌పై కూడా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నెల్లూరు, కావలిలో సింగిల్ నెంబర్లాట జోరుగా సాగుతోందన్నారు. గతంలో ఎస్పీగా పనిచేసిన శ్రీనివాసులురెడ్డి తరహాలో అక్రమార్కుల పని పట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు మద్దతు పలకాలని కోరారు. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కలిసి జిల్లాలో జరుగుతున్న అక్రమాలను తెలియజేస్తానని చెప్పారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు కరణం భాస్కర్ రావు, శ్రీనివాసులు, గిరిధర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బెట్టింగ్ రాయుళ్లను కఠినంగా శిక్షించాలి

● సీపీఎం జిల్లా కార్యదర్శి రాజగోపాల్



మాట్లాడుతున్న చంద్ర రాజగోపాల్

నెల్లూరు (వేదాయపాళెం) : జిల్లాలో క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడే వారు ఏ స్థాయి నేతలయినా కఠినంగా శిక్షించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్ర రాజగోపాల్ కోరారు. గురువారం నెల్లూరులోని పార్టీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ క్రికెట్ బెట్టింగ్‌ను కూకటివేళ్లతో పెకలిస్తున్న ఎస్పీ రామకృష్ణ చర్యలు అభినందనీయమన్నారు. పోలీసు అధికారులపై తొలివేటు వేయడం హర్షణీయమన్నారు. దీంతో పోలీసు వ్యవస్థపై ప్రజలకు గౌరవం పెరిగిందన్నారు. ఎన్నో కుటుంబాలను నాశనం చేస్తున్న క్రికెట్ బెట్టింగ్‌ను అరికట్టేందుకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. కార్పొరేట్ శక్తులకు రక్షణ కల్పించేందుకు, ప్రజా ఉద్యమాలను అణచివేసేందుకు పోలీసు యంత్రాంగాన్ని పరుగులు తీయిస్తున్న ప్రభుత్వం, బెట్టింగ్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవడంలో కూడా పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నగర కార్యదర్శి మూలం రమేష్, కార్యదర్శి వర్గ సభ్యుడు పొట్టేపాళెం చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

నెల్లూరు (క్రైం) : ఇంటి నుంచి వెళ్లిన యువతి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నెల్లూరులోని పద్మావతి సెంటర్ గౌతమ్ నగర్‌కు చెందిన కావ్యకు ఇంట్లో వివాహ సంబంధాలు చూస్తున్నారు. అయితే, తాను హేమంత్‌రెడ్డి అనే యువకుడిని ఇష్టపడుతున్నానని కుటుంబ సభ్యులకు కావ్య తెలిపింది. దీనికి వారు అంగీకరించక పోవడంతో బుధవారం రాత్రి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. అంతటా గాలించినా ఫలితం లేకపోవడంతో గురువారం యువతి తల్లి జ్యోతి ఐదో నగర పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఇంతింతై బుకీ అంతై!

- జాతీయ స్థాయి క్రికెట్ బుకీలుగా 9 మంది
- ఎక్కువ మంది కృష్ణసింగ్ శిష్యులే!
- ఒక్కొక్కరిది ఒక్కో ప్రస్థానం
- టీడీపీ, వైసీపీ నేతల అనుచరులే కీలకం

నెల్లూరు, (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : ప్రశాంతతకు మారుపేరు అయిన సింహపురిలో రెండేళ్లుగా క్రికెట్ బెట్టింగ్‌లు, పేకాట జోరందుకుంది. వీటిని నియంత్రించాల్సిన పోలీసు బాస్‌లే కాసులకు కక్కుర్తిపడి మరింత ప్రోత్సహించారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఆట మాయలో పడి ఎంతోమంది సర్వం పోగొట్టుకుని చివరకు బలిదానాలకు సిద్ధమయ్యారు. ఇలాంటి పరిస్థితుల్లో జూన్‌లో జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన పీహెచ్‌డీ రామకృష్ణ క్రికెట్ బెట్టింగ్, పేకాటపై ప్రత్యేక దృష్టి పెట్టారు. దీనికోసం స్పెషల్ టాస్క్‌ఫోర్స్ నియమించి 15 రోజులుగా ముమ్మర గాలింపు చేపట్టి సూత్ర, పాత్రధారులను అదుపులోకి తీసుకుని విచారించారు. క్రికెట్ బెట్టింగ్‌లకు జాతీయ క్రికెట్ బుకీలు 9 మందేనని ఎస్పీ గుర్తించారు. పోలీసు అదుపులో ఉన్న 115 మందిని గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. పరారీలో ఉన్న మరో 27 మందిని పట్టుకునేందుకు గాలిస్తున్నారు. 15 రోజులుగా సాగిన ఉత్కంఠకు తెరపడినట్లు అయింది.

అందరూ అందరే

పదేళ్లుగా జిల్లాలో క్రికెట్ బెట్టింగ్, పేకాట జరుగుతున్నా రెండేళ్లుగా జోరందుకున్నాయి. గతంలో పోలీసు బాస్‌గా పని చేసిన ఓ ఐపీఎస్ అధికారి వ్యవహారాల వల్ల మరింత విజృంభించింది. కానిస్టేబుళ్ల నుంచి ఉన్నతాధికారుల వరకు నెల మామూళ్లతో నోర్లు నొక్కి వీరి ఆటలు సాగించేవారు. జూన్‌లో ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణకు కొందరు బాధితులు ఫిర్యాదులు చేశారు. దీంతో ఆయన గత నెల 2న ఓ పేకాట స్థావరంపై దాడి చేయించారు. అక్కడ తీగ లాగితే డొంకంతా కదిలినట్లు క్రికెట్ బెట్టింగ్‌లు, బుకీలు, పంటర్లు వ్యవహారాలు వెలుగులోకి వచ్చాయి. జాతీయ స్థాయిలో క్రికెట్ బుకీగా వ్యవహరిస్తున్న కృష్ణసింగ్ కీలక వ్యక్తిగా మారి ఆయన అందించిన సమాచారంతో మరి కొందరిని అదుపులోకి తీసుకున్నారు. ఇలా 115 మందిని అదుపులోకి తీసుకుని పూర్తిస్థాయిలో విచారించగా, ఎన్నో విషయాలు వెలుగులోకి వచ్చాయి. రూ. కోట్లలో సాగే ఈ బెట్టింగ్ వ్యవహారాలు పోలీసు పాత్రపై ఎస్పీ దృష్టి పెట్టి ఇద్దరు డీఎస్పీలు, మరో ఇద్దరు సీఐలను వీఆర్‌కు పంపారు. మరి కొందరిపై వేటు వేసేందుకు విచారిస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు. ఇక రాజకీయ పరంగా టీడీపీ, వైసీపీ అన్న తేడా లేకుండా అందరూ అందరుగానే బుకీలకు, బెట్టింగ్‌లకు సహకరిస్తూ వచ్చారు. ఇలా ఎదిగిన వారే వారి అనుచరులుగా చక్రం తిప్పుతూ లాభాలు ఆర్జిస్తూ వచ్చారు. పోలీసుల విచారణలో జాతీయ స్థాయి బుకీలుగా జిల్లావాసులు నవరత్నాలు (తొమ్మిది మంది) ఉన్నట్లు గుర్తించారు. వీరిపై బలమైన కేసులు పెట్టగా, మరో 21 మంది సహాయ బుకీలుగా గుర్తించి కేసులు నమోదు చేశారు. పంటర్లు, ఫైనాన్షియర్లపై కూడా కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచారు. వీరందరికి జ్యూడీషియల్ రిమాండ్‌కు ఆదేశించారు. కాగా జాతీయ స్థాయి బుకీలుగా ఎదిగిన తొమ్మిది మందిని ప్రధాన సూత్రధారులుగా పోలీసులు గుర్తించారు. వారి వివరాలు చూస్తే....

దేవళం కృష్ణ సింగ్ : నెల్లూరుకు చెందిన కృష్ణసింగ్ మొదటి నుంచి జూదం ఆడుతూ ఎందరినో ఆకర్షిస్తూ జాతీయ స్థాయి క్రికెట్ బుకీగా మారాడు.

ఎస్‌కే షంషేర్ : నెల్లూరులోని మూలాపేటకు చెందిన షంషేర్ మొదట కృష్ణసింగ్ అనుచరుడు. ప్రస్తుతం సొంతంగా బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నాడు.

అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి : సూళ్లూరుపేటకు చెందిన అనిల్‌కుమార్ రెడ్డి వైసీపీ నేతగా చలామణి అవుతూ ఆ నియోజకవర్గ నేతలతో వ్యవహారాలు సాగించేవారు. సరిహద్దులో పేకాట క్లబ్‌ను నిర్వహించి గతంలో రెండు సార్లు పోలీసులకు చిక్కాడు. ప్రస్తుతం సొంతంగానే క్రికెట్ బుకీగా వ్యవహారాలు సాగిస్తున్నారు.

తిన్నేరు రమేష్‌కుమార్ : స్టోన్‌హౌస్‌పేటకు చెందిన ఈయన కృష్ణసింగ్ నుంచి బుకీగా అవతారమెత్తి జాతీయ స్థాయిలో ఆటలు నిర్వహిస్తున్నాడు.

ఉట్టుకూరు వెంకటరమేష్ : స్టోన్‌హౌస్‌పేటలోని పప్పులవీధిలో ఉండే ఇతన్ని డీటీఎస్‌గా పిలుస్తారు. క్రికెట్ బెట్టింగ్‌లలో ఎంతో కీలకంగా వ్యవహరిస్తూ పాటగాడుగా పేరుగడించారు. ఇలా అనుభవంతోనే జాతీయ బుకీ స్థాయికి ఎదిగాడు.

గుర్రం వెంకటేశ్వర్లు : కావలిలోని కలుగోళమ్మ వీధిలో ఉండే గుర్రం వెంకటేశ్వర్లు అనే జీవీ క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహిస్తూ బుకీగా మారాడు.


నంద్యాల అరుణ్‌కుమార్ : బుచ్చికి చెందిన ఈయన కృష్ణసింగ్ శిష్యుడు. ప్రస్తుతం సొంతంగానే బుకీగా మారి జాతీయ స్థాయి బుకీగా పేరు తెచ్చుకున్నారు.

మన్నెం శ్యాం ప్రసాద్ : ప్రకాశం జిల్లా నుంచి వలసబాట పట్టి పొదలకూరులో పాల వ్యాపారంతో ప్రస్థానం మొదలు పెట్టి క్రికెట్ బుకీగా మారి కోట్లకు పడగలెత్తాడు.

దాసరి సుశాంత్ : నెల్లూరుకు చెందిన ఈయన కూడా మొదట కృష్ణసింగ్‌తో కలిసి బెట్టింగ్‌లు నిర్వహిస్తూ, ప్రస్తుతం జాతీయ బుకీగా మారాడు.



నిందితుల వివరాలు (వెనుక) మీడియాకు వెల్లడిస్తున్న ఎస్పీ రామకృష్ణ



క్రికెట్ బెట్టింగ్‌లో ఇదే ప్రధానం : మొబైళ్ల కమ్యూనికేటర్

ఎవరినీ వదలం

- క్రికెట్ బెట్టింగ్‌లపై నిత్యం టాస్క్'ఫోర్స్'!
- ఇప్పటికి కొందరినే.. ఇంకా అరెస్టులు ఉంటాయ్!
- ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ
- 9మంది జాతీయ స్థాయి బుకీల అరెస్టు
- 21 మంది బుకీలు, 85 మంది పంటర్లు, బెట్టింగ్ రాయుళ్లు
- నగదు, బంగారం, ఇతర పరికరాలు స్వాధీనం

నెల్లూరు, (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : క్రికెట్ బెట్టింగ్‌లలో ఎవరున్నా వదిలే ప్రసక్తే లేదని ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ వెల్లడించారు. నెల్లూరులోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాలులో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ బుకీలు తొమ్మిది మంది, సబ్ బుకీలు 21 మందితోపాటు స్వాధీనం చేసుకున్న నగదు, బంగారు, బెట్టింగ్ పరికరాలు, కార్లు, గంజాయిని మీడియా ముందు ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బుధవారం రాత్రి జిల్లావ్యాప్తంగా క్రికెట్ బెట్టింగ్‌లపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారన్నారు. 21 కేంద్రాలలో దాడులు నిర్వహించగా, 115 మందిని అరెస్టు చేశామని ఆయన వివరించారు. వీరిలో తొమ్మిది (నవరత్నాలు) జాతీయ క్రికెట్ బుకీలుగా గుర్తించినట్లు, మరో 21 మంది సబ్ బుకీలు ఉన్నారన్నారు. పంటర్లు, ఫైనాన్షియర్లు, మీడియేటర్లు మరో 85 మంది ఉన్నారని, వీరందరినీ జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్లలో అరెస్టులు చేసి కోర్టులో హాజరుపరిచామన్నారు. జిల్లాలో క్రికెట్ బెట్టింగ్‌లు, పేకాటలపై ఫిర్యాదుల పరంపర కొనసాగిందన్నారు. దీనివల్ల ఎన్నో కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని గుర్తించి ప్రత్యేక దృష్టి పెట్టి ఇలా అదుపులోకి తీసుకుని విచారించామన్నారు. మొత్తం 20 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి 115 మందిపై కేసులు పెట్టామన్నారు. పరారీలో ఉన్న మరికొందరిని వదిలే ప్రసక్తే లేదన్నారు. కొందరు బుకీల వద్ద గంజాయి కూడా లభించిందన్నారు. వీరికి సహకరిస్తున్న ఇద్దరు డీఎస్పీలు వెంకటరాముడు (నెల్లూరు నగరం), శ్రీనివాస్ (గూడూరు), సీఐలు కరీం, రామకృష్ణారెడ్డిలను వీఆర్‌కు పంపామని చెప్పారు. మరి కొందరిపై కూడా విచారణ జరుగుతోందని, వారిపైనా చర్యలు ఉంటాయని చెప్పారు. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి దోషులని తేలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. నెల్లూరు కేంద్రంగానే క్రికెట్ బెట్టింగ్‌లు జరుగుతున్నాయని, కృష్ణసింగ్ ఇందుకు సారథ్యం వహిస్తున్నట్లు వెల్లడైందన్నారు. కృష్ణసింగ్‌కు సబ్ బుకీలుగా పని చేస్తున్న వారు ఫైనాన్షియర్లుగా, బెట్టింగ్‌లకు సహాయం చేయడం వంటివి గుర్తించామన్నారు. క్రికెట్ బెట్టింగ్‌లలో సంపాదించిన ఆస్తులను స్వాధీనం చేసుకుంటారా అన్న ప్రశ్నకు న్యాయపరంగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని, కోర్టులో హాజరుపరచిన తరువాత పోలీసు కస్టడీకి తీసుకుని మరింత విచారిస్తామని చెప్పారు. అన్ని పార్టీలలోని ముఖ్య నేత లు ఉన్నా ఎవరూ ఒత్తిళ్లు తేలేదని అంతా సహకరించి అభినందించారని చెప్పారు. కృష్ణసింగ్ మాత్రం జాతీయ బుకీగానే గుర్తింపు పొందారని, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులలో కూడా బెట్టింగ్‌లు నిర్వహించేవాడని తెలిపారు. జిల్లాలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ పర్యవేక్షణ నిత్యం ఉంటుందన్నారు. నెల్లూరు జిల్లాలో క్రికెట్ బెట్టింగ్‌లు ఉండకుండా గట్టి చర్యలు తీసుకుంటామన్నారు.

● నగదు, బంగారం స్వాధీనం



జిల్లావ్యాప్తంగా 21 చోట్ల దాడులు నిర్వహించి బంగారం, నగదు, క్రికెట్ బెట్టింగ్‌ల పరికరాలు, గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. నిందితుల నుంచి మూడు కార్లు, రూ.44,24,330, 220 గ్రాముల బంగారం, 96 సెల్‌ఫోన్లు, పది ల్యాప్‌టాప్‌లు, మూడు కమ్యూనికేటర్లు, ఓ శ్యాంసంగ్ టీవీ, ఒక ఎల్ఈడీ, గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఇంత పెద్ద మొత్తంలో క్రికెట్ బుకీలు, బెట్టింగ్ రాయుళ్ల నుంచి స్వాధీనం చేసుకోవడం ఇదే ప్రథమం.



నిందితులను తీసుకొస్తున్న పోలీసులు

● జాతీయ బుకీలు వీరే

జాతీయ క్రికెట్ బుకీ దేవళం కృష్ణసింగ్, ఎస్‌కే షంషీర్, అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి, తిన్నేరు రమేష్ అనే చిన్నా, ఉట్టుకూరు వెంకటరమేష్ అనే డీటీఎస్, కావలికి చెందిన గుర్రం వెంకటేశ్వర్లు, దాసరి సుశాంత్ అనే జీవీ, బుచ్చికి చెందిన నంద్యాల అరుణ్‌కుమార్, పొదలకూరులోని మన్నెం శ్యాం ప్రసాద్‌లు ప్రధాన బుకీలుగా ఉన్నారు.

సబ్ బుకీలు...

శుభాష్, రాధాకృష్ణ అనే ఆర్‌కే, అరుణ్ రెడ్డి, శివ ప్రసాద్, కిరణ్, ఎం.రాజశేఖర్ రెడ్డి, ముద్దెల రామిరెడ్డి, ఎం. జయకృష్ణా రెడ్డి, కోడూరు హరికృష్ణారెడ్డి, అల్లంపాటి రమేష్‌రెడ్డి, సంతల నటరాజ్, కొంజేటి శివరామ ప్రసాద్, లేబూరు శ్రీధర్‌రెడ్డి (ఎల్ఎస్ఆర్), పఠాన్ ఇంతియాజ్ ఖాన్, ఎస్‌కే రషీద్, పట్టపు మురళి, ఆరుముల్లా సురేష్, ఎస్‌కే రబ్బాని, చీర్ల ప్రసాద్, నున్నా శివ ప్రసాద్, వల్లెపు కిషోర్, యాదవల్లి నాగేశ్వరరావు, జీ విజయకృష్ణ గుర్రం వెంకటేశ్వర్లు అనే జీవీ, సందాల అరుణ్‌కుమార్‌లపై నెల్లూరు 4వ, నెల్లూరు రూరల్, కావలి 1 టౌన్ పోలీసు స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి.

పంటర్లు, బెట్టింగ్ రాయుళ్లు

నెల్లూరు 1వ నగరం : జలదంకి సాయికుమార్, తోట సాయికుమార్,

నెల్లూరు 2వ నగరం : జోరేపల్లి గురుకృష్ణ, మల్లెపు రవికుమార్, మావెళ్లపల్లి రఘు, టంగుటూరు వెంకట సురేష్

నెల్లూరు 3వ నగరం : సురజమాల్ దిలీప్‌కుమార్, చిట్టూరు కుమార్, వైశ్యం వినయ్‌కుమార్, శ్యాంపాకుల శశిబాబు, బిట్ర రాజేంద్ర ప్రసాద్, వైశ్యం వినోద్‌కుమార్, పసుపులేటి శేషగిరి

నెల్లూరు 5వ నగరం : కందుకూరి శ్రీనివాసులు, సరస్వతి మునిశేఖర్, వరికుంట్ల బాలయ్య, యాదవల్లి మనోహర్, స్వర్ణా మల్లికార్జున, పిన్నిశెట్టి సురేష్,

నెల్లూరు 6వ నగరం : తుంగా ఇందూధర్‌రెడ్డి, నాగూర్ నాగార్జునరెడ్డి, ఆనందకుమార్, పోలుబోయిన రూపుకుమార్‌యాదవ్, పిండూరు కిషోర్‌రెడ్డి, గడ్డం సునీల్‌కుమార్‌రెడ్డి, మావిళ్లపాటి రవికుమార్, కొత్తూరు ఆంజనేయులు, వై.విక్రమ్, కొండా వెంకటేష్, దామవరపు ఈశ్వరయ్య, దామవరపు నాగార్జున, బెల్లంకొండ రమేష్



ఇదిగో ఇతనే కృష్ణసింగ్.. క్రికెట్ బెట్టింగ్‌లో సూత్రధారి

కోవూరు : చిందూరు గనేష్, గుర్రం నవీన్‌కుమార్, ఒగ్గు సాయిసుకేష్ కుమార్, బేరి రాజా నారాయణరెడ్డి, ఐ వెంకట సుజీవన్‌కుమార్, వరికుంట రవి రాజా కుమార్, తంగంగారి రవీంద్ర, చెముకుల రవీంద్ర, చెముకుల నరేంద్ర, సయ్యద్ కయ్యూం, షేక్ ఖాజా రహంతుల్లా, దేవిశెట్టి అనిల్‌కుమార్,

మనుబోలు : జగబత్తిన నవకుమార్, కర్ణ ప్రసాద్,

వెంకటగిరి : గోనపల్లి వేణుగోపాల్, ముద్దా వేణుగోపాల్, షేక్ బషీర్,

నాయుడుపేట : ఇరుగు వంశీకృష్ణ, హంస పృథ్వీచంద్, కర్ర యశ్వంత్

సూళ్లూరుపేట : పఠాన్ వజిక్‌ఖాన్, వల్లూరు మురళి, నీలకుర్తి ప్రసాద్

కావలి 2 టౌన్ : మందా తిరుపాల్, మక్కే కిరణ్, వల్లేటి మాలకొండయ్య, మల్లెబోయిన రాము, మల్లెబోయిన దయాకర్

కలిగిరి : మద్దూరు బాలకృష్ణారెడ్డి, జే.శ్రీనివాసులు

వింజమూరు : సైబా వెంకటేశ్వర్లు, సూరం హరి, కమ్మయ్యంపాటి మహేష్

ఉదయగిరి : పొనుగూరు జయరామయ్య, మట్ల లక్ష్మయ్య, షేక్ గంగుల సర్ఫరాజ్, షేక్ షాని, షేక్ రఫి, తమ్మిశెట్టి రాము, నగరి కృష్ణ, పన్నెం మురళి

ఆత్మకూరు : పఠాన్ అహ్మద్ ఆలీఖాన్, రాపూరు నాగిరెడ్డి, పోలిశెట్టి నాగరాజు, మక్కిన శ్రీహరి, కంపాటి సురేష్, నలిశెట్టి లక్ష్మీ ప్రసాద్, యాదెం ప్రదీప్, యట్లూరి శ్రీనివాసులు, చంద్రగిరి శ్రీనివాసులు

కలువాయి : చింతకాయల అశోక్, ఆరిబోయిన ముత్యాలయ్య, యట్లూరి కలువాయిబాబు, చింతకాయల ప్రసాద్, చింతకాయల హరి.

సోమశిల దక్షిణ కాలువకు మహర్దశ!

నీరు-చెట్టు కింద రూ.20 కోట్లతో మరమ్మతులు

హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు



దక్షిణ కాలువకు లైనింగ్ చేయని ప్రాంతం



దెబ్బతిన్న పాత లైనింగ్

కలువాయి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీరు-చెట్టు పథకం కార్యక్రమం ద్వారా సోమశిల దక్షిణ కాలువకు మహర్దశ పట్టనుంది. ప్రధాన కాలువతో పాటు డిస్ట్రిబ్యూటరీ, మైనర్ కాలువల మరమ్మతులకు నీరు-చెట్టు కింద రూ.20 కోట్లతో పనులు మంజూరయ్యాయి. దీంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కలువాయి, చేజర్ల, పొదలకూరు. నెల్లూరు రూరల్ మం డలాలకు సోమశిల జలాలు అందించాలన్న లక్ష్యంతో సోమశిల దక్షిణ కాలువ నిర్మించారు. ప్రధాన కాలువ నిర్మాణానికి కొంత మేర అటవీ అనుమతులు రాకపోవడంతో ఇప్పటి వరకు కలువాయి, చేజర్ల మండలాల పరిధిలోని ఆయకట్టుకు మాత్రమే సోమశిల నీరు అందిస్తున్నారు. 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జలయజ్ఞం కింద కాలువకు రూ.28 కోట్లతో 24 కిలో మీటర్లు మేర కాలువకు లైనింగ్ పనులు చేపట్టారు. పనులు చేపట్టిన కాంట్రాక్టర్ కేవలం 12 కిలోమీటర్లు మాత్రమే లైనింగ్ చేసి అర్థాంతరంగా పనులు నిలిపివేశారు. అప్పటి నుంచి లైనింగ్ పనులు చేపట్టలేదు. దీంతో కాలువ బలహీనంగా ఉన్న చోట ప్రతి ఏడాది గండ్లు పడుతున్నాయి. డిస్ట్రిబ్యూటరీ కాలువలు కూడా పలు చోట్ల దెబ్బతిన్నాయి. దీంతో చివరి ఆయకట్టు రైతులకు సక్రమంగా సాగునీరు అందడం లేదు. ప్రతి ఏడాది కాలువకు నీరు విడుదల చేసే ముందు అధికారులు హడావుడిగా పనులు చేస్తున్నారు. పనులు నీరు వదిలేందుకు ఒకటి రెండు రోజులు ముందు తూతూ మంత్రంగా చేపట్టి కాంట్రాక్టర్లు జేబులు నింపుకుంటున్నారు. ఈ క్రమంలో కాలువకు పూర్తి స్థాయిలో లైనింగ్ చేయాలని ప్రభుత్వానికి అధికారులు అంచనాలు తయారు చేసి పంపారు. ఏళ్లు గడుస్తున్నా పనులు మాత్రం మంజూరు కాలేదు. దీంతో చివరి ఆయకట్టు రైతులు ప్రతి ఏడాది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ఏడాది కూడా నీరు- చెట్టు కార్యక్రమం ద్వారా కాలువకు అత్యవసరమైన చోట మరమ్మతు పనులు చేశారు. ఈ ఏడాది ప్రభుత్వం రూ.20 కోట్లతో 190 పనులు మంజూరు చేసింది. ఈ పనులు పూర్తి చేస్తే చివరి ఆయకట్టు రైతులకు కూడా సోమశిల జలాలు అందుతాయి.

త్వరగా పనులు చేపట్టాలి

దక్షిణ కాలువ మరమ్మతు పనులు అధికారులు త్వరగా చేపట్టాలి. డిసెంబరు నుంచి కాలువకు నీరు విడుదల చేయాల్సి ఉండటంతో ఆ మేరకు దృష్టి సారించాలన్నారు. పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. పది కాలాల పాటు రైతులకు ఉపయోగపడేలా పనులు చేపట్టాలన్నారు.

- గంగవరపు చంద్ర మౌళి, ఆయకట్టు రైతు



జిల్లాలో 80 వేల ఎకరాల గుర్తింపు

జేసీ ఇంతియాజ్ అహ్మద్

మాట్లాడుతున్న జేసీ ఇంతియాజ్ అహ్మద్



చుక్కల భూమి లెక్క తేలింది

కలువాయి: చుక్కల భూమి లెక్క తేలిందని, జిల్లాలో 80వేల ఎకరాలు ఉన్నట్లు గుర్తించామని జేసీ ఇంతియాజ్అహ్మద్ తెలిపారు. భూమి రికార్డుల ప్యూరిఫికేషన్ ప్రక్రియపై గురువారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఆయన రెవెన్యూ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ విలేఖరులతో మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో అర్హత కల్గిన రైతులకు చుక్కల భూములకు పట్టాలు ఇచ్చే ప్రక్రియ మొదలవుతుందని తెలిపారు. ఖాళీగా ఉన్న చుక్కల భూములు, అసైన్‌మెంట్, ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో, పరిశ్రమలకు కేటాయించిన ఇలా నాలుగు రకాలుగా భూములు ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా 36 వేల ఎకరాలు చుక్కల భూములు ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉన్నట్లు తెలిపారు. 12 ఏళ్ల కంటే ఎక్కువగా చుక్కల భూములు ఆధీనంలో ఉన్న రైతులు పట్టాలు పొందేందుకు మీసేవలో దరఖాస్తు చేసుకునే ప్రక్రియ రెండు, మూడు రోజులలో మొదలవుతుందని తెలిపారు. భూమి రికార్డులు ప్యూరిఫికేషన్ ప్రక్రియలో ఇప్పటి వరకు జిల్లాలో 7.5 లక్షలు తప్పులను గుర్తించినట్లు తెలిపారు. 10 రోజుల్లో డెస్క్ వర్క్ పూర్తి అవుతుందన్నారు. 10 లక్షలు వరకు తప్పులు ఉండవచ్చునని తెలిపారు. ఎక్కువగా అక్షర ధోషాలు, అనుభవ స్వభావం, మెట్ట, మాగాణి తప్పులు ఉన్నట్లు తెలిపారు. రికార్డులు ప్యూరిఫికేషన్‌తో సమస్యలు చాలా వరకు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దారు రవీంద్రనాథ్, వీఆర్వోలు పాల్గొన్నారు.



ముగిసిన భజన గురువుల శిక్షణ

రాపూరు: పెంచలకోన క్షేత్రంలో 15 రోజులుగా జరుగుతున్న భజన గురువుల శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. కోనలోని టూరిజం భవనాల్లో 26 మండలాలకు చెందిన భజన గురువులకు సమరత సేవా ఫౌండేషన్, దేవాదాయ, ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. పలువురు పీఠాధిపతులు శిక్షణ కార్యక్రమంలో ప్రాచీన కళ అయిన భజన గురించి వివరించారు. హిందూ ధర్మం పాటించాలని, గ్రామాల్లో పెద్ద ఎత్తున భజనలు చేయాలని, యువతను భజనల వైపు మళ్లించి వారిలో భక్తిభావం పెంపొందించాలని ఉద్బోధించారు. చివరి రోజు నెల్లూరు దత్తాత్రేయ మఠం అనంతగిరి మాతాజీ, ఆలయ ఈవో శనగవరం శ్రీరామమూర్తి, సమరసతసేవా ఫౌండేషన్ జిల్లా కో ఆర్డినేటర్ హరికుమార్‌రెడ్డి, ఆర్ఎస్ఎస్ విభాగ కార్యవాహ విశ్వేశ్వరరావు, సమరసత ఫౌండేషన్ మండల కన్వీనర్ గణపతి, కోన ఆలయ ట్రస్టీ సోమయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు. శిక్షణ ముగిసిన అనంతరం భజన గురువులు శ్రీవారిని దర్శించుకుని పూజలు చేశారు. శ్రీవారి ఆలయం ముందు చేపట్టిన కోలాటాలు, భజన కార్యక్రమాలు అలరించాయి.

నిమ్మసాగులో తెగుళ్ల నివారణపై అవగాహన

పొదలకూరు: మండలంలోని అమ్మవారిపాళెం గ్రామంలో సాగులో ఉన్న నిమ్మతోటలో 'ఆత్మ' ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గురువారం ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు. 'ఆత్మ' బీటీఎం జీ సత్యకుమార్ రైతులు నిమ్మసాగులో ఎరువుల యాజమాన్య పద్ధతులు, వేరుకుళ్లు నివారణ, సస్యరక్షణపై సమగ్రంగా వివరించారు. నిమ్మ పంటలో బిందు సేద్యం లాభదాయకమని, తక్కువ నీటితో ఎక్కువ పొలానికి నీరించవచ్చన్నారు. అలాగే ఎరువుల కూడా సమపాళ్ళలో చెట్టుకు చేరుతాయన్నారు. అనంతరం ట్రైకోడెర్మా విరిడి, వేప పిండి, వేపనూనె, ఆగ్రోమిక్సు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏటీఎం ఎం చైతన్య, రైతులు పాల్గొన్నారు.



ప్రదర్శన క్షేత్రం ద్వారా అవగాహన కల్పిస్తున్న 'ఆత్మ' అధికారులు

బకింగ్ హాం కెనాల్ సర్వే చేయించాలి

● కలెక్టరుకు పర్యావరణ పరిరక్షణ కమిటీ వినతి

వాకాడు: జిల్లాలో ఎక్కువగా 170 కిలో మీటర్లు వ్యాపించి ఉన్న బకింగ్‌హాం కెనాల్‌ను ఆక్రమణల చరల నుంచి రక్షించేందుకు సర్వే చేయించాలని బకింగ్ హాం కెనాల్ పర్యావరణ పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు కళా వళ్లీప్రసాద్ గురువారం కలెక్టర్ ముత్యాలరాజుకు వినతిపత్రం అందజేశారు. బ్రిటీష్ కాలంలో కాకినాడ నుంచి చెన్నై వరకు కోస్తా తీరం వెంబడి వ్యాపించిన బీసీ కెనాల్ గతం లో ఏర్పడిన ప్రకృతి వైపల్యాలకు గురై పూడుకుపోయిందని పేర్కొన్నారు. అదే అదునుగా భావించిన కొందరు ఆక్రమణలకు పాల్పడి రొయ్యల గుంతలు చేసి సాగు చేపట్టారన్నారు. అదేవిధంగా రొయ్యల సాగు నుంచే వెలువడే వ్యర్థాలను కెనాల్‌లోకి వదలడంతో పూర్తిగా కలుషితం అయిపోయిందని, దీనివలన కెనాల్ పరిసర ప్రాంతాలలో చేపలు పట్టుకునే ప్రజలు జీవనోపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని పునరుద్ధరించేందుకు కెనాల్ పరిసర ప్రాంత మండలాల రెవెన్యూ అధికారులను ఆక్రమణకు గురైన కెనాల్‌ను సర్వే చేయించాలని కలెక్టరుకు విన్నవించారు. ఆయన వెంట ప్రధాన కార్యదర్శి దాసరి సుందరం, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నారాయణ, ఈసీ సభ్యులు రవీంద్ర, శ్రీధర్ ఉన్నారు.



కలెక్టర్ ముత్యాలరాజుకు వినతిపత్రం ఇస్తున్న వళ్లీప్రసాద్

What is Composite Cash Credit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. Legislative and regulatory changes made over the last 18 months had created an enabling and supportive operational environment for ARCs and for takeover of stressed assets by PE firms/special situation funds. In the abbreviation ARC, the letter A stands for what?
a) Asset (ARC: Asset Reconstruction Company)
b) Art c) Aspect d) Atlas e) Actpr

2. As per Foreign Exchange Regulations, NRIs may invest in which of the following, in of an Indian company under Foreign Direct Investment (FDI) Scheme, subject to the terms and conditions specified in Schedule 1?
a) Company Shares
b) Compulsory Convertible Preference Shares (CCPS)
c) Compulsory Convertible Debentures (CCDs)
d) Warrants/ partly paid up shares
e) All the above

3. The Social Security Scheme namely, AamAadmiBimaYojana (AABY) caters to unorganised sector persons under 48 various vocational groups. Who are such persons / workers?
a) Beedi Workers b) Brick Kiln Workers,
c) Rickshaw Pullers d) Auto Drivers etc.
e) All the above

4. What are the benefits available to all the RuPay ATM-cum-debit cardholders?
a) All RuPay ATM-cum-debit cardholders are presently eligible for accidental death and permanent disability insurance cover.
b) RuPay Classic cardholders are eligible for cover of Rs.1 lakh, whereas RuPay Premium cardholders are eligible for cover of Rs.2 lakh.
c) Insurance premium is paid by the National Payments Corporation of India
d) All the above e) None of these

5. Supervisory Colleges have been setup for which of the following Scheduled Commercial Banks which have sizeable international presence?
a) State Bank of India, ICICI Bank Ltd.,
b) Bank of India, Bank of Baroda,
c) Axis Bank Ltd.
d) Punjab National Bank
e) All the above six banks

6. With which bank Long Term Rural Credit Fund (LTRCF), was created with effect from 2014-15, in order to provide long term refinance to Cooperative banks and RRBs to meet the long term inve stment credit lending in agriculture, con tributed out of shortfall in achievement of Priority Sector Lending (PSL) targets by Scheduled Commercial Banks?
a) NABARD b) NHB c) LIC
d) HDFC e) ICICI

7. If any bank branch observes Monday as weekly off, that bank branch shall stay open on Monday, July 31, 2017, as it is the last date for payment of crop insurance premium. In order to facilitate collection of insurance premiums on crops. From whom crop insurance premiums are collected?
a) Farmers b) Tailors c) Traitors
d) Tutors e) Cheaters

8. The Monetary Policy Committee (MPC) scheduled to meet on August 1 and 2, 2017 for ________ the Monetary Policy Statement for 2017-18.
a) Third Bi-monthly b) Fourth bi-monthly
c) Fifth bi-monthly d) Sixth bi-monthly
e) None of these

9. 'Bank charges' printed in the bank pass book, would give details about which of the following?
a) Nature of the charges - fee/commission/fine/ penalty etc.
b) Reasons for the charges, in brief - e.g. return of cheque (number), commission/fee on draft issued /remittance (draft number), cheque collection charge (number),
c) Charges for issuance of cheque book, SMS alerts, ATM fees, additional cash withdrawals, etc.
d) All the above e) None of these

10. 'Payment to third parties' printed in the bank pass book, should mention which of the following?
a) Name of the payee
b) Mode - Transfer, clearing, inter-branch, RTGS/ NEFT, cash, cheque (number)
c) Name of the transferee bank, if the payment is made through clearing/inter-branch transaction/ RTGS/NEFT
d) All the above e) None of these

BANK PO/ CLERKS EXAM SPECIAL

11. When Reserve Bank of India (RBI) introduced the system of Primary Dealers (PDs) in the Government Securities (G-Sec) Market?
a) 1935 b) 1995 c) 1949 d) 1980 e) 1969

12. What are the objectives of the Primary Dealers (PD) system?
a) To strengthen the infrastructure in G-Sec market
b) Development of underwriting and market making capabilities for G-Sec
c) Improve secondary market trading system
d) To make PDs an effective conduit for open market operations (OMO)
e) All the above

13. At all times, at least how much of the paid-up share capital of the private sector banks shall be held by resident Indians?
a) 49% b) 26 % c) 15% d) 25% e) 30%

14. From all sources viz., Foreign Direct Investment, Foreign Institutional Investors, Non Resident Indians, foreign investment shall not exceed how much of paid-up capital of the private sector bank?
a) 51% b) 74 % c) 26% d) 49% e) None

15. Banks normally issue shares in which method?
a) Public Issues [(i)Initial Public Offer (ii)Further Public Offer]
b) Private Placement (Preferential Issue / Qualified Institutional Placement)
c) Rights Issue d) Bonus Issues
e) All the above methods

16. "A loan on which the interest rate is fixed for the entire tenor of the loan" is called as what?
a) Fixed rate loan b) Bank rate loan
c) Repo rate loan
d) Reverse repo rate loan e) None of these

17. What is "Floating rate loan"?
a) A loan on which interest rate does not remain fixed during the tenor of the loan.
b) It is for a boat c) It is for a ship
d) It is for bus e) None of these

18. What is "Term loan"?
a) Loan for one day
b) A loan which is repayable after a specified term period
c) Loan for 6 days d) Loan for 10 days
e) None of these

19. Interest shall be charged on all advances at which period?
a) Monthly rests b) Half yearly c) Yearly
d) For 5 years e) None of these

20. From which date all rupee loans sanctioned and credit limits renewed are priced with reference to the Marginal Cost of Funds based Lending Rate (MCLR) which will be the internal benchmark for such purposes?
a) w.e.f. April 1, 2016 b) 1.1.2015
c) 2014 d) 2013 e) None of these

21. The MCLR shall comprise, which of the following?
a) Marginal cost of funds
b) Negative carry on account of CRR
c) Operating costs d) Tenor premium
e) All the above

22. What is "Bulk Deposit"?
a) It means Rupees one crore and above for Scheduled Commercial Banks other than Regional Rural banks
b) Rs. 50 lakhs c) Rs.25 lakhs
d) Rs.10 lakhs e) None of these

23. What is "Composite Cash Credit?
a) It is withdrawal
b) It means a type of loan product having a cash credit limit with a fully savings module designed to take care of farmer's interest
c) It is a mortgage d) It is a pledge
e) None of these

24. What is "Current Account"?
a) It means a form of non-interest bearing demand deposit where from withdrawals are allowed any number of times depending upon the balance in the account or up to a particular agreed amount. and shall also be deemed to include other deposit accounts which are neither Savings Deposit nor Term Deposit
b) Only for housewives
c) Only for agriculturist
d) Only for teachers e) None of these

25. What is "Daily product"?
a) Production of cotton
b) It means the interest applied on the end of day balance
c) Production of milk
d) Production of rice e) None of these

26. What is "Demand deposit"?
a) Cash withdrawal
b) It means a deposit received by the bank, which is withdrawable on demand
c) Money payment d) Fixed deposit
e) None of these

27. What is "Notice deposit"?
a) Notice period
b) It means term deposit for specific period but withdrawable on giving at least one complete banking day's notice
c) Keys deposit d) Gold deposit
e) None of these

28. What is "Scheduled commercial Bank"?
a) Banks other than co-operatives banks included in second schedule of Reserve Bank of India Act, 1934.
b) Banks mentioned in Constitution of India
c) World Bank d) ADB e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) a	5) e	9) d	14) b	19) a	24) a
2) e	6) a	10) d	15) e	20) a	25) b
3) e	7) a	11) b	16) a	21) e	26) b
4) d	8) a	12) e	17) a	22) a	27) b
		13) b	18) b	23) b	28) a

ఉద్యోగాలు

మిధాని

హైదరాబాద్, కంచన్‌బాగ్‌లోని మిశ్రధాతు నిగమ్ లిమిటెడ్(మిధాని) - మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్/ డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్/ సీనియర్ మేనేజర్(మెల్ట్ ఆపరేషన్స్) 1, సీనియర్ మేనేజర్/ మేనేజర్/ డిప్యూటీ మేనేజర్(మార్కెటింగ్ - రింగ్ ప్రొడక్ట్స్ 1, డై, టూల్ స్టాక్ 1), డిప్యూటీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) 2, సీనియర్ మేనేజర్ (మార్కెటింగ్) 3
వయసు: 45 నుంచి 48 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అడిషనల్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) పోస్టులకు 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ + ఎంబిఏ లేదా స్పెషలైజేషన్(మెటీరియల్స్ మేనేజ్‌మెంట్/ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్/ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్/ సప్లయ్ చెయిన్ మేనేజ్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి. పదిహేడేళ్ల అనుభవం ఉండాలి. డిప్యూటీ జనరల్ మేనేజర్ పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు పదమూడేళ్ల అనుభవం ఉండాలి. మిగిలిన పోస్టులన్నింటికీ సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ + నిర్దేశించిన మేర అనుభవం ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.midhani.com

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్**‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 120
కర్ణాటకలోని ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్స్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
గుజరాత్‌లోని ఖాళీలు: 40
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 9, టర్నర్ 3, ఎలక్ట్రీషియన్ 9, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 2, పాసా 9, వెల్డర్ 2, మెషినిస్ట్ 3
అర్హత: పదోతరగతి/ పన్నెండో తరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ముందుగా www.apprenticeship.gov.in వెబ్‌సైట్లో రిజిస్టర్ చేసుకోవాలి. ఆ తరవాత ఎన్‌పిసిఐఎల్ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: గుజరాత్ పోస్టులకు ఆగస్టు 16, కర్ణాటక పోస్టులకు ఆగస్టు 24
కర్ణాటక చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kaiga Site, Via Karwar, Po- Kaiga, Uttara Kannada - 581400, Karnataka
గుజరాత్ చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kakrapar Gujarat Site, PO - Anumala, Via -Vyara Dt, Tapi - 394651, Gujarat
వెబ్‌సైట్: www.npcil.nic.in/Opportunities

ఎన్‌హెచ్‌డిసిఎల్

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 8 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?

1. ఉప్పులో కరిగి ఉన్న మలినాలను తొలగించడానికి ఉపయోగపడేది?
ఎ) $CaCO_3$ బి) NaOH
సి) $Ca(OH)_2$ డి) $2nCO_3$
2. పరిశుద్ధమైన ఉప్పును పొందడానికి ఉప్పు ద్రావణంలోకి ఏ వాయువును పంపుతారు?
ఎ) Cl_2 బి) H_2 సి) HCl డి) N_2
3. బ్రైన్ ద్రావణం అంటే ....
ఎ) HCl ద్రావణం బి) క్లోరిన్ జలం
సి) బ్లీచింగ్ పౌడర్ డి) Nacl జల ద్రావణం
4. దూది, కాగితం, సిల్కు మొదలైన వాటిని విరంజనం చేయడానికి ఉపయోగించేది?
ఎ) SO_2 బి) Cl_2 సి) $CaOCl_2$ డి) $COCl_2$
5. టియర్ గ్యాస్ రసాయన ఫార్ములా?
ఎ) $COCl_2$ బి) $CHCl_3$ సి) $CaOCl_2$ డి) Cl_3CCNO_2
6. పాస్‌జీన్ రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కార్బొనైల్ క్లోరైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఏదీకాదు
7. తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో వేస్తే పూలు రంగును కోల్పోతాయి. దానికి కారణం? క్లోరిన్ ఏవిధంగా పనిచేస్తుంది?
ఎ) క్షయకరిణి బి) విరంజనకారి
సి) ఉత్ప్రేరకం డి) ఏదీకాదు
8. ఆకుపచ్చ రంగు గల వాయువు?
ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్ సి) బ్రోమిన్ డి) అయోడిన్
9. ఎముకల్లో ఉండేది?
ఎ) కాల్షియం ఫాస్ఫేట్ బి) కాల్షియం ఫాస్ఫైట్
సి) కాల్షియం హైడ్రాక్సైడ్
డి) కాల్షియం హైపో క్లోరేట్
10. ఫాస్ఫారికామ్లాన్ని దేనితో కలిపి మట్టి పాత్రలో స్వేదనం చెందిస్తే ఫాస్పరస్ లభిస్తుంది?
ఎ) O_2 బి) C సి) H_2 డి) సల్ఫర్
11. ఫాస్పరస్ ఏ వాసనను కలిగి ఉంటుంది?
ఎ) కుళ్లిన కోడిగుడ్డు బి) పూటైన
సి) వెల్లుల్లి డి) అమ్మోనియం
12. ఆకాశంలో మెరుపులు ఏర్పడినప్పుడు వాతావరణంలో విడుదలయ్యే వాయువు?
ఎ) O_2 బి) CO_2 సి) N_2O డి) NO
13. గాలిలో నైట్రోజన్ భారశాతం, ఘన పరిమాణాత్మకత శాతాలు?
ఎ) 3/4, 4/5 బి) 1/5, 1/3
సి) 3/2, 4/3 డి) 1/2, 1/3
14. నైట్రోజన్ ఘనీభవన స్థానం?
ఎ) $-210.5^\circ C$ బి) $-33^\circ C$
సి) $0^\circ C$ డి) $-330^\circ C$
15. జింక్, సల్ఫర్‌లను చీకటిలో నెమ్మదిగా వేడి చేసినప్పుడు ఏ రంగు మంట ఇస్తుంది?
ఎ) పసుపు బి) ఆరెంజ్
సి) ఆకుపచ్చ డి) బంగారు రంగు
16. సల్ఫర్ డై ఆక్సైడ్ గాలి కంటే ఎన్ని రెట్లు బరువైనది?
ఎ) 2 1/2 బి) 1 1/2 సి) 1 డి) 2
17. పెట్రోల్ హైడ్రోజనీకరణ ప్రక్రియను కనుగొన్న శాస్త్రవేత్త?
ఎ) హేబర్ బి) బెర్జిలియస్
సి) కావెండిష్ డి) డాల్టన్
18. ప్రయోగశాలలో సులువుగా ఆక్సిజన్ తయారు చేయడానికి వాడే రసాయనం?
ఎ) KCl బి) KNO_3 సి) $Kmno_4$ డి) $K_2Cr_2O_7$
19. సోడియం లోహాన్ని ఆక్సిజన్‌తో మండిస్తే ఏర్పడే జ్వాల వర్ణం?
ఎ) ఎరుపు బి) ఆకుపచ్చ సి) నీలం డి) బంగారం


వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

20. జుట్టును విరంజనం చేయడానికి వాడే ద్రవం?
ఎ) $Kmno_4$ బి) H_2O సి) H_2O_2 డి) D_2O
21. ఉప్పునీటి ద్రావణాన్ని ఏమని అంటారు?
ఎ) బ్రైన్ ద్రావణం బి) కఠిన జలం
సి) భారజలం డి) ఏదీకాదు
22. నీటిని విద్యుత్ విశ్లేషణం చేస్తే వెలువడే ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువుల ఘన పరిమాణాల నిష్పత్తి?
ఎ) 1:2 బి) 1:3 సి) 1:1 డి) 2:3
23. కాస్టిక్ సోడా అంటే?
ఎ) సోడియం కార్బోనేట్ బి) సోడియం బైకార్బోనేట్
సి) సోడియం హైడ్రాక్సైడ్ డి) సోడియం క్లోరైడ్
24. లెడ్ పెన్సిల్‌లో ఉండే నల్లని భాగం?
ఎ) లెడ్ బి) గ్రాఫైట్ సి) సీసం డి) జింక్
25. కింది వాటిలో ద్రవరూపంలో ఉండే లోహం?
ఎ) వెండి బి) బంగారం సి) ప్లాటినం డి) పాదరసం
26. కింది వాటిలో వాయువు కానిది?
ఎ) CO_2 బి) SO_2 సి) O_2 డి) Br_2
27. ఉప్పు, కర్పూరంల మిశ్రమాన్ని ఏ పద్ధతి ద్వారా వేరు చేస్తారు?
ఎ) బాష్పీభవనం బి) ద్రవీభవనం
సి) ఉత్పతనం డి) సంఘననం
28. ఘన పరిమాణాత్మకంగా గాలిలో ఎంత ఆక్సిజన్ ఉంటుంది?
ఎ) ఒకటో వంతు బి) రెండో వంతు
సి) ఐదో వంతు డి) నాలుగో వంతు
29. దుక్క ఇనుము లేదా పోత ఇనుములో కార్బన్ శాతం ఎంత?
ఎ) 3.4% బి) 2.0% సి) 8.0% డి) 1.2%
30. పొటాషియం లాటిన్ పేరు?
ఎ) నేట్రియం బి) కాలియం
సి) భాస్వరం డి) గంధకం
31. రుణ ధృవ కిరణాలను కనిపెట్టింది?
ఎ) జె.జె.థామ్సన్ బి) న్యూటన్
సి) జె.చాడ్విక్ డి) సోమర్‌ఫీల్డ్
32. అత్యధికంగా చొచ్చుకొని పోయే కిరణాలు?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) ఏదీకాదు
33. ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) ఎసిటికామ్లం బి) సిట్రికామ్లం
సి) బోరికామ్లం డి) బెంజోయికామ్లం
34. కింది వాటిలో అత్యంత చల్లబరిచిన పదార్థం?
ఎ) పాదరసం బి) ఐస్‌క్రీం సి) టెప్లాన్ డి) గ్లాస్
35. సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?
ఎ) సున్నపురాయి బి) కాల్షియం
సి) మెగ్నీషియం డి) అల్యూమినియం
36. మరకతం సాధారణ రంగు?
ఎ) పసుపుపచ్చ బి) ముదురు ఆకుపచ్చ
సి) ప్రష్యన్ నీలం డి) ఊదా రంగు
37. రేడియోథెరపీ పద్ధతిలో కోబాల్ట్-60 ఏ కిరణాలను విడుదల చేస్తుంది?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) X - కిరణాలు
38. తెల్ల స్పిరిట్ రసాయన నామం?
ఎ) పెట్రోలియం హైడ్రోకార్బన్‌ల మిశ్రమం
బి) శుభ్రపరచిన ఈథనాల్
సి) సంపూర్ణ ఈథైల్ ఆల్కహాల్
డి) డినేచర్డ్ ఆల్కహాల్
39. భారతదేశంలో ఏ రాష్ట్రం నికోటిన్, పొగాకు కలిగి ఉన్న పదార్థాలను పూర్తిగా నిషేధించింది?
ఎ) హర్యానా బి) ఉత్తరప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్
40. చల్లని నీటితో తీవ్రంగా ప్రతి చర్య జరిపే లోహం?
ఎ) కాల్షియం బి) సోడియం
సి) మెగ్నీషియం డి) పొటాషియం
41. మానవ మూత్రపిండాల్లోని రాళ్లలో కనిపించే ప్రధానమైన రసాయన సమ్మేళనం?
ఎ) యూరికామ్లం బి) కాల్షియం ఆక్సలేట్
సి) కాల్షియం ఆక్సైడ్ డి) కాల్షియం క్లోరైడ్
42. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడుంది?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) హైదరాబాద్ డి) ఢిల్లీ
43. అంటుకోని వంటపాత్రలను దేనితో పూత పూస్తారు?
ఎ) సిలికాన్ బి) పి.వి.సి సి) గ్రాఫైట్ డి) టెప్లాన్
44. కింది వాటిలో సులభంగా లభించని లోహం?
ఎ) రేడియం బి) వెండి సి) స్టానియం డి) పాదరసం
45. సున్నపు నీరు రసాయనిక పేరు?
ఎ) కాల్షియం సల్ఫేట్ బి) కాల్షియం హైడ్రాక్సైడ్
సి) కాల్షియం కార్బోనేట్ డి) కాల్షియం ఆక్సైడ్
46. వేసవి ద్రవం అని ఏ మూలకానికి పేరు?
ఎ) గాలియం బి) థాలియం
సి) రేడియం డి) పోలోనియం
47. పెట్రోల్‌కు ప్రతి విస్ఫోటనకారిగా కలిపే పదార్థం?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) టెట్రా ఈథైల్‌లెడ్
సి) ఆల్కహాల్ డి) ఏదీకాదు
48. ఎల్‌పిజి లీకేజిని గుర్తించడానికి కలిపే పదార్థం?
ఎ) మిథైల్ లెడ్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథైల్ మెర్కప్టాన్ డి) క్లోరాల్ హైడ్రేట్
49. కింది వాటిలో అత్యధిక కఠినమైన లోహం?
ఎ) టంగ్‌స్టన్ బి) వెండి సి) ఇత్తడి డి) ఉక్కు

సమాధానాలు

1) సి	8) బి	15) సి	24) బి	33) డి	42) సి
2) బి	9) ఎ	16) ఎ	25) డి	34) డి	43) డి
3) డి	10) బి	17) బి	26) డి	35) డి	44) ఎ
4) సి	11) సి	18) సి	27) సి	36) బి	45) బి
5) డి	12) డి	19) డి	28) సి	37) సి	46) ఎ
6) బి	13) ఎ	20) సి	29) ఎ	38) ఎ	47) బి
7) బి	14) ఎ	21) ఎ	30) బి	39) ఎ	48) సి
		22) సి	31) ఎ	40) బి	49) ఎ
		23) సి	32) సి	41) బి	

ఉద్యోగాలు

టీఎంఆర్‌బీ

తమిళనాడు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్- తాత్కాలిక ప్రాతిపదికన కింది విభాగాల్లో **అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 106
విభాగం: హోమియోపతి **ఖాళీలు:** 4
అర్హత: ఆగస్టు 2 నాటికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ఎఫ్.ఎఫ్/ ఎంఎఫ్/ డిఎఫ్ - హోమియోపతి) లేదా వెస్ట్ బెంగాల్‌లోని ప్రముఖ సంస్థల నుంచి డిప్లొమా లేదా హైదరాబాద్‌లోని బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారి డిప్లొమా ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్(హోమియోపతి) లేదా డిగ్రీ + డిప్లొమా లైసెన్స్ సర్టిఫికెట్ (ఆంధ్రా బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతి, హైదరాబాద్ తదితర సంస్థల నుంచి) లేదా డిప్లొమా(హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ) లేదా బీహెచ్ఎంఎస్/ ఎంబీఎస్ తదితర కోర్సులు పూర్తిచేసి ఉండాలి.
విభాగం: ఆయుర్వేద **ఖాళీలు:** 1
అర్హత: హెచ్‌పిఐఎం(ఆయుర్వేద)/జిసిఐఎం (ఆయుర్వేద) / ఎల్‌ఐఎం/ బిఐఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
విభాగం: సిద్ధ **ఖాళీలు:** 101
అర్హత: (హెచ్‌పిఐఎం/ జిసిఐఎం/ ఎండీ/ బిఐఎం/ ఎల్ఐఎం)(సిద్ధ) లేదా బిఎస్ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
వయసు: 35 ఏళ్లలోపుండాలి
ఎంపిక: అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్ ద్వారా
అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్: అక్టోబరు 8న
పరీక్ష కేంద్రం: చెన్నై **పరీక్ష ఫీజు:** రూ.750
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
ఆఫ్‌లైన్ ఫీ పేమెంట్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
వెబ్‌సైట్: www.mrb.tn.gov.in

మద్రాస్ ఫెర్టిలైజర్స్

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ & డిప్లొమా అప్రెంటీస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 89
గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ అప్రెంటీసెస్‌లు ఖాళీలు: 6
విభాగాలు - ఖాళీలు: కెమికల్ ఇంజనీరింగ్ 5, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 1 **స్టయిపెండ్:** నెలకు రూ.10,000
అర్హత: బిఇ/ బిటెక్(కెమికల్/ ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
టెక్నీషియన్(డిప్లొమా) అప్రెంటీసెస్ ఖాళీలు: 45
విభాగాలు - ఖాళీలు: కెమికల్ 13, మెకానికల్ 20, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 5, సివిల్ 2, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్ 5
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా(కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ సివిల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్& కంట్రోల్ ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి.
డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్ అప్రెంటీసెస్ ఖాళీలు: 18
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్
ట్రేడ్ అప్రెంటీస్‌లు ఖాళీలు: 20
ట్రేడ్స్ - ఖాళీలు: ఫిట్టర్ 6, టర్నర్ 1, వెల్డర్ 1, ఎలక్ట్రీషియన్ 4, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 4, రిఫ్రిజిరేటర్ & ఏసి మెకానిక్ 1, మెకానిక్ మోటార్ వెహికల్ 1, మెకానికల్ డీజిల్ 1, డ్రాఫ్ట్స్‌మన్ మెకానిక్ 1
అర్హత: సంబంధిత విభాగంలో ఐటీఐ పూర్తిచేసి ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.8630 (డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు మొదటి ఏడాది రూ.7,666) **ట్రైనింగ్:** ఏడాది
అభ్యర్థులు తప్పనిసరిగా www.mhrdnats.gov.in వెబ్‌సైట్లో రిజిస్టరై ఉండాలి. డిగ్రీ/ డిప్లొమా పూర్తిచేసి మూడేళ్లు నిండకూడదు
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 9
దరఖాస్తు హార్డు కాపీ పంపాల్సిన చిరునామా: The General Manager - P&A, Madras Fertilizers Limited, Post Bag No - 2, Manali, Chennai- 600068
వెబ్‌సైట్: www.madrasfert.nic.in

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: వీఎల్ఎస్ఐ& ఎంబెడెడ్ హార్డ్‌వేర్ డిజైన్, ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్
కోర్సు వ్యవధి: 24 వారాలు
అర్హత: బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ
కోర్సు ప్రారంభం: ఆగస్టు 21
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఎన్ఎల్ఎస్ఐయు

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ దూరవిద్యా విభాగం- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్), ఏడాది పీజీ డిప్లొమా(హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటలెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా / కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా & సైబర్ ఫోరెన్సిక్స్)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nis.ac.in

ఎంపీడీవో సుడిగాలి పర్యటన

బుచ్చిరెడ్డిపాళెంరూరల్ : ఎంపీడీవో సుజాత గురువారం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని పలు పాఠశాలలు, మరుగుదొడ్లు, పెన్షన్ల పంపిణీ, పారిశుధ్యం తదితర వాటిని పరిశీలించారు. మండలంలోని కట్టుబడిపాళెం పంచాయతీలోని రామచంద్రాపురం, ఇందిరమ్మకాలనీలో మరగుదొడ్ల నిర్మాణాలు నాగాయగుంట, అదే పంచాయతీ పరిధిలోని అనంతనారాయణపురంలో పర్యటించారు. తాగునీటి సమస్యలతో పాటు మరుగుదొడ్ల నిర్మాణాలు, పెన్షన్లు, మధ్యాహ్న భోజన పథకం పరిశీలించారు. ఇస్కపాళెం పరిధిలోని పల్లిపాళెంలో ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమం నిర్వహించి పలువురికి చెత్త సేకరించే డస్ట్‌బిన్‌లు పంపిణీ చేశారు.

భూసార పరీక్షల ఆధారంగానే ఎరువులు వాడాలి

● జిల్లా వ్యవసాయాధికారి ఆనందకుమారి

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : రైతలుఉ భూసార పరీక్షలకనుగుణంగానే ఎరువులు వాడుకోవాలని జిల్లా సంయుక్త వ్యవసాయ సహాయ సంచాలకురాలు ఆనందకుమారి రైతులను కోరారు. మండలంలోని రేబాల, కాళయకాగొల్లు, దామరమడుగు గ్రామాల్లో గురువారం జిల్లా వ్యవసాయాధికారి ఆనంద కుమారితోపాటు వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం వరి పొలాలను పరిశీలించారు. ఈసందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో వాడే మోతాదులో 70 శాతం ఎరువులు ఎడగారులో వాడాలని, అలా కాకుండా అధిక మోతాదులో నత్రజని ఎరువులు వాడడం వల్ల పైరుకు చీడపీడల అనుకూలంగా మారే అవకాశం ఉందని ఆమె వివరించారు. నత్రజని ఎరువులతోపాటు తప్పనిసరిగా పొటాష్ ఎరువును వాడాలని తెలిపారు. నత్రజని మోతాదుకు మించి వాడిన పైర్లు కొద్దిపాటి గాలి వర్షాలకు నేలకు వాలిపోవడాన్ని గుర్తించినట్లు తెలిపారు. అదేవిధంగా పైరుకు ఏఏ సమయాల్లో ఎంత మోతాదులో ఎలాంటి ఎరువులు వాడాలన్న విషయంపై రైతులకు పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త సీపీడీ రాజన్ పలు సూచనలిచ్చారు. అదేవిధంగా పైరులో అధిక దిగుబడి పొందేందుకు రైతులు చేయాల్సిన సేద్యపు విధానాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు పుల్లంరాజు, పీఎస్ హారతి, కుప్పయ్య, కన్నయ్య, శ్రీనివాసరాజు, నీరజ అనూష, రైతులు పాల్గొన్నారు.


వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు, రైతులు

కోవూరు ఏవోకు ఏడీగా పదోన్నతి

కోవూరు: కోవూరు మండల వ్యవసాయాధికారిణిగా పనిచేస్తున్న అనితకు పదోన్నతిపై ఏడీగా నెల్లూరు జేడీఏ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు సేవ చేయడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. ఆమె పదోన్నతి పట్ల పలువురు అధికారులు, కార్యాలయ సిబ్బంది, రైతులు హర్షం వ్యక్తం చేశారు.

రైలు ఢీకొని ఒకరికి తీవ్రగాయాలు

కోవూరు: రైలు పట్టాలు దాటుతున్న వ్యక్తిని గురువారం ఉదయం రైలు వేగంగా ఢీకొనడంతో అతడి రెండు కాళ్లు పోయాయి. వివరాల్లోకి వెళ్తే.... గుంటూరు జిల్లా తెనాలి ప్రాంతానికి చెందిన టి.శ్రీనివాసులు గత రెండు రోజులుగా ఉపాధి కోసం కోవూరు పరిసర ప్రాంతాల్లో ఉండేవాడు. కావలి నుంచి నెల్లూరు వైపు వెళ్తున్న 177/38 కి.మీ వద్ద గూడ్సు రైలు కింద శ్రీనివాసులు పడ్డారు. ఈ ప్రమాదంలో రెండు కాళ్లు విరిగిపోయాయి. గుర్తించిన స్థానికులు 108 సమాచారం ఇవ్వడంతో చికిత్స నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బిట్రగుంట రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


గాయపడ్డ శ్రీనివాసులు

12 మంది క్రికెట్ పంటర్ల అరెస్ట్

కోవూరు: స్థానిక గాంధీ పార్కు సమీపంలోని మొబైల్ సర్వీస్‌సెంటర్‌లో 12 మంది క్రికెట్ పంటర్లను అరెస్టు చేసి గురువారం కోర్టులో హాజరుపరచినట్లు ఎస్ఐ వెంకటరావు తెలిపారు. కోవూరు, విడవలూరు, అల్లూరు గ్రామాలకు చెందిన యువకులను మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పెట్టామన్నారు. ఆయన మాట్లాడుతూ చెడు వ్యసనాలకు యువత బానిస కాకుండా ఉపాధి రంగాలపై దృష్టి సారించాలన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి క్రికెట్ బెట్టింగులకు పాల్పడటం మంచిపద్ధతి కాదన్నారు.

తల్లి పాలే చిన్నారులకు శ్రేయస్కరం

విడవలూరు: తల్లి పాలే చిన్నారులకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రమణమ్మ, జయన్‌కుమారి తెలిపారు. మండల పరిధిలోని పార్లపల్లి, రామచంద్రాపురంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. సూపర్‌వైజర్లు మాట్లాడుతూ తల్లిపాల ఉపయోగాలను తల్లులకు వివరించారు. బిడ్డ తల్లులు పోషకాలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలన్నారు. చిన్నారులకు డబ్బాపాలు పట్టడం మంచిది కాదన్నారు. ఆనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఆదిశేషమ్మ, లక్ష్మీ, సుప్రజ, సువార్తమ్మ, ధనమ్మ, మాధవి, మంగమ్మ, ప్రసన్న, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

● ఇంటర్వ్యూ



ఈ-పాస్ విధానంలో పొరపాట్లు

సర్దుకుంటున్నాం

మారుతిదేవి, వ్యవసాయశాఖ ఉప సంచాలకులు

? ఇందుకూరుపేట డివిజన్‌లో ఈ-పాస్ విధానం వల్లే ఎరువులు పంపిణీ అంటున్నారు. కాని యంత్రాలు పని చేయక అవస్థలు పడుతున్నారు... అవునా...

!. ఈ సమస్య మా దృష్టికి వచ్చింది. ప్రాథమికంగా కొన్ని పొరపాట్లు, డీలర్లకు పిన్ నెంబర్లు రాక కొంత జాప్యం జరుగుతోంది. ఈ విషయాలను కమిషనరేట్‌కు ఫిర్యాదు చేశాం.

? సబ్సిడీలపై రైతులకు పూర్తి సమాచారం అందటం లేదని ఫిర్యాదులు ఉన్నాయి...

! . అదేం లేదు. ప్రతి మంగళ, బుధవారాల్లో ఏదో ఒక గ్రామంలో రైతు సదస్సులు నిర్వహిస్తున్నాం. సమగ్ర సమాచారంతో పాటు సబ్సిడీ వివరాలు కూడా తెలియజేస్తూనే ఉన్నాం.

- ఇందుకూరుపేట

పల్లెపాడులో తట్టు, రూబెల్లాపై అవగాహన ర్యాలీ


ఇందుకూరుపేటలో విద్యార్థుల ర్యాలీ


కోవూరులో వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

ఇందుకూరుపేట: తట్టు, రూబెల్లా వ్యాధులపై అవగాహన కల్పిస్తూ మండలంలోని పల్లెపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ఆ పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో తట్టు, రూబెల్లా వ్యాక్సిన్‌ను వేస్తున్నందు వల్ల గ్రామంలో అవగాహన లేకుండా చాలా మంది వీటికి దూరంగా ఉంటున్నారని, వీటిపై అవగాహన కల్పించే విధంగా దళిత వాడల్లో ఈ ర్యాలీని నిర్వహించారు. విద్యార్థులు సమూహంగా ఏర్పడి ఉపాధ్యాయుల నేతృత్వంలో ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ గ్రామంలో మన ఆరోగ్యం... మన చేతుల్లో అంటూ ప్రచారం నిర్వహించారు. హెచ్ఎం శ్రీనివాసులురెడ్డి, ఉపాధ్యాయురాలు మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

కోవూరు: చిన్నారులందరికీ తప్పనిసరిగా ఎమ్మార్ వ్యాక్సిన్ వేయించి వ్యాధి రహిత సమాజం కోసం కృషి చేయాలని వశిష్ఠ ఈ టెక్నో పాఠశాల కరస్పాడెంట్ కె.రాధికారెడ్డి కోరారు. పాఠశాల ఆవరణలో 950 మంది చిన్నారులకు ఎమ్మార్ వ్యాక్సిన్ వేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది చంద్రకిరణ్, ప్రైమరీ ప్రిన్సిపల్ వందన తదితరులు పాల్గొన్నారు.


బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : ఎమ్మార్ వ్యాక్సిన్‌తో అమ్మోరు(తట్టు) శుక్లాలు(రుబెల్లా) వ్యాధులు దూరమవుతాయని జొన్నవాడ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎస్‌కే ఖాదర్‌బాషా పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఇస్కపాళెం పరిధిలోని గ్లోబల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మీజిల్స్, రుబెల్లా టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నిర్వహిస్తున్న ఎమ్మార్ వ్యాక్సిన్‌ను ముఖ్యంగా తల్లిదండ్రులు అవగాహన తో పిల్లలకు తట్టు, శుక్లాలు వ్యాధులకు గురవకుండా ఈ వ్యాక్సిన్‌ను వేయించుకోవాలని ఆయన వివరించారు. స్కూల్ కరస్పాండెంట్ ఎస్‌కే. గౌసియా మగ్దుం, ఇతర కార్యాలయ సిబ్బంది వైద్యాధికారులతోపాటు ఏఎన్ఎంలు, వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో ఎమ్మార్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ ఖాదర్ బాషా హర్షం వ్యక్తం చేశారు.

వవ్వేరులో మరుగుదొడ్ల పరిశీలన


పింఛను పంపిణీ చేస్తున్న ఎంపీడీవో సుజాత

బుచ్చిరెడ్డిపాళెం: బుచ్చిరెడ్డిపాళెం మండలం వవ్వేరు పంచాయతీ పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో ఇందిరమ్మ కాలనీలో నిర్మించిన మరుగుదొడ్లను గురువారం ఎంపీడీవో సుజాత పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణంలో ప్రతిఒక్కరూ నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కోరారు. అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం ఆమె గ్రామంలో జరుగుతున్న పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులకు పింఛను నగదు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి


మృతి చెందిన చుక్కల దుప్పి

బుచ్చిరెడ్డిపాళెంరూరల్: మండలంలోని పాత మినగల్లు గ్రామంలోని శ్మశాన వాటిక సమీపంలోగల ఓ సవకతోటలోకి వచ్చిన ఓ చుక్కల దుప్పిపై కుక్కలు దాడి చేసి గాయపరచడంతో దుప్పి మృతి చెందింది. గురువారం ఉదయం ఆ ప్రాంతంలోని రైతులు గుర్తించి స్థానిక వీఆర్వో సుధాకర్, అటవీశాఖ అధికారులకు సమాచారం అందజేశారు, దీంతో అటవీశాఖ డీఆర్వో ఎస్‌కే.ఖాజా, ఎఫ్‌డీవో బాబు వెటర్నరీ అధికారులు ఏడీ మురళీకృష్ణ, జీవీవో సూర్యప్రకాష్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పంచనామా అనంతరం పోస్టుమార్టం చేసి దహనక్రియలు జరిపించారు. ఈ ప్రాంతంలో తరచూ దుప్పిలు కుక్కల దాడిలో మృతి చెందతున్నాయన్నారు. వన్యప్రాణుల సంరక్షణపై అటవీశాఖ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని స్థానికులు పేర్కొంటున్నారు.

ముగ్గురికి తీవ్ర గాయాలు

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: మండలంలోని రేబాల పరిధిలోని లక్ష్మీపురం సమీపంలో ఎదురెదురుగా వస్తున్న కారు, బైక్ ఢీకొని ముగ్గురు తీవ్ర గాయాలపాలైయ్యారు. ఈ సంఘటన గురువారం రాత్రి నెల్లూరు, ముంబాయి హైవేపై చోటుచేసుకుంది. సంగం మండలం జెండా దిబ్బకు చెందిన రియాజ్, ఖాజావళి, షమీర్ బుచ్చి నుంచి నెల్లూరుకు వెళ్తుండగా లక్ష్మీపురం సమీపంలోకి వచ్చే సరికి ఎదురుగా వస్తున్న కారు, బైక్‌ను ఢీకొంది. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నెల్లూరుకు తరలించారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది.

గర్భిణులకు సీమంతం

ఇందుకూరుపేట: మండలంలోని నరసాపురంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. అలాగే బాలింతలకు కూడా ప్రత్యేక తరగతులను నిర్వహించారు. స్త్రీసంక్షేమ శాఖ అధికారిణి సునీలత మాట్లాడుతూ తల్లిపాలతోనే మంచి ఆరోగ్యంతోపాటు ఆనందమైన జీవితాన్ని పసిబిడ్డలకు పంచవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, స్త్రీసంక్షేమ శాఖ సిబ్బంది వరలక్ష్మి, పెరోలిన్, నవనీతమ్మ, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

మేకపాటి పరామర్శ

ఉదయగిరి: ఉదయగిరి మాజీ సర్పంచ్ గాజుల జాఫర్‌సా సతీమణి మృతిచెందారు. ఆమె మృతపట్ల మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి గురువారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.



పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే మేకపాటి

గ్యాస్ రాయితీని తగ్గించాలి



సిలిండర్‌తో నిరసన తెలుపుతున్న నాయకులు

వింజమూరు: ఎంతోకాలంగా సమాజంలో మహిళలు కట్టెల పొయ్యితో ఊరేగలేక పొగకు కళ్ల నుంచి నీరు కారుతుండగా తన పనులు చేయాల్సి వచ్చేది. కాలక్రమంలో చెల్లెమ్మలు పొగతో కన్నీళ్ల పెట్టకూడదని నాటి ప్రభుత్వం పొగలేని పొయ్యిలు మంజూరు చేశారు. ఆ తరువాత దీపం పథకాన్ని ప్రవేశపెట్టి మహిళలకు గ్యాస్ పొయ్యిలు అందచేశారు. దీంతో చెల్లెమ్మల ముఖాలు విరబూశాయి. ఇలా ఆ చిరునవ్వును నేడున్న ప్రభుత్వాలు ఓర్చుకోలేక గ్యాస్ సిలిండర్లకు ఇస్తున్న రాయితీని రద్దు చేసి తిరిగి కన్నీళ్లు పెట్టిస్తున్నాయని స్థానిక కాంగ్రెస్ నాయకులు సిలిండర్ నెత్తిన పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. కావున ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రాయితీని యథాప్రకారం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.రాజగోపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లుయాదవ్, జీవీ రామకృష్ణారెడ్డి, రామిరెడ్డి తదితరులున్నారు.

కొలతల ప్రకారమే
పనులు చేయాలి



కూలీలతో మాట్లాడుతున్న ఎమ్పీడీవో

సీతారామపురం: ఉపాధి హామీ కూలీలు కొలతల ప్రకారమే పని చేసినప్పుడే సంపూర్ణ కూలి గిట్టుబాటు అవుతుందని ఎంపీడీవో కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. ఆయన గురువారం పొలంగారిపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనుల కింద నిర్వహిస్తున్న చెక్‌డ్యాం పూడికతీత పనులను పరిశీలించారు. మస్టర్లను తనిఖీ చేసి కూలీల హాజరు శాతాన్ని లెక్కించి వారికి తగు సూచనలు, సలహాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఈసీ సురేస్, ఎఫ్ఏ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు వెలుగులేవి..?



పల్లెల్లో కానరాని తెలుగు వెలుగు బస్సు

- బస్సుల కోసం ప్రయాణికులు, విద్యార్థుల పాట్లు
- పెరుగుతున్న ప్రైవేటు వాహనాల జోరు

ఉదయగిరి రూరల్: నియోజకవర్గంలోని మారుమూల పల్లెలకు సైతం రహదారులున్నా ఆర్టీసీకి సంబంధించిన తెలుగు వెలుగు బస్సులు అంతంతమాత్రంగానే తిరుగుతున్నాయి. రోడ్డున్న ప్రతి పల్లెకు బస్సు నడపుతామన్న అధికారుల మాటలు నీటి మూటలుగానే వ రాం తున్నాయి. ఉదయగిరి ఆర్టీసీ డిపో పరిధిలోని పలు గ్రామాలకు తిరుగుతున్న బస్సులను అధికారులు నష్టాల పేరుతో తీసేయడంతో అటు ప్రయాణికులు, ఇటు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులకు బస్సు పాసులున్నా బస్సులు లేకపోవడంతో వారి అవస్థలు వర్ణనాతీతంగా మారుతున్నాయి. దీంతో ఆయా మార్గాల్లో ప్రైవేటు వాహనాల జోరు అధికమైంది. ఉదయగిరి మండల పరిధిలోని అప్పసముద్రం, దుంపవారిపల్లి, సర్వరాబాదు, గడ్డంవారిపల్లి, వరికుంటపాడు మండలం యర్రంరెడ్డిపల్లి, దర్శవరం, కృష్ణంరాజుపల్లి, సీతారామపురం మండలం నెమళ్ళదిన్నె, గంగవరం, బాలాయపల్లి, దేవమ్మచెరువు, వేంపల్లి తోక, వింజమూరు మండలం ఊటుకూరు, నల్లగొండ్ల తదితర గ్రామాలకు బస్సులు లేకపోవడంతో ప్రజలు బాధలు వర్ణనాతీతంగా మారాయి. అరకొరగా ఉన్న బస్సులు సైతం వేళలు పాటించకపోవడంతో విద్యార్థులు సమయానికి పాఠశాలలు, కళాశాలలకు చేరుకోలేకున్నారు. ఆయా గ్రామాలకు బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు, విద్యార్థులను ఆటోలు, ఇతరత్రా వాహనాల్లో కిక్కిరిసిన ప్రయాణం చేసి ప్రమాదాలకు గురవుతున్నారు. మరోవైపు ప్రైవేటు వాహన యజమానులు ఇదే అదునుగా భావించి అధిక మొత్తంలో చార్జీలు వసూలు చేస్తూ ప్రయాణికులను దోచుకొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఉదయం, సాయంత్రం సమయాల్లో గ్రామాలకు బస్సులు నడపాలని పలువురు కోరుతున్నారు.

ఆటోలే దిక్కు



గతంలో మా గ్రామానికి బస్సు ఉండేది. అది రద్దు చేయడంతో ఆటోలే దిక్కయ్యాయి. ఆ ఆటోల్లో సైతం కిక్కిరిసిన ప్రయాణం చేస్తుండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయాందోళన చెందుతున్నాం.

బక్కా తిరుపాలు, దుంపవారిపల్లి

పాసులున్నా వృథానే



ఆర్టీసీ వారు విద్యార్థులకు బస్సు పాసులు మంజూరు చేసినా వృథాగానే ఉన్నాయి. కళాశాలలు, పాఠశాలలకు తగిన సమయంలో బస్సులు లేకపోవడంతో ప్రైవేటు వాహనాలే దిక్కుగా మారాయి.

షేక్ ఫారుఖ్, విద్యార్థి, గండిపాళెం

ఎస్సీ వర్గీకరణకు నిరంతర పోరాటం



దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఉదయగిరి: ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ నాయకులు బాలగురవయ్య అన్నారు. స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట రెండోరోజు గురువారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగలు శాంతియుతంగా చేస్తున్న ఉద్యమాలను కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు అణగదొక్కుతున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా మంత్రి మండలిలో ఏకగ్రీవ తీర్మానం చేసి అఖిలపక్షానికి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు షేక్ షంషీర్, ఎమ్మార్పీఎస్ నాయకులు నప్పెర్ల మరియదాసు, బకీరు రమణయ్య, బకీరు పెంచలయ్య, హజరత్తయ్య, మనీష్, రాజా, సురేంద్రవర్మ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు గుణపాఠం తప్పదు

వింజమూరు: ఎస్సీ వర్గీకరణను పార్లమెంట్ సమావేశాల్లో చట్టబద్ధత చేయించకుంటే చంద్రబాబు తగిన గుణపాఠం తప్పదని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. వర్గీకరణ సాధనకు చేస్తున్న దీక్ష గురువారం 15వ రోజుకు చేరుకొంది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన అంశాలను పక్కనపెట్టి మాదిగలను మోసం చేస్తున్న చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీ.మురళి, జీ.రమణయ్య, హజరత్తయ్య, కొండయ్య, ఆదెయ్య, అబ్రహం తదితరులున్నారు.

తల్లిపాలు బిడ్డకు ఎంతోశ్రేష్ఠం

దుత్తలూరు: తల్లిపాలు బిడ్డకు ఎంతోశ్రేష్ఠమని అంగన్‌వాడీ కార్యకర్తలు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని నందిపాడు మెయిన్, రెడ్డదిన్నె ఎస్సీ కాలనీ, శ్రీరాంనగర్, బొటికర్లపాడు, నందిపాడుసెంటర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన అరగంటలోపు బిడ్డకు ముర్రుపాలు తాపిస్తే వ్యాధినిరోధకశక్తి పెరుగుతుందన్నారు. డబ్బా పాలతో బిడ్డకు అనేక రకాల వ్యాధులు సక్రమిస్తాయన్నారు. అనంతరం గర్భవతులు, బాలింతలకు తగు సూచనలు అందచేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కె ప్రభావతికుమారి, కె.జయమ్మ, జీ.ప్రమీల, పి.అన్నపూర్ణ, సుభాషిణి, ఆయాలు తల్లులు, గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్

సీతారామపురం: స్థానిక బెస్తకాలనీ, కోటవీధి, కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్, కురవవీధి, తురకపాళెం, ఉర్దూ పాఠశాలల్లోని 475 మంది విద్యార్థిని, విద్యార్థులకు గురువారం ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. తట్టు, రూబెల్లా వ్యాధుల నుంచి బయటపడడానికి ఈ వ్యాక్సిన్ వేస్తున్నట్లు ప్రత్యేకాధికారి డాక్టర్ వీరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈవో ఖాజామస్తాన్, హెచ్‌వీ కృష్ణమ్మ, రమణమ్మ, ఏఎన్‌ఎంలు, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు లింకేజీపై సమావేశం



సమీక్ష నిర్వహిస్తున్న డీపీఎం సుధాకర్

వింజమూరు: స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం బ్యాంకు లింకేజీపై సమీక్షా సమావేశం నిర్వహించారు. బ్యాంకు లింకేజీ డీపీఎం సుధాకర్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమీక్షలో ఆరు మండలాలకు సంబంధించి బ్యాంకు రుణాలు, వసూళ్లు, బకాయిలు, స్త్రీనిధి వసూళ్లు, సంస్థాగత నిర్మాణం, ఓడీలపై మండలాల వారీగా సమీక్షించారు. అలాగే అవెన్యూ ప్లాంటేషన్, హార్టికల్చర్ పథకాలపై వివరాలను అడిగి తెలుసుకొన్నారు. ఈ సమీక్షలో స్థానిక ఏపీఎం శ్రీనివాసులు, ఏసీ రత్నమ్మ, ఐబీ ఏపీఎం రమేష్, వింజమూరు, ఉదయగిరి, సీతారామపురం, దుత్తలూరు, వరికుంటపాడు, మర్రిపాడు మండలాల ఏపీఎంలు, సీసీలు హాజరయ్యారు.

పక్కాగృహాలకు లబ్ధిదారుల ఎంపిక

సీతారామపురం: మండల పరిధిలోని బాలాయపల్లి, చిన్నాగంపల్లి, దేవిశెట్టిపల్లి పంచాయతీల్లో గురువారం పక్కాగృహాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామసభలు నిర్వహించారు. ఎన్టీఆర్, ప్రధానమంత్రి అవాస్ యోజన పథకం కింద ఇళ్ల నిర్మాణానికి దరఖాస్తు చేసుకొన్న వారితో అధికారులు సమీక్ష జరిపారు. ప్రభుత్వం నిర్దేశించిన 13 అంశాల్లో లబ్ధిదారులు ఎవరైనా ఉన్నారనే దానిపై ఆరా తీసి గ్రామసభలో వారి పేర్లను చదివి వినిపించారు. ఏమైనా అభ్యంతరాలుంటే తెలపాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ముర్రుపాలతో
బిడ్డకు ఆరోగ్యం



అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్

సీతారామపురం: అప్పుడే బిడ్డకు తల్లి ముర్రుపాలు తాపిస్తే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి పేర్కొన్నారు. ఆమె గురువారం స్థానిక కోటవీధి అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. గర్భవతిగా ఉన్నప్పుడు తల్లి విలువైన పోషకాహారం తీసుకొని ముర్రుపాలు పిల్లలకు ఇచ్చినప్పుడే వారిలో పాల ఉత్పత్తి పెరుగుతుందన్నారు. కంగారు పద్ధతి ద్వారా పోషించుకున్నట్లయితే ఆ బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఎదుగుతుందన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించి గర్భవతులకు సీమంతాలు జరిపి తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు భవానీ, జానీ, కరీమున్నీసా తదితరులున్నారు.

● ఇంటర్వ్యూ



మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయండి

శ్రీహరి, ఏపీడీ, ఉదయగిరి

?: మరుగుదొడ్ల నిర్మాణాలు ఎప్పటిలోపు పూర్తి చేయాలి

!: ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలి

?: క్లస్టర్ పరిధిలో కొత్త మరుగుదొడ్లు మంజూరుకు అవకాశముందా.

!: ఎన్ఆర్ఈజీఎస్ కింద కొత్త మరుగుదొడ్లు మంజూరు నిలిపివేశారు. స్వచ్ఛభారత్ కింద మంజూరయ్యే అవకాశముంది.

?: ఎన్ని మరుగుదొడ్లు పూర్తి చేయాల్సి ఉంది.

!: ఉదయగిరి 1000, వరికుంటపాడు 259, సీతారామపురం 386, వింజమూరు 389 పూర్తి చేయాల్సి ఉంది.

?: బిల్లుల చెల్లింపులో జాప్యం ఉందా.

!: బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరగదు. మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే మస్టర్ పేమెంట్ వెంటనే చెల్లించడం జరుగుతుంది.

ఉదయగిరి

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 6



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.



మిథునరాశి:(మే21-జూన్21): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

డెంగ్యూ, మలేరియా వ్యాధులపై సర్వే

● దోమల నివారణపై వైద్యశాఖ అవగాహన ● ఇంటింటికి వెళ్లి ప్రచారం ● నీటి నిల్వలు ఉంచుకోవద్దంటూ సూచన

నెల్లూరు (వైద్యం): జిల్లాలో డెంగ్యూ, మలేరియా లాంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్నాయి. ఈ వ్యాధులను అరి కట్టేలా ప్రభుత్వం ప్రత్యేక మార్గదర్శకాలను జారీ చేసింది. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ఆయా వ్యాధులు తమ ప్రతాపాన్ని చూపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ జిల్లా వ్యాప్తంగా డెం గ్యూ, మలేరియా వ్యాధుల పరిస్థితిపై అంచనా వేసేలా కసరత్తు చేస్తోంది. ఇందు కోసం ప్రత్యేక సర్వే చేపట్టింది.

● వైద్య, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో

జిల్లాలోని సీతారామపురం, దుత్తలూరు, ఉదయగిరి, రాపూరు, మర్రిపాడు తదితర మండలాల్లో మలేరియా వ్యాధి విజృంభిస్తున్నది. జిల్లా వ్యాప్తంగా డెంగ్యూ కేసులు నమోదవుతున్నారు. మొదటగా నెల్లూరుపాటు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో డెంగ్యూ, మలేరియాపై ప్రత్యేక సర్వే చేపడుతున్నారు. వైద్య ఆరోగ్య శాఖతోపాటు నెల్లూరు కార్పొరేషన్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో ఇంటింటా సర్వే జరుగుతోంది. ముందుగా నెల్లూరులో ఈ సర్వేను గురువారం ప్రారంభించారు. 13 బృందాలు ఈ సర్వేలో పాల్గొన్నాయి. ఒక్కో బృందంలో పదిమంది చొప్పున, ఇంటింటికి వెళ్లి ఆయా గృహాల్లో ఎవరైనా జ్వరాలతో బాధ పడుతున్నారా..? అని పరిశీలిస్తున్నారు. ఈ సిబ్బంది పనితీరును ఓ సూపర్‌వైజర్ కూడా పర్యవేక్షిస్తున్నారు. ఎవరైనా వ్యాధిగ్రస్థులు ఉంటే వారిని గుర్తించి వారికి మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేస్తున్నారు. నిరుపేదలైతే వారిని ప్రభుత్వ వైద్యశాలకు సిఫార్సు చేస్తున్నారు. రక్త నమూనాలను కూడా సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తారు. నర్సింగ్ విద్యార్థులు కూడా వీరి సాయంగా ఉంటారు.

ప్రత్యేక బృందాల ద్వారా సర్వే



డెంగ్యూ, మలేరియాపై ప్రత్యేక బృందాలు సర్వే నిర్వహిస్తున్నాయి. దోమల నిల్వలను పరిశీలించి, నివారణ మందులను పిచికారీ చేస్తున్నాం. ఇందుకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరం ఉంది.

- డాక్టర్ వేణుగోపాల్, డెంగ్యూ, మలేరియా వ్యాధుల నివారణ అధికారి



ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతున్న నర్సింగ్ విద్యార్థులు

● లార్వా దశలోనే దోమల నివారణ

ఇంటింటి సర్వేలో నీటి నిల్వలను పరిశీలిస్తున్నారు. మూడు రోజులకు పైగా నీటి నిల్వలు ఉంటే అందులో లార్వా చేరికపై పరిశీలన చేస్తున్నారు. ఎలాంటి పరిస్థితిలో నీటి నిల్వలు ఉంచుకోవద్దని మూడు రోజులు మించితే ఆ నీటిని పారబోయాలని సూచిస్తున్నారు.లేదంటే డెంగ్యూ, మలేరియా దోమ వల్ల ప్రాణాంతక వ్యాధులు తప్పవని హెచ్చరిస్తున్నారు.

డెంగ్యూ వ్యాధికి కారణమైన టైగర్ దో మ పగటి పూటే కుడుతుందని, ఇది మంచినీటిలో పెరుగుతుందని తెలియజేస్తున్నారు.టెంకాయ చిప్పలు, టై ర్లు, రుబ్బు రోళ్లు, కుండ పెంకులు, నివాస గృహాల్లో వా టర్ కూలర్లు, పూల కుండీలు తదితర ప్రాంతాల్లో నీటి ని ల్వ లేకుండా చూసుకోవాలని చెబుతున్నారు. కరపత్రాలు కూడా పంపిణీ చేస్తున్నారు.

రెండో విడత అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోండి

నెల్లూరు (క్యాంపస్): జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీకోసం రెండఒ విడత అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహిస్తున్నామని ఐటీఐ కన్వీనర్ రజియా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. విద్యార్థులు రూ.10లు చెల్లించి అన్ని ఐటీఐల్లో దరఖాస్తు పొందవచ్చన్నారు. పూర్తి చేసిన దరఖాస్తును ఈ 15వ తేదీ సాయంత్రం 5గంటల లోపు ఆయా ఐటీఐల్లో అందచేయాలన్నారు. ప్రభుత్వ ఐటీఐలో ఈ నెల 17, 18వ తేదీలలో కౌన్సెలింగ్ జరుగుతుందన్నారు. గతంలో సీట్లు పొందని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పూర్తి వివరాలకు ఐటీఐ ప్రిన్సిపాళ్లను సంప్రదించాల్సిందిగా ఆమె తెలిపారు.

వెంకయ్య సత్కారానికి తరలిరండి : సోమిరెడ్డి

నెల్లూరు (వెంకటేశ్వరపురం): ఎన్‌డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి, సింహపురి ముద్దుబిడ్డ ఎం. వెంకయ్యనాయుడుకు ఈనెల 7న ఆత్మీయ సత్కారం చేయనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా వాసులంతా తరలిరావాలని కోరారు. నెల్లూరు వీఆర్‌సీ మైదానంలో ఈ సభ జరుగుతుందన్నారు. సుమారు 40ఏళ్లుగా దేశ ప్రజల కోసం చేస్తున్న సేవకు గుర్తింపుగా ఆయన ఉపరాష్ట్రపతి పదవి దక్కబోతుందన్నారు. ఈ గౌరవం ప్రతి తెలుగుబిడ్డకు దక్కిందిగా భావించి సంబరాలు చేసుకోవాలని మంత్రి కోరారు. వెంకయ్యనాయుడును నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

లక్ష్యాల నిర్ణయం వాస్తవికతకు దగ్గరగా ఉండాలి

నెల్లూరు(కలెక్టరేట్) : లక్ష్యాల నిర్ణయం వాస్తవికతకు దగ్గరగా ఉండాలని జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు అన్నారు. కలెక్టర్ బంగ్లాలో గురువారం వ్యవసాయశాఖాధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిందు సేద్యం లక్ష్యాలను వివిధ శాఖల సమన్వయంతో సాధించాలన్నారు. జలసిరి పథకం కింద ఎంపిక చేసిన రైతుల జాబితాను మైక్రో ఇరిగేషన్ శాఖకు పంపించాలన్నారు. ఎంపిక చేసిన రైతుల భూముల లో బిందు సేద్యం పరికరాలను అందచేయాలని అన్నారు. వర్షాకాలం పూర్తిగా రాకముందే పొలంలో పండతోటలు వేయడానికి శాస్త్రీయంగా సలహాలను అందచేయాలన్నారు. రైతులకు పండ్ల మొక్కలను అందచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి, బిందుసేద్యం పీడీ రమణయ్య , డ్వామా పీడీ హరిత, డీఆర్‌డీఏ పీడీ లావణ్యవేణి, ఐటీడీఏ పీడీ కమలకుమారి తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయశాఖాధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ ముత్యాలరాజు

కొత్త ఓటర్లపై నెలాఖరు వరకు విచారణ

నెల్లూరు (కలెక్టరేట్) : జూలైలో నమోదు చేసిన కొత్త ఓటర్ల వివరాలపై ఈనెల 31వ వరకు అధికారులు విచారణ చేయనున్నారు. ఈ విచారణ తరువాత అక్టోబర్‌లో తుది ఓటర్ల జాబితాకు సంబంధించి డ్రాఫ్టు, నోటిఫికేషన్ విడుదల చేస్తారు. జిల్లాలో జూలై 31వ తేదీ వరకు 44,842 మంది కొత్త ఓటర్లుగా నమోదయ్యారు. 294 మంది ఓటర్ల బదిలీలు జరిగాయి. 9,687 మందిని జాబితా నుంచి తొలగించారు. 7,696 మంది ఓటర్ల సవరణలు జరిగాయి. జూలై 31వరకు జిల్లాలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం కింద ఓటర్ల నమోదు చేపట్టారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి యువతను ఓటరుగా నమోదు చేయించారు. జూలై 9, 23 తేదీలలో బూత్ స్థాయిలో నమోదు నిర్వహించారు. బీఎల్‌వోలు ఇంటింటి సర్వే సమయంలో గ్రామాల్లో మరణించిన ఓటర్లను గుర్తించి జాబితా నుంచి తొలగించారు. విద్యా సంస్థల్లో ప్రత్యేక ప్రచారం కూడా నిర్వహించారు. 2017 జనవరి 16 వరకు జిల్లాలో 20,08,600 మంది ఓటర్లు ఉన్నారు. జూలై 31 వరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో నమోదు చేసిన ఓటర్లకు సంబంధించి విచారణ పూర్తయిన తరువాత అక్టోబర్‌లో డ్రాఫ్టు నోటిఫికేషన్ ద్వారా జిల్లాలో తుది ఓటర్ల వివరాలు తెలుస్తాయి.

సాయినాథుడి గ్రామోత్సవం

విడవలూరు: మండలంలోని పార్లపల్లి గ్రామంలో భగవాన్ సాయిబాబా గ్రామోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని సాయిబాబా ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ పాలక మండలి సభ్యులు ఈ వేడుకలను నిర్వహించారు. తొలుత స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు చేశారు. అనంతరం స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిపై ఉంచి గ్రామంలో ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు.

బంగారం, వెండి ధరలు

22 క్యారెట్స్ బంగారం

గ్రాము ధర	-	2,722
సవర (8 గ్రాములు)	-	21,776
వెండి కిలో ధర	-	40,800
వెండి గ్రాము ధర	-	40.80

చికెన్ ధరలు



వెన్‌కాబ్..

బాయిలర్ రైతు ధర	79
లేయర్	75
స్కిన్ చికెన్	130
స్కిన్‌లెస్ చికెన్	153
లేయర్ మాంసం	125

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్..

బాయిలర్ లైవ్	87
లేయర్ లైవ్	72
స్కిన్ చికెన్	146
స్కిన్‌లెస్	170
లేయర్	128

నిమ్మ ధరలు (బస్తా) గూడూరు

పచ్చివి: రూ.1,200 నుంచి రూ. 2,200 వరకు

పండ్లు: రూ.800 నుంచి రూ.1,200 వరకు

జలాశయాల్లో నీటిమట్టాలు

సోమశిల


పూర్తి సామర్థ్యం:	78 టీఎంసీలు
ప్రస్తుత నీటినిల్వ:	7.001 టీఎంసీలు
ఇన్‌ఫ్లో :	------------
అవుట్‌ఫ్లో :	500 క్యూసెక్కులు
ఆవిరి :	49 క్యూసెక్కులు

సంగం ఆనకట్ట

నీటిమట్టం :	-------------
కనిగిరికాలువ :	-------------
ఎడమ కాలువ :	-------------
కనుపూరు కాలువ:	-------------
బీపీఆర్ కాలువ :	-------------
నెల్లూరుచెరువుకాలువ :	-----------

టంగ్ ట్విస్టర్స్

1.There those thousand thinkers were thinking how did the other three thieves go through.
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3.Green glass globes glow greenly.



సూక్తి

నీ సందేహం తీర్చడానికి ఎవరూ లేనప్పుడు నీ అనుభవమే నీకు మార్గదర్శి

చుక్కలు కలపండి





గోల్ఫ్ సాధించాడు

హరియాణాలోని పానిపట్‌కు సమీపంలో 'ఇస్రానా' గ్రామం ఉంటుంది. ఆ గ్రామంలో అడుగుపెడితే.. యువకులంతా కుస్తీపట్లలో మునిగిపోయి ఉంటారు. కానీ ఓ కుర్రాడు మాత్రం గోల్ఫ్ స్టిక్ పట్టుకుని పచ్చిక మైదానంలో సాధన చేస్తుంటాడు. అతడి పేరే 'శుభమ్ జగ్లాన్'. చిన్నగ్రామంలో పుట్టిన ఆ కుర్రాడు, ప్రపంచ గోల్ఫ్ వేదికలపై సత్తా చాటుతున్నాడు. గోల్ఫ్ క్రీడలో దూసుకెళ్తున్న శుభమ్ ఇప్పటికే 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.



పానిపట్‌లోని ఇస్రానాలో ఎక్కువమంది రెజ్లింగ్ సాధన చేస్తుంటారు. శుభమ్ జగ్లాన్ కుటుంబ సభ్యుల్లో కూడా రెజ్లింగ్‌లో పట్టు సాధించిన వారున్నారు. కానీ శుభమ్ మనసు మాత్రం మట్టికోర్టు దాటి.. పచ్చిక మైదానం వైపు ఆలోచించింది. గోల్ఫ్ ఆటపై మక్కువ పెంచుకున్నాడు. సరిగ్గా అదే సమయంలో కపూర్‌సింగ్ అనే ఓ ఎన్‌ఆర్‌ఐ 'ఇస్రానా'లో గోల్ఫ్ అకాడమీని ప్రారంభించాడు. ఐదేళ్ల వయసులో గోల్ఫ్‌ను సాధన చేయడం ప్రారంభించాడు శుభమ్. రోజు రోజుకూ ఆటలో రాటుదేలుతూ జాతీయ, అంతర్జాతీయ గోల్ఫ్ టోర్నీల్లో సత్తా చాటాడు. ఇప్పటి వరకు దాదాపు 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

"ఓ రోజు మా తాతయ్య మా గ్రామంలో కొత్తగా ప్రారంభించిన గోల్ఫ్ అకాడమీకి నన్ను తీసుకు వెళ్లాడు. అకాడమీ యజమాని కపూర్‌సింగ్‌తో నన్ను చేర్చుకోమని చెప్పాడు. అందరిలా నేను కూడా రెజ్లర్‌లా కాకుండా, మరేదైనా సాధించాలనే ఉద్దేశంతోనే ఆయన నన్ను గోల్ఫ్ అకాడమీలో చేర్చాడు. కానీ రెండు నెలల్లోనే ఆ అకాడమీని మూసి వేశారు. గోల్ఫ్‌లో నా ప్రతిభను గమనించిన కపూర్ సార్, ఊరి నుంచి తిరిగి వెళ్తూ మా నాన్నతో నన్ను ప్రోత్సహించమని చెప్పారు. దాంతో మా ఇంటి వెనుక ఉన్న కొద్ది స్థలాన్ని నాన్న బాగు చేసి, గోల్ఫ్ మైదానంలా తీర్చిదిద్దారు. ఓ కంప్యూటర్ కొనిచ్చి, యూట్యూబ్‌లో వీడియోలు చూస్తూ, గోల్ఫ్ ఆటను నేర్చుకోమన్నారు. వారాంతాల్లో కర్నాల్ గోల్ఫ్ కోర్సుల వద్దకు నన్ను తీసుకెళ్లేవారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన 'ఢిల్లీ గోల్ఫ్ క్లబ్'కు ఓ రోజు ప్రత్యేకించి నన్ను తీసుకు వెళ్లారు నాన్న. దాని వ్యవస్థాపకుడు అమిత్ లుత్రాను కలిసి, నా గురించి వివరించారు. నా ఆటతీరును పరిశీలించిన ఆయన నన్ను వాళ్ల క్లబ్‌లో చేర్చుకున్నారు. అదే నా జీవితంలో మలుపు తీసుకు వచ్చింది. అంతే కాదు నాన్న నన్ను ఢిల్లీలోని 'లక్ష్మణ్ పబ్లిక్ స్కూల్లో' చేర్పించాడు.నా మకాం ఢిల్లీకి మారింది. ఉదయం స్కూల్లో పాఠాలు, సాయంత్రం గోల్ఫ్ క్లబ్‌లో సాధన. కొన్ని సంవత్సరాలుగా ఇదే నా జీవితం. నేను సాధించిన విజయాలు నాన్న కష్టాన్ని మరిపించాయి. అవి నాన్నను ఎంతో సంతోషపెట్టాయి'

- శుభమ్ జగ్లాన్



నవ్వుల్ నవ్వుల్

తల్లి : రవీ! తమ్ముడు ఎందుకు ఏడుస్తున్నాడు రా?
రవి : నేనే కొట్టానమ్మా!
తల్లి : ఎందుకు రా వెధవా!
రవి : నేనేం అడిగినా వాడు జవాబు చెప్పడం లేదు అమ్మా!
తల్లి : తమ్ముడికి ఇంకా మాటలు రాలేదు కదరా!
రవి : మరి ఆ మాట చెప్పొచ్చు కదమ్మా!
తల్లి : !!!!!!!!!!!!!!!!




మీకుతెలుసా?

'బీవర్' అనే జంతువు దంతాలు ఎప్పటికీ పెరుగుతూనే ఉంటాయి.






బొమ్మ గీయండి



ఔనా!



- మనిషి తన జీవిత కాలంలో సుమారు 25 సంవత్సరాలు నిద్రకు కేటాయిస్తాడు.
- అందులో ఆరు సంవత్సరాలు కలలకే సరిపోతాయి. రోజుకు మూడు నుంచి ఏడు కలలొస్తాయట.
- నిద్ర లేచిన నిమిషం లోపే దాదాపు 90 శాతం కలలను మరిచిపోతాం.



శుభమ్ విజేతగా నిలిచిన ప్రధాన టోర్నీలు



నేల వాలిన వరి

బుచ్చిరెడ్డిపాళెం మండలంలో రెండు రోజులుగా కురిసిన వర్షాలకు పలు గ్రామాల్లో విద్యుత్ మోటార్ల కింద రైతులు సాగు చేసిన వరి పంట నేలకొరిగాయి. మరో 15 రోజుల్లో కోతలు కోయాల్సిన వరి పంట వర్షం ధాటికి పూర్తిగా దెబ్బతింది. చేతికి వచ్చిన పంట నోటికి దక్కలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పెనుబల్లి, చెల్లాయపాళెం, దామరమడుగు, రేబాల, కాగులపాడు తదితర గ్రామాల్లో సుమారు వంద ఎకరాల్లో వర్షం కారణంగా వరి పంట దెబ్బతింది.

- బుచ్చిరెడ్డిపాళెం

వెండితో వెరైటీ రాఖీలు



అమ్మకానికి సిద్ధంగా వెండి రాఖీలు

సోదరీ, సోదరుల అనురాగం- ప్రేమకు అద్దంపట్టే పండుగ రాఖీ పండుగ. ఈ పండుగ నాడు సోదరిలు తమ సోదరుల చేతికి రాఖీ కట్టి మిఠాయి తినిపిస్తారు. ప్రతిగా రాఖీ కట్టించుకున్న సోదరుడు తన సోదరికి విలువైన బహుమతులు కానుకగా ఇస్తాడు. ప్రస్తుతం రాఖీ పండుగ ట్రెండ్ మారింది. గతం లో రంగు కాగితాలు, పూసలతో, తళుకులతో రాఖీలు మార్కెట్‌లోకి వచ్చేవి. అవి 50 పైసలు నుంచి రూ.2 వేల వరకు ధరల్లో ఉన్నాయి. ఈ ఏడాది సీఎంఆర్ షాపింగ్ మాల్‌లలో వెండి రాఖీలు అమ్మకానికి ఉంచారు. వెండితో తయారు చేసిన రాఖీలకు ఆకర్షణీయ రంగుల్లో పట్టీలు అమర్చారు. వీటి ధరలు రూ.175 నుంచి రూ.350 వరకు ఉన్నాయి.

- నెల్లూరు (సాంస్కృతికం)





వరాలిచ్చే తల్లి వరలక్ష్మి అమ్మవారు

● నేడు వరలక్ష్మీ వ్రతం ● ఆలయాలు ముస్తాబు

● భగ్గుమన్న పూజా ద్రవ్యాలు

వరములీయవే.. వరలక్ష్మీ!

నెల్లూరు (సాంస్కృతికం) : వరములు ఇచ్చే తల్లి వరలక్ష్మీ దేవి. సర్వ సౌభాగ్యాలకు, పుత్ర పౌత్రాదులు పొందేందుకు మహాలక్ష్మికి ఆచరించే వ్రతమే వరలక్ష్మీ వ్రతం. అన్నీ వర్గాల వారు సామూహికంగా జరుపుకునే ఈ పండుగనే నేడు జిల్లా ప్రతీ ఇంట ప్రతీ ఆలయాల్లోనూ నిర్వహిస్తారు శ్రావణమాసంలో వరలక్ష్మీ వ్రతం విశిష్టమైన రోజు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలోని అన్ని అమ్మవారి ఆలయాలు, వైష్ణవ, శైవ ఆలయాలను అలంకరణలతో ముస్తాబు చేస్తున్నారు. అలాగే ప్రతి ఇంటిని మహిళలు శుభ్రపరుచుకొని అమ్మవారికి కావాల్సిన సామాగ్రిని సమకూర్చుకొన్నారు. శ్రావణమాసం శుక్లపక్షంలో పున్నమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మి వ్రతంగా నిర్వహించడం అనాదిగా వస్తోంది. ఇది ఒక ఆచారమే కాదు. దీని వెనుక ఎన్నో పురాణగాథలు ఉన్నాయి. స్కంద పురాణంలో ఈ వ్రతం గురించి మహాశివుడు, పార్వతి అమ్మవారికి చెప్పినట్లు ఉంది.

అష్టైశ్వర్యాలకు ప్రతీక

వరలక్ష్మి విష్ణుమూర్తి భార్య. ఆమె ధనం, భూమి, విద్య, కీర్తి, అశాంతి, తుష్టి, షష్టి, సంపదలకు ప్రతీక. భక్తితో పూజించిన వారికి వెంటనే వరాలు ఇచ్చే లక్ష్మీ కనుక వరలక్ష్మి అని పిలుస్తారు.



వ్రతం ఎలా చేయాలంటే

శ్రావణ పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం (నేడు) వేకువ జామున లేచి ఇంటిని శుభ్రపరిచి, గుమ్మాలకు పచ్చని మామిడి తోరణాలు కట్టుకోవాలి. స్నానాదులు చేసి పరిశుభ్రమైన వస్త్రాలు ధరించాలి. వ్రతం చేసే ప్రదేశంలో పిండితో నేలపై పద్మం ముగ్గు వేస్తారు. బంగారు, వెండి, లేదా రాగి ఏదేని లోహపు చెంబును పసుపు రాసి, గంధం పూసి పైన కుంకుమ బొట్లు పెడతారు. దానిని నీటితో నింపి అందులో మామిడి ఆకులు, అక్షితలు ఉంచి పైన కొబ్బరికాయ పెట్టి పద్మం వేసిన ముగ్గులో కొత్తరవిక పరచి, బియ్యం పోసి కలిశంను ఏర్పాటు చేస్తారు. కొందరు కలిశంలోని కొబ్బరికాయకు కళ్లు, ముక్కు, కళ్లను కాటుకతో దిద్ది మహాలక్ష్మీ అలంకారం చేస్తారు. దానికి బంగారు ఆభరణాలతో అలంకరిస్తారు. ముందుగా విఘ్ననాయకుడైన గణపతిని పూజించి తర్వాత వర లక్ష్మిని ఆహ్వానించి సకలోపచారాలతో పూజిస్తారు. 9 పోసలు (పోగులు) వేసి తొమ్మిది గ్రంధులతో కూడిన తోరణాన్ని అమ్మవారికి సమర్పించి, అదేవీరక్షణా దక్షిణ హస్తానికి కట్టుకుంటారు. లక్ష్మి అష్టోత్తర నామాలతో పూజించి 9 రకాల వంటకాలతో మహానైవేద్యం సమర్పిస్తారు. ముత్తైదువులకు తాంబూలం ఇచ్చి ఆశీస్సులను అందుకుంటారు. ఈ సందర్భంగా వత్రం అనంతరం చారుమతీ దేవి కథను చదువుతారు. వింటారు.


భగ్గుమన్న పూజాసామగ్రి

వరలక్ష్మి వ్రతానికి అవసరమైన అరటి పిలకలు, మామిడి ఆకులు, కొబ్బరికాయలు, పండ్లు, కూరగాయలు, పూలు, తదితర సరుకులు పండుగ సందర్భంగా ధరలు భగ్గుమన్నాయి. పండుగకు ముందున్న ధరలు కంటే 5 నుంచి 10 శాతానికి పైగా పెంచి అమ్ముతున్నారు. ధరలు పెరిగినా, పూజా సామాగ్రి కొనుగోళ్లకు వచ్చిన జనంతో బజార్లు కిటకిటలాడాయి. అలాగే వస్త్ర దుకాణాలు, బంగారు దుకాణాలు, నిత్యావసర దుకాణాలు కళకళలాడాయి.

7న కేతుగ్రస్థ చంద్ర గ్రహణం

● 8న పప్పులవీధిలో శాంతిహోమాలు

నెల్లూరు (సాంస్కృతికం) : హేవళంబి నామ సంవత్సరం శ్రావణ శుద్ధ పూర్ణిమ, సోమవారం, ఆగస్టు 7వ తేదీన కేతుగ్రస్థ చంద్ర గ్రహణం ఏర్పడుతుందని కుర్తాళ పీఠపాలిత శ్రీగురుదత్తాత్రేయ మఠం ఆస్థాన పండితుడు మాచవోలు రమేష్‌శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆ రోజు సాయంత్రం నుంచి ఆలయాలన్నీ మూసివేస్తారని పేర్కొన్నారు. చంద్రగ్రహణం రాత్రి 10.52 గంటలకు మొదలై 12.48 గంటల వరకు శ్రవణా నక్షత్రంలో కొనసాగుతుందన్నారు. కేతుగ్రస్థ చంద్ర గ్రహణం వల్ల ధనస్సు, మకరం, కుంభం, మేషం, సింహరాశుల వారులు అంటే.. మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ట, శతభిషం, పూర్వాబాద్ర, అశ్వని, భరణి, కృతిక, మఖ, పుబ్బ, ఉత్తర నక్షత్రాల వారికి గ్రహణ ప్రభావం ఉంటుందని తెలిపారు. ఈ రాశుల వారు, నక్షత్ర జాతకులు ఆగస్టు 8వ తేదీ మంగళవారం శాంతిపూజ చేయించుకోవాలని సూచించారు. అలాంటివారి సౌకర్యార్థం నెల్లూరు పప్పులవీధిలోని గురుదత్తాత్రేయ మఠంలో మంగళవారం ఉదయం 7 గంటలకు గ్రహశాంతి హోమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆగస్టు 8వ తేదీ మంగళవారం ఉదయం 7.15 గంటలకు కిలో బియ్యం, కిలో ఉలవలు, 2 విస్తరాకులు, తాంబూలం తీసుకొచ్చి సంకల్పం చేయించుకొని, హోమానంతరం కలశ తీర్థం, అగ్నిరక్ష స్వీకరించి గ్రహణ శాంతి పొందాలని కోరారు. పూర్తి వివరాలకు 9440588359, 9849048396 నంబర్లను సంప్రదించాలని కోరారు.





ఎల్‌ఈడీ స్ర్కీన్ స్విచ్ఛాన్ చేసి ప్రారంభిస్తున్న ఈవో, పక్కన యాక్ట్ సంస్థ ప్రతినిధులు

శ్రీవారి ఉత్సవాలు, తిరుమలలో నిత్యం జరిగే సేవలను భక్తులు వీక్షించడానికి వీలుగా రూ.1.7కోట్ల విలువైన భారీ ఎల్‌ఈడీ స్ర్కీన్‌ను హైదరాబాద్‌కు చెందిన యాక్ట్ (ఏసీటీ) సంస్థ టీటీడీకి విరాళమిచ్చింది. ఆలయం ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ స్ర్కీన్‌ను గురువారం రాత్రి ఈవో ఏకే సింఘాల్, జేఈవో శ్రీనివాసరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యాక్ట్ సంస్థ సీఈవో బాలసుబ్రమ్మణ్యం మల్లాడి, మేనేజర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

- తిరుమల

'కోన'లో నేడు సామూహిక వరలక్ష్మీవ్రతం

రాపూరు: పెంచలకోన క్షేత్రంలో శ్రావణమాసంలో వచ్చే రెండవ శుక్రవారం సామూహిక వరలక్ష్మీవత్రం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో శనగవరం శ్రీరామమూర్తి తెలిపారు. వత్రంలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి ప్రసాదముగా జాకెట్లు, పసుపు, కుంకుమ, గాజులు, పుష్పములు, ప్రసాదములు అందజేస్తామ న్నారు.

7న ఆలయాల మూత

చంద్రగ్రహణం సందర్భంగా పెంచలకోన క్షేత్రంలోని మూడు ఆలయాలను 7వ తేదీ సాయంత్రం 4 గంటలకు మూసివేస్తున్నట్లు ఆలయ ఈవో శనగవరం శ్రీరామమూర్తి తెలిపారు. 8వ తేదీ సంప్రోషణ అనంతరం ఆలయాలు తెరిచి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తామన్నారు.

ఆంధ్రజ్యోతి
4
ఆత్మకూరు టౌన్
శుక్రవారం, 4 ఆగస్టు 2017
ఆత్మకూరు

ప్రతి ఒక్కరూ ఓ పుస్తకాన్ని హుండీలో వేయాలి

ఏఎస్‌పేట: ప్రతి ఒక్కరూ ఓ పుస్తకాన్ని గ్రంథాలయంలోని హుండీలో ఓ పుస్తకాన్ని వేయాలని పశువైద్యాధికారి వెంకటేశ్వర్లురెడ్డి సూచించారు. గురువారం ఆయన స్థానిక గ్రంథాలయంలో లైబ్రేరియన్ నారాయణరావు ఆధ్వర్యంలో నిర్వహించిన పుస్తకహుండీ ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్నాక ఇళ్లలో వృథాగా ఉన్న పుస్తకాలను ఈ హుండీలో వేయాలని కోరారు. ఇవి చాలామందికి ఉపయోగపడతాయన్నారు. చదువుతోనే విజ్ఞానం పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం చేయాలని సూచించారు. పశువైద్యాధికారి తోపాటు పలువురు పుస్తకాలను హుండీలో వేశారు.

భవన నిర్మాణాలకు మోక్షం

● మూడు గ్రామాలకు స్థలం కేటాయింపు ● పంచాయతీ భవన నిర్మాణాలు ప్రారంభం



తలుపూరుపాడులో నిర్మాణంలో ఉన్న పంచాయతీ భవనం

నిధులు మంజూరైనా స్థలాల సమస్యతో నిర్మాణాలకు నోచుకోక కొంత కాలంగా ఆగిన పంచాయతీ భవనాల సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది. ఉపాధి హామీ నిధులతో పనులను ప్రారంభించారు. ఇవి పూర్తయితే సొంత భవనాలులేక కొన్నేళ్లుగా ఇబ్బందులు పడుతున్న పాలకులు, ప్రజల అవస్థలు తీరనున్నాయి.

- సంగం

మండలంలోని 20 పంచాయతీల్లో 30 గ్రామాలున్నాయి. 11 పంచాయతీలలోనే సొంత భవనాలు ఉన్నాయి. ఏడాది క్రితం సంగం, తరుణవాయి, తలుపూరుపాడు గ్రామాలకు ఒక్కో పంచాయతీకి రూ. 15 లక్షల చొప్పున మంజూరు చేసింది. ఆయా పంచాయతీల్లో స్థలాలు లేక భవనాలు నిర్మాణానికి నోచుకోలేదు. ఈ నేపథ్యంలో టీడీపీ ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆనం రామనారాయణరెడ్డి చొరవ తీసుకున్నారు. ఇరిగేషన్ పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాన్ని పంచాయతీ భవనాలకు కేటాయించాలని అధికారులకు సూచించారు. సంగం శివాలయానికి ఎదురుగా ఉన్న గ్రామనత్తం ఖాళీ స్థలాన్ని పంచాయతీ భవనానికి కేటాయించారు. భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. తరుణవాయి గ్రామంలో కాట్లూరి శ్రీనివాసులురెడ్డి తన సొంత స్థలం 30 అంకణాలు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఇచ్చారు. తలుపూరుపాడులో రెండు గ్రూపుల మధ్య వివాదంతో స్థల సమస్య ఏర్పడింది. వారు సమస్యను సామరస్యంగా పరిష్కరించుకొని భవన నిర్మాణానికి స్థలం ఇచ్చేందుకు అంగీకరించారు. ప్రస్తుతం మూడు పంచాయతీ భవన నిర్మాణ పనులు జోరుగా జరుగుతున్నాయి. అవి పూర్తయితే మండలంలో 14 పంచాయితీలకు సొంత భవన వసతి కలుగుతుంది. ఫలితంగా పాలకులకూ, అధికారులకూ, ప్రజలకూ అవస్థలు తీరనున్నాయి.

స్థల సమస్య తీరింది



తలుపూరుపాడుకు మొదటి విడతలో పంచాయితీ భవన నిర్మాణానికి నిధులు మంజూరైనా స్థల సమస్య కారణంగా ఆగిపోయింది. ఆ సమస్య పరిష్కారమైంది. భవన నిర్మాణం జరుగుతోంది.

- ఖాదర్‌బాషా, తలుపూరుపాడు

భవనాల నిర్మాణ ప్రారంభం



స్థల సమస్య తీరడంతో మంజూరైన నిధులతో భవన నిర్మాణ పనులు ప్రారంభించాం. భవనం లేనికారణంగా చాలా ఇబ్బంది పడ్డాం. ఉంది. భవనం పూర్తయితే ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది.

- నాజున్ని, సర్పంచ్

గ్రామనత్తంలో భవన నిర్మాణం



పంచాయతీ భవనం శిథిలావస్థలో ఉండడంతో ఇరిగేషన్ భవనంలో కార్యాలయాలన్ని ఏర్పాటు చేశాం. పాత భవనంలో స్థలం తగినంత లేకపోవడంతో స్థలం కోసం కొంత కాలం వేచి చూడాల్సి వచ్చింది. ఖాళీగా ఉన్న గ్రామనత్తం స్థలం పంచాయతీ భవనానికి కేటాయించడంతో నిర్మాణం ప్రారంభించాం.

-ఊట్ల బుజ్జమ్మ, సంగం

నిర్మాణాల వేగానికి ఆదేశాలు



స్థల సమస్య పరిష్కారంతో పంచాయతీ భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించాం. నిధులు మురిగిపోకుండా ప్రతి అవకాశాన్నీ వినియోగించుకుని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నాం. ప్రజలు కూడా సహకరించాలి. త్వరలో భవనాలను పూర్తి చేస్తాం. ప్రజలకు అందుబాటులో సేవలను తీసుకొస్తాం.

-రవికుమార్, ఈవోఆర్డీ, సంగం

జిల్లా దాహార్తి తీరుస్తున్న సోమశిల

అనంతసాగరం: సోమశిల జిల్లా ప్రజల దాహార్తి తీరుస్తున్నదని సోమశిల ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ రాపూరు సుందరరామిరెడ్డి అన్నారు. ఇప్పటికే జలాశయం నుంచి 200 క్యూసెక్కులను తాగునీటి అవసరాల కోసం విడుదల చేస్తుండగా గురువారం మరో 300 క్యూసెక్కులను పెంచామన్నారు. . ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ప్రస్తుతం జలాశయం డెడ్‌స్టోరేజ్ ఉందని, తాగునీటి అవసరాల కోసం విడుదల చేస్తున్న నీటిని సక్రమంగా వినియోగించుకునేలా దృష్టిసారించాలన్నారు. ఈ ఏడాది సోమశిల జలాశయం పరిధిలో నీరు-చెట్టు కింద ఉత్తర, దక్షణ, కావలి కాలువల అభివృద్ధి కోసం రూ.44 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఆయన వెంట టీడీపీ నాయకులు గువ్వల పెంచలయ్య, సీపీఎం నాయకులు పుల్లయ్య, తదితరులు ఉన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

ఆత్మకూరు: మున్సిపాలిటీలోని వెంకట్రావుపల్లిలో ఎస్ఐ ఖాజీబాబు పేకాటస్థావరంపై దాడులు నిర్వహించి 10 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 9,370ను, ఏడు సెల్‌ఫోన్లను స్వాధీనపరచుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచనున్నట్లు ఆయన తెలిపారు.

రోడ్డుప్రమాదంలో కానిస్టేబుళ్లకు గాయాలు

అనంతసాగరం: మండలంలోని గోవిందమ్మపల్లి వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సోమశిల పోలీసుస్టేషన్‌కు చెందిన ఇద్దరు కానిస్టేబుళ్లు గాయపడ్డారు. కానిస్టేబుళ్లు వెంకటేశ్వర్లు, గిరి గుడిగుంట నుంచి మోటారుబైక్‌లో సోమశిలకు వస్తుండగా గోవిందమ్మపల్లి వద్ద మలుపులో వారిని కారు ఢీకొంది. దీంతో వారు గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం స్థానిక వైద్యశాలకు తరలించారు.

ఉపాధి సిబ్బంది చేతివాటం

అనంతసాగరం: మండలంలోని గుడిగుంట పంచాయతీ ఎగువపల్లిలో జరుగుతున్న ఉపాధిపనుల్లో ఫీల్డ్‌అసిస్టెంట్ చేతివాటం ప్రదర్శిస్తున్నారని స్థానికులు గురువారం ఎంపీడీవో ఐజాక్‌ప్రవీణ్, ఏపీవోకు ఫిర్యాదు చేశారు. పనులు ప్రతిపాదించాలంటే ఫీల్డ్‌అసిస్టెంట్ రైతుల వద్ద నుంచి ముడుపులు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఇతని చేతివాటానికి ఉపాధి సిబ్బంది కూడా వత్తాసు పలుకుతున్నారన్నారు. ఎగువపల్లిలో జరుగుతున్న ఉపాధి పనులపై సమగ్ర విచారణ చేపడితే అవినీతి బయటపడుతుందన్నారు.

నాము తిని గేదెలు మృతి

చేజర్ల: పొలాల్లో ఉండే నాము తిని రూ.3 లక్షల విలువ చేసే ఆరు గేదెలు మృతి చెందిన సంఘటన మండలంలోని కాకివాయిలో గురువారం చోటుచేసుకుంది. వివరాల మేరకు... కర్నాటి రత్నయ్యకు చెందిన రెండు గేదెలు, తిరుపతికి చెందిన ఒక గేదె, భైరవరపు తిరుపతికి చెందిన మరో రెండు గేదెలు, బాబుకు చెందిన ఒక గేదె పొలాల్లో మేత మేస్తూ నాము తినడంతో మృత్యువాతపడ్డాయి.

సర్వర్ స్లో... వృద్ధులకు అవస్థలు

ఏఎస్‌పేట: మండలంలోని పలుచోట్ల గురువారం సర్వర్ సక్రమంగా పనిచేయక పింఛన్ల కోసం వచ్చిన వృద్ధులకు అవస్థలు తప్పలేదు. బయోమెట్రిక్ సర్వర్ స్లోగా ఉండడంతో వేలిముద్రలు సరిచూడడం ఆలస్యమైంది. దీంతో గంటల తరబడి వృద్ధులు నిరీక్షించాల్సి వచ్చింది. వేలిముద్ర సరిగా పడకపోవడంతో రెండు రోజులుగా పింఛన్ కోసం తిరుగుతున్నామని అనుమసముద్రం గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలు ఆవేదన వ్యక్తం చేసింది. పలువురు వృద్ధులు చెట్ల నీడన బిక్కుబిక్కుమంటూ కన్పించారు. సమస్యలు లేకుండా చూడాలని వేడుకున్నారు.


వేలి ముద్ర వేస్తున్న వృద్ధురాలు

బస్సు ప్రమాద బాధితులకు పరీక్షలు

సంగం: యాత్రకు వెళ్లి బస్సు ప్రమాదంలో గాయపడిన తలుపూరుపాడు గ్రామ బాధితులకు ఆత్మకూరు వందపడకల వైద్యశాలకు చెందిన డాక్టర్లు గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచనల మేరకు ఆ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. 38 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. స్థానిక నాయకులు బాబు వైద్య బృందానికి సహకరించి అన్ని ఏర్పాట్లూ చేశారు. బాధితులు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

వరలక్ష్మీ వ్రతానికి ఏర్పాట్లు

సంగం: సంగ పెన్నానది ఒడ్డున వెలసి ఉన్న శ్రీ కామాక్షిదేవీ సమేత సంగమేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం జరగనున్న వరలక్ష్మీవ్రతం పూజలకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రావణ మాసం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఉదయం స్వామి, అమ్మవారికి అభిషేకాలు నిర్వహిస్తారు. అనంతరం పూజా కార్యక్రమాలు జరుపుతారు. గీతాజ్ఞాన పరిషత్ ఆధ్వర్యంలో ఆలయంలో భక్తుల కోసం షామియానాలు వేశారు. పూజలకు హాజరయ్యే భక్తులు పూజా సామగ్రి తీసుకొచ్చుకోవాలని నిర్వాహకులు సూచించారు.


సంగం వరలక్ష్మీవ్రతం పూజలకు ఏర్పాట్లు చేస్తున్న పూజారి

విద్యుదాఘాతంతో గేదె మృతి

సంగం: స్థానిక సాయిబాబా గుడి సమీప ట్రాన్స్‌ఫార్మర్ వద్ద గురువారం విద్యుదాఘాతానికి గురై గేదె మృతి చెందింది. ట్రాన్స్‌ఫార్మర్ ఎత్తు తక్కువగా ఉండడం, చుట్టూ కంచె లేకపోవడంతో ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎంఆర్ వ్యాక్సినైజేషన్ పరిశీలన

చేజర్ల: మండలంలోని వావిలేరు, చేజర్ల గ్రామాల్లో నిర్వహిస్తున్న ఎంఆర్ వ్యాక్సినైజేషన్ కార్యక్రమాన్ని జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ నాగేశ్వరరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలందరికీ వ్యాక్సిన్‌ను విధిగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేజర్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ప్రమీలరాజకుమారి, వైద్యఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

వ్యాక్సినేషన్‌కు చొరవ చూపాలి

ఏఎస్‌పేట: తమ బిడ్డలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించేందుకు తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని టీడీపీ మండల అధ్యక్షుడు మాల్యాద్రినాయుడు తెలిపారు. గురువారం ఆయన కావలియడవల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రాణాంతకమైన మీజిల్స్, రూబెల్లా వ్యాధులను అరికట్టేవిధంగా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం స్వరూప, పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు, ఆరోగ్యసిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూరు: స్థానిక శ్రీచైతన్యస్కూల్‌లో గురువారం చిన్నారులకు మీజిల్స్, రూబెల్లా టీకాలను వేశారు. ఈ కార్యక్రమాన్ని వరల్డ్‌హెల్త్ ఆర్గనైజేషన్ పరిశీలకులు జి.జితేంద్ర, ఎంఈవో నజీర్‌బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా జావీద్ మాట్లాడుతూ మండలంలో 13500 మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. అందులో భాగంగా ఐదు పాఠశాలల్లోని 2053 మంది చిన్నారులకుగాను 1878 మందికి ఇచ్చినట్లు చెప్పారు. విద్యాసంస్థల అధినేత ఈగ భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్ ఈగ రత్నమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

9 మంది క్రికెట్ బుకీల అరెస్ట్

ఆత్మకూరు: ఆత్మకూరు సర్కిల్ పరిధిలో గురువారం పోలీసులు తొమ్మిది మంది క్రికెట్‌బుకీలను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. జడ్జి వారికి 15 రోజుల పాటు రిమాండ్ విధించారు. అరెస్టయిన వారిలో ఆత్మకూరు పట్టణానికి చెందిన పల్లెటూరు శ్రీనివాసులు, మక్కెన శ్రీహరి, నలిశెట్టి ప్రసాద్, ఎండెం ప్రదీప్, అనంతసాగరం, ఏఎస్‌పేట మండలాలకు చెందిన రాపూరు నాగిరెడ్డి, చంద్రగిరి శ్రీనివాసులు, పఠాన్ అహ్మద్అలీఖాన్‌తో పాటు దేపూరు గ్రామానికి చెందిన కమ్మంపాటి సురేష్ ఉన్నారు.

పంపుసెట్లు ఉచితంగా పంపిణీ


మాట్లాడుతున్న ఈఈఎస్ఎల్ ఇంజనీర్ సన్నీ

ఏఎస్‌పేట: రైతులకు ఉచితంగా పంపుసెట్లు పంపిణీ చేయనున్నట్లు ఈఈఎస్ఎల్ ఇంజనీర్ సన్నీ తెలిపారు. స్థానిక విద్యుత్ ఉపకేంద్రంలో గురువారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత పంపుసెట్లు ఇవ్వడం ద్వారా 5హెచ్‌పి పంపుసెట్లను ఉచితంగా అందజేస్తామన్నారు. ఈ పంపుసెట్ల వాడకంతో విద్యుత్ ఆదా అవుతుందన్నారు. అంతేగాక మరమ్మతులకు గురైనా, చోరీకి గురైనా ప్రత్యేక మొబైల్స్‌కు సమాచారం అందే ఏర్పాటు ఉందన్నారు. ఐదేళ్ల వారంటీతో ఇస్తామని చెప్పారు. కావాల్సిన రైతులు కరెంట్ సర్వీస్ రశీదు, ఆధార్‌కార్డుతో దారఖాస్తు చేసుకోవచ్చన్నారు. పూర్తి వివరాలకు స్థానిక సబ్‌స్టేషన్ విద్యుత్ అధికారులను సంప్రదించాలన్నారు. హసనాపురం గ్రామ విద్యుత్ ఉపకేంద్రంలోనూ రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ డీఈ వెంకటేశ్వర్లు, ఏడీఈ సురేంద్రబాబు, ఏఈ శ్రీనివాసవర్మ, ఎల్ఐ ధనుంజయరెడ్డి, ఈఈఎస్ఎల్ ప్రాజెక్టు అధికారి కిరణ్‌కుమార్, సర్వీస్ ఇన్‌చార్జి సందీప్, పలువురు రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చర్యలు

● డీఈ వెంకటేశ్వర్లు హెచ్చరిక

ఏఎస్‌పేట: విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చర్యలు తప్పవని విద్యుత్ శాఖ డీఈ ఎం.వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మండలంలో గురువారం పోల్ టూ పోల్ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. 34మంది విద్యుత్ అధికారులు 17టీమ్‌లుగా ఏర్పడి ఈ సర్వే చేశారు. 1360 సర్వీసులను చెక్ చేసి కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాలని, అక్రమంగా ఎవరైనా విద్యుత్‌ను వినియోగిస్తే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏడీఏ సురేంద్రబాబు, ఏఈ శ్రీనివాసవర్మ, పలు మండలాల ఏఈలు, ఎల్ఐలు పాల్గొన్నారు.

బావిలో పడి యువకుడి మృతి

అనంతసాగరం: మండలంలోని వరికుంటపాడు గ్రామ ఎస్సీకాలనీలో ఒక యువకుడు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతిచెందాడు. ఈ సంఘటన గురువారం జరిగింది. తెల్లవారుజామున ఎం.రవి(21) ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. ఎంతకీ రాకపోవడంతో కుటుంబ సభ్యులు గ్రామస్థులతో గ్రామంతా వెతికారు. కన్పించకపోవడంతో చివరికి బావిలో పరిశీలించారు. అతని మృతదేహం కన్పించింది. సమాచారం అందుకున్న ఆత్మకూరు సీఐ ఖాజావలి, అనంతసాగరం ఎస్ఐ రఘునాథనాయ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. చేతికందిన కుమారుడు మృతిచెందడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

లైసెన్సు తప్పనిసరి

ఆత్మకూరు: వాహనదారులందరూ తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలని సీఐ షేక్ ఖాజావలి తెలిపారు. గురువారం ఏఐటీయూసీ ఆటోయూనియన్ నాయకులు సీఐ ఖాజావలిని కలిసి ఆటోకార్మికులు పడుతున్న ఇబ్బందులను ఏకరువుపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యంతాగి వాహనాలు నడిపినా, ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించినా వారిపై కేసులతో పాటు జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఆటోలు నడుపుకొంటూ జీవనం సాగిస్తున్నవారందరికీ తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు రామమూర్తి, నారాయణ, ఏఐటియుసీ, ఆటోయూనియన్ నాయకులు కె.ఆనంద్, షేక్ రంతుల్లా, షేక్ ఖాజారంతుల్లా, ఈ.ప్రసాద్, షేక్ మహమ్మద్‌షరీఫ్ పాల్గొన్నారు.

ప్రగతి దిశగా అడుగులు

● ఆత్మకూరులో అభివృద్ధి పనులకు శ్రీకారం

● ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం ప్రారంభం

ఆత్మకూరు: పట్టణంలో రూ.3 కోట్ల నిధులతో ఆర్డీవో కార్యాలయ భవన సముదాయ నిర్మాణపనులు మొదలయ్యాయి. ఈ భవన సముదాయంలో తహసీల్దారు, ట్రెజరీ కార్యాలయాల పనులు ఉపయోగపడనున్నాయి. బ్రిటీష్ కాలంలో నిర్మించిన తహసీల్దారు, ట్రెజరీ కార్యాలయాలను ఆ నమూనాలోనే నిర్మించే దిశగా అధికారులు ప్రణాళికలు రూపొందించడం విశేషం.

రూ.2.5 కోట్లతో మున్సిపల్ నూతన కార్యాలయం

ఆత్మకూరు మున్సిపాలిటీ నూతన భవనాన్ని రూ.2.5 కోట్లతో చేపడుతున్నారు. పట్టణంలోని బంగ్లాసెంటర్ ప్రాంగణంలో మున్సిపల్ కార్యాలయ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ ఆవరణలోనే మున్సిపల్ కార్యాలయానికి ముందు వైపు సోమశిల జలాశయం ఉత్తర కాలువ డివిజన్ కార్యాలయాలు రూ. కోటితో నిర్మించారు. వెనుక వైపు జలవనరుల శాఖ డీఈ కార్యాలయం ఉంది. ఈ కార్యాలయాలకు అతి సమీపంలోనే ఏపీఎస్‌పీడీసీఎల్ విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం నిర్మాణం కానుంది. ఈ క్రమంలో రెవెన్యూ, తహసీల్దారు, అగ్రికల్చర్, ట్రెజరీ, డీఎస్పీ కార్యాలయాలతో పాటు అటవీశాఖ, జలవనరుల శాఖ, సోమశిల ప్రాజెక్టు, మున్సిపల్ కార్యాలయాలన్నీ ఒకే ప్రాంగణంలో రూపుదిద్దుకోనున్నాయి. ఇక ప్రజలకు అన్ని రకాల కార్యాలయాలు ఒకే ఆవరణలో అందుబాటులోకి రానున్నాయి.


ప్రారంభమైన భవన నిర్మాణ పనులు

రూ. కోటితో జలపుష్పభవనం

ఆత్మకూరు చెరువుకు సమీపంలో రూ. కోటితో జలపుష్పభవన నిర్మాణం చేపట్టనున్నారు. దాంతో చికెన్, చేపల దుకాణాలను అక్కడికి తరలిస్తారు. ఇప్పటికే కూరగాయల మార్కెట్ భవన నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉంది. రోడ్డుకు ఇరువైపులా ఉన్న అన్ని రకాల దుకాణాలనూ అక్కడికి తరలిస్తారు. ఈ క్రమంలో మున్సిపాలిటీ ప్రధాన రహదారి మరింత విస్తారం కానుంది. నెల్లూరుపాళెం నుంచి బస్టాండ్‌సెంటర్ వరకు ప్రధానరహదారిపై ఉన్న డివైడర్‌లో రూ.25 లక్షలతో పూలమొక్కల పెంపకం చేపట్టనున్నారు. వీటికి తోడు పాత పంచాయతీ కార్యాలయ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి కోటి రూపాయల నిధులు మంజూరయ్యాయి.

సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

చేజర్ల: గ్రామాల్లో సమస్యలు పరిష్కారానికే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటేశ్వరరావు, తహసీల్దారు హమీద్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని యనమదల, ఎన్.వి.కండ్రిగ, నాగలవెల్లటూరు, చేజర్ల, బోడిపాడు, ఏటూరు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. గ్రామాల్లో పేదలు ఇళ్ళు నిర్మించుకునేందుకు ఎన్టీఆర్ గృహకల్ప, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామాల్లో పలు సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజలు పాల్గొన్నారు.

అర్హులందరికీ పక్కాగృహాలు

ఆత్మకూరు: పల్స్‌సర్వే ఆధారంగా మండలంలోని అన్ని గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకూ పక్కాగృహాలు మంజూరు చేసేందుకు శుక్రవారం నుంచి గ్రామసభలు నిర్వహిస్తామని ఎంపీడీవో నిర్మలాదేవి తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేర ఈ నెల 4 నుంచి 8వ తేదీ వరకు పంచాయతీ కార్యాలయాల్లో తహసీల్దారు, ఎంపీడీవో, వ్యవసాయశాఖాధికారి నేతృత్వంలో మూడు బృందాలతో గ్రామసభలను నిర్వహిస్తామన్నారు. ఉదయం 9 గంటలకు గ్రామసభలు జరిపి అర్హులకు గృహాలు మంజూరు చేస్తామన్నారు. అదేరోజు లబ్ధిదారుల జాబితాను హౌసింగ్‌వారికి అందిస్తామని తెలిపారు.

గృహాల నిర్మాణానికి శంకుస్థాపన


గృహాలకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచు

అనంతసాగరం: మండలంలోని సోమశిల గ్రామంలో గురువారం ఎన్టీఆర్ గృహాల నిర్మాణానికి అధికారులు శంకుస్థాపన చేశారు. ఆ గ్రామంలోని ముస్లిం మైనారిటీలకు 19 గృహాలు మంజూరయ్యాయి. వారికి రెవెన్యూ అధికారులు సోమశిల హిల్‌కాలనీలో స్థలాలు కేటాయించారు. అధికారులతోపాటు సోమశిల సర్పంచ్ విజయ్‌కుమార్ దంపతులు శంకుస్థాపనకు హాజరయ్యారు. ఇళ్ల మంజూరుకు కృషి చేసిన సర్పంచుకు లబ్ధిదారులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు రామిరెడ్డి, కాలేషా, శోభ, రంతుల్లా, ముస్లింమైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

అనంతసాగరానికి అన్యాయం జరిగితే సహించం

అనంతసాగరం: మండలంలోని పడమటినాయుడుపల్లి వద్ద కేతామన్నేరువాగుపై ఎక్కువ సామర్థ్యంతో రిజర్వాయర్‌ను నిర్మించి అనంతసాగరం ఆయకట్టుకు అన్యాయం చేస్తే సహించబోమని అఖిలపక్షం నేతలు హెచ్చరించారు. అనంతసాగరం చెరువు వద్ద గురువారం టీడీపీ, బీజేపీ, సీపీఎం నాయకులు, రైతులు సమావేశమయ్యారు. సోమశిల ప్రాజెక్టు చైర్మన్ రాపూరు సుందర రామిరెడ్డి, బీజేపీ రాష్ట్రకిసాన్‌మోర్చా నాయకులు అల్లంపాటి రమణారెడ్డి, సీపీఎం నాయకులు పుల్లయ్య మాట్లాడుతూ అనంతసాగరం చెరువుకు ప్రధాన నీటి వనరు కేతామన్నేరు వాగన్నారు. శ్రీకృష్ణదేవరాయలు కాలంలో వాగును అనుసంధానం చేస్తూ అనంతసాగరం చెరువును నిర్మించారన్నారు. చెరువు సామర్థ్యం 0.75 టిఎంసిల ద్వారా అనంతసాగరంతో పాటు 15 గ్రామాల రైతులు అధికారికంగానూ, అనధికారికంగానూ ఆరు వేల ఎకరాల ఆయకట్టు సాగు చేస్తున్నారన్నారు. సోమశిల హైలెవల్‌కెనాల్ నిర్మాణంలో భాగంగా కేతామన్నేరువాగుపై పడమటినాయుడుపల్లి వద్ద 0.55 టిఎంసిల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మిస్తే భవిష్యత్తులో అనంతసాగరం చెరువుకు కేతామన్నేరువాగు నుంచి వరదనీటి ప్రవాహం రాదన్నారు. దాంతో 15 గ్రామాల రైతులు వలస కూలీలుగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం అనంతసాగరం చెరువు ఆయకట్టు పరిరక్షణ కమిటీని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నేతలు సడ్డా రవీంద్రరెడ్డి, బట్రెడ్డి జనార్దనరెడ్డి, కె.తిరుపతినాయుడు, సుబ్బరాయుడు, అన్వర్‌బాష, రైతులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న అఖిలపక్షం నేతలు

దుక్కుల్లో నిమగ్నమైన రైతులు

మర్రిపాడు: రాత్రివేళల్లో కురుస్తున్న ఓ మోస్తారువర్షానికి మెట్టప్రాంతమైన మర్రిపాడు మండలంలోని భూములు పదునయ్యాయి. రైతులు దుక్కులు దున్నడం ముమ్మరం చేశారు. చినుకుజాడ కనిపించడంతో రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తూ దుక్కుల్లో నిమగ్నమయ్యారు. రాబోయే రోజుల్లో కూడా వర్షపాతం నమోదైతే చెరువులు, వాగుల్లో నీరు చేరుతుందని అభిప్రాయం వ్యక్తప రుస్తున్నారు.

తల్లిపాల వారోత్సవాలు

చేజర్ల: మండలంలోని ఆదురుపల్లి బీసీ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలతో సమావేశం నిర్వహించి పౌష్టికాహారంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.


జానపద కళలను కాపాడాలి

గూడూరు(టౌన్): నేటి సమాజంలో మన సంప్రదాయాలలో భాగమైన జానపద కళలను కాపాడుకోవాలని వల్లూరు వేణురెడ్డి అన్నారు. గురువారం స్థానిక జనార్దనరెడ్డి కాలనీ వద్ద జానపద కళా వేదిక ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనుమరుగవుతున్న జానపద కళలను వెలికితీసి కళలను, కళాకారులను ప్రోత్సహించి తెలుగు సంస్కృతిని కాపాడుకోవాలన్నారు. జానపద కళావేదిక జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణదాస్ మాట్లాడుతూ కళాకారులకు ప్రభుత్వ రాయితీలు, గుర్తింపు కార్డులు, వృద్ధ కళాకారులకు పింఛన్ అందజేయాలన్నారు. కార్యక్రమంలో చక్రపాణి, సురేంద్రబాబు, మస్తానయ్య, పాపయ్య, పెంచలదాసు, శీనయ్య పాల్గొన్నారు.

‘ఆర్టీఏ’లో ఆర్సీ కార్డుల కొరత!

- వాహనదారులకు తప్పని అవస్థ
- సరఫరా నిలిపివేసిన ప్రభుత్వం
- రెండు నెలలుగా ఇదే పరిస్థితి

గూడూరు(టౌన్): ఆర్టీఏ కార్యాలయంలో ఆర్సీ కార్డుల కొరత తీవ్రంగా ఉంది. రెండు నెలలుగా కార్డుల సరఫరాను ప్రభుత్వం నిలిపివేయడంతో వాహదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొత్త, పాత వాహనాలు కొనుగోలు చేసినా, వాటికి ఫైనాన్స్ సౌకర్యం కోసం ఈ కార్డులు ఎంతో అవసరం. కొత్త వాహనాలకు ముందుగానే ఫైనాన్స్ కంపెనీలు ఫైనాన్స్ చేస్తుండటంతో ఎలాంటి ఇబ్బంది ఎదురుకాకపోయినా పాత వాహనాలకు ఫైనాన్స్ పొందడం కార్డు లేకుండా సాధ్యం కావడం లేదు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలను కొనుగోలు చేసిన అనంతరం నిర్దిష్ట రిజిస్ట్రేషన్ ఫీజులను చెల్లించిన వారికి రావాణా శాఖ కార్యాలయంలో అందజేసే ధ్రువీకరణ పత్రమైన రిజస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను కార్డుల రూపేణా అందజేస్తున్నారు. అయితే గూడూరు రవాణా శాఖ కార్యాలయంలో రెండు నెలలుగా వాహనాల ఆర్సీ కార్డులు వాహనదారులకు చేరడం లేదు. దీంతో వాహనదారులు పలు అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా అధికారుల తనిఖీలలో ఆర్సీ కార్డులు లేకపోవడంతో జరిమానా చెల్లించాల్సి వస్తోందని వాహన యాజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రవాణా కార్యాలయంలో రిజిస్ట్రేషన్ పనులు పూర్తయినా కార్డులు వాహనదారులకు అందకపోవడంతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వాహనదారులు రవాణా కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. బయట రాష్ట్రాలలో ప్రయాణిస్తున్న సమయాల్లో తనిఖీలలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్టీఏ అధికారులు మాత్రం కార్డు సరఫరా నిలిచిపోయిందంటున్నారు. అందుకు ప్రత్యామ్నాయంగా ఆన్‌లైన్‌లో వాహన రిజిస్ట్రేషన్ నెంబర్‌తో కూడిన వివరాలను పొంది వాటిని అధికారులకు చూపితే సరిపోతోందని రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు. బయట రాష్ట్రాలలో అధికారులు ఈ తరహా పత్రాలు చెల్లుబాటు కావని, వాహనదారుల నుంచి భారీగా జరిమానాలు విధిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఆర్సీ కార్డులను అందజేయాలని వాహనదారులు కోరుతున్నారు.


ANDHRA PRADESH TRANSPORT DEPARTMENT
CERTIFICATE OF REGISTRATION

Registration No	AP26AH8613
Regd Owner	KANAGALURU SREEDHAR
S/D/W/R/G of	SIDDAIAH
Address	D.NO.6/99 EAST STREET GUDUR NELLORE
Class of Vehicle	MOTOR CYCLE
Type of Body	SOLO
Month & Yr of Mfr	08/2010
Chasis No	MBLHA10AFA9H06872
Engine No	HA10ECA9H07264
Fuel Used	PETROL

6960080S

రిజస్ట్రేషన్ సర్టిఫికెట్ కార్డు

పంద్రాగస్టు ఏర్పాట్లపై ఆర్డీవో సమీక్ష


సమీక్షిస్తున్న ఆర్డీవో అరుణ్‌బాబు

గూడూరు: స్థానిక ఆర్డీవో కార్యాలయంలో గురువారం స్వాతంత్ర దిన వేడుకల నిర్వహణపై పలు శాఖల అధికారులతో ఆర్డీవో అరుణ్ బాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర దిన వేడుకలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అధికారులు సహకరించాలన్నారు. అల్లూరు ఆదిశేషారెడ్డి స్టేడియంలో ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో వేదిక, మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పారిశుధ్యం, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఆహ్వానపత్రాలు, విద్యాశాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు ఆయా శాఖలు పలు బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ నెల పదో తేదీన అధికారులతో మరో పర్యాయం సమీక్షిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, సీఐ అక్కేశ్వరరావు, ఎంపీడీవో భవాని, ఎస్ఐ బాబి తదితరులు పాల్గొన్నారు.

కామాక్షినగర్‌లో తల్లిపాల వారోత్సవాలు

గూడూరు(రూరల్): మండలంలోని కామాక్షినగర్ అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో గురువారం తల్లిపాలవారోత్సవాలలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాధిక, సిబ్బంది ఆదినారాయణమ్మ, గర్భిణులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయుల ధర్నా


మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

గూడూరు: దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోని సమస్యల పరిష్కారం కోసం ఫ్యాప్టో, ఏపీటీఎఫ్‌ల ఆధ్వర్యంలో గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు ధర్నా చేశారు. నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలలో తెలుగు మీడియం కొనసాగించాలన్నారు. సర్వీసు రూల్స్‌ను సవరించి ఏకీకృత సర్వీసు రూల్స్ అమలు చేయాలన్నారు. పాఠశాలలో పని చేసే హెచ్ఎంలకు గెజిటెడ్ హోదా కల్పించాలన్నారు. ప్రతి పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌ల పోస్టులను మంజూరు చేయాలన్నారు. డీఏ, పీఆర్సీ అలవెన్స్‌లను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ నెల 17న విజయవాడలోని మున్సిపల్ డైరెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యాలయంలో మన్నెం నాగేశ్వరరావు, మున్వర్‌బాషా, రహమాన్, రత్నం, వాసు, రమణయ్య, మోహన్‌రెడ్డి, శివరామ్‌ప్రసాద్, షఫీ పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి

గూడూరు(టౌన్): జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తానని హెచ్ఎం రవూఫ్ అన్నారు. గురువారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా రవూఫ్ బాధ్యతలు స్వీకరించారు. దీంతో పాఠశాలలోని ఉపాధ్యాయులు, సిబ్బంది ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను 1987-88 విద్యాసంవత్సరంలో ఇదే పాఠశాలలో చదివానన్నారు. తాను చదివిన పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా పనిచేసే అవకాశం కలగడం అదృష్టమన్నారు. పాఠశాలలో వసతులను మెరుగుపరిచి విద్యార్థులకు మెరుగైన బోధన అందించి ఉత్తమ ఫలితాలు సాధిస్తామన్నారు. ఉపాధ్యాయుల కౌన్సెలింగ్‌లో తాను దొరవారిసత్రం నుంచి బదిలీపై ఇక్కడకి వచ్చానన్నారు.


మాట్లాడుతున్న హెచ్ఎం రవూఫ్

ఒక్క టీకాతో రెండు వ్యాధులు దూరం


విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న సిబ్బంది

గూడూరు(టౌన్): ఒక్క టీకాతో రెండు వ్యాధులు దరిచేరవని జమ్స్ పాఠశాల హెచ్ఎం శారద అన్నారు. గురువారం స్థానిక జమ్స్ పాఠశాలలో ఆరోగ్యశాఖ కార్యకర్తల ఆధ్వర్యంలో ఎమ్మార్ టీకాలను విద్యార్థులకు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మార్ టీకాల వలన ప్రాణాంతక వ్యాధులైన తట్టు, రూబెల్లా బారిన పడకుండా ఉంటారన్నారు. 8 నెలలు నిండిన 15 ఏళ్ల లోపు పిల్లలకు వీటిని వేయవచ్చునన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు టీకాపై అవగాహన పెంచుకుని ప్రతి ఒక్కరూ టీకా వేయించుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

చిల్లకూరులో..

మండలంలోని కృష్ణాపురం గిరిజన కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం స్వతంత్రకుమారి మాట్లాడుతూ తట్టు, రూబెల్లా వ్యాధుల నియంత్రణకు ప్రభుత్వం ఎమ్మార్ టీకా ప్రవేశపెట్టిందన్నారు. అదేవిధంగా అన్నంబాక గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం ప్రజేంద్రరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి టీకాపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హిమబిందు, రమణమ్మ, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల వినూత్న నిరసన

గూడూరు(రూరల్): స్థానిక గ్రామసేవకుల భవనం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారం 13వ రోజుకు చేరాయి. ఈ దీక్ష శిబిరంలో నాయకులు ఒంటికాలిపై నిలబడి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మంద కృష్ణయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంచలయ్య, శ్రీనివాసులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ ప్రాయుడు ఎన్‌బీకేఆర్

కోట: ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్య అందించి వారి ఉన్నతికి దోహదపడి పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహనీయుడు దివంగత నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి అని పలువురు కొనియాడారు. విద్యానగర్ ఎన్‌బీకేఆర్ విద్యాసంస్థలలో గురువారం బాలకృష్ణారెడ్డి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఎన్‌బీకేఆర్ ఆర్ట్స్, ఇంజనీరింగ్, బీఈడీ, బీఎడ్ కళాశాలల అధ్యాపకులు, విభాగాధిపతులు బాలకృష్ణారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్‌రావు, కోఆర్డినేటర్ డాక్టర్ రాజా ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. హరిజన విద్యార్థి ఉద్ధారక సంఘం పేరుతో వెలిగించిన చిరుదీపం దావాణంలా తమ కాంతిని ప్రసరించి వటవృక్షంగా మారిందన్నారు. ఇందుకు బీజం వేసిన బాలకృష్ణరెడ్డి ఆదర్శప్రాయులన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఆయా విభాగాధిపతులు పాల్గొన్నారు.


ఎన్‌బీకేఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

సినిమా గైడ్

గూడూరు

శ్రీనివాస్ తేజ:	డీజే
సుందరమహల్:	వాసుకి
సీవీ :	ఫిదా
సంగం:	గౌతమనంద

కోట

ఆర్ఆర్‌టి :	ఫిదా
రామ్‌రాజ్:	దండుపాళ్యం -2
అరుణ:	గౌతమనంద

యోగా శిక్షణ తరగతులు

గూడూరు(టౌన్): స్థానిక రాజావీధిలోని రాజా ఆధ్యాత్మిక యోగా కేంద్రంలో బీపీ, షుగర్ వ్యాధులతో బాధపడే వారికి ఉచితంగా యోగా తరగతులు నిర్వహిస్తున్నట్లు యోగా గురువు కట్టా మురళీకృష్ణ గురువారం తెలిపారు. ఆయన 71వ పుట్టిన రోజు సందర్భంగా స్థానిక యోగా కేంద్రంలో ఎన్టీఆర్ అభిమాన సేవా సమితి సభ్యులు, కళాకారులు మురళీకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా వ్యాయామమే కాదని, గొప్ప చికిత్సా విధాన మన్నారు. యోగాతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. ఈ ఉచిత శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

డ్రైనేజీ కాలువల నిర్మాణం నాశిరకం!

గూడూరు: పట్టణంలోని దూర్జటినగర్‌లో జరుగుతున్న డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులు నాశిరకంగా జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. 2014లో ఈ డ్రైనేజీ కాలువ నిర్మాణాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. అందుకు గాను రూ.20 లక్షలు మంజూరయ్యాయి. నిర్మాణ పనులు చేపట్టకపోవడంతో స్థానిక కౌన్సిలర్, స్థానికులు పలు పర్యాయాలు అధికారులకు వినతిపత్రాలు అందించడంతో 2016లో రూ.19.40 లక్షలకు టెండర్లు నిర్వహించారు. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్ ప్రస్తుతం నిర్మాణ పనులను ప్రారంభించారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నాశిరకంగా నిర్మాణ పనులు జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణంలో వాడే కంకర, సిమెంట్, ఇసుక నిర్దిష్ట ప్రమాణాలలో వాడాల్సి ఉండగా ప్రమాణాలు పాటించకుండా నిర్మాణాలు సాగిస్తుండంతో ఇది మూణ్నాళ్ల ముచ్చటగా మిగులుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు కాలాలు పాటు ఉండాల్సిన కాలువలు ఈ రకం నిర్మాణాల వలన మన్నిక సాగవని అవేదన చెందుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి కాలువ నిర్మాణాలు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



నాశిరకంగా ఉన్న నిర్మాణం



నిర్మాణంలో ఉన్న డ్రైనేజీ కాలువ

బయోమెట్రిక్ ద్వారా ఎరువుల పంపిణీ



మాట్లాడుతున్న ఏడీఏ కన్నయ్య

గూడూరు(రూరల్): రైతులకు బయోమెట్రిక్ విధానం ద్వారా ఎరువుల పంపిణీ చేపట్టాలని వ్యవసాయ శాఖ ఏడీఏ కన్నయ్య అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎరువుల దుకాణాల యాజమానులతో సమావేశం నిర్వహించారు. ఏడీఏ శివనాయక్, వేణుగోపాల్‌రావు, రాజవర్దన్, నాగమోహన్‌రావు, శేషగిరి, రమణ, రమేష్‌బాబు పాల్గొన్నారు.

సాంకేతిక సమస్యలతో విద్యుత్ సరఫరాకు అంతరాయం

గూడూరు: సబ్‌స్టేషన్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యల వలన పట్టణంలోని పలు ప్రాంతాలలో రెండు రోజులుగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని ఎలక్ట్రికల్ ఏడీ అల్తాఫ్ అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ సబ్‌స్టేషన్‌లో తలెత్తిన సమస్యలను వేరే ప్రాంతాల నుంచి సాంకేతిక నిపుణులను తీసుకువచ్చి సరిచేయడం వలన కొంత సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు.

వ్యవసాయ పాలిటెక్నిక్‌లో 120 సీట్ల భర్తీ

కోట: విద్యానగర్ ఎన్‌బీకేఆర్ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో మూడు కోర్సులకు సంబంధించి 120 సీట్లు భర్తీ చేసినట్లు ప్రిన్సిపాల్ వేదాద్రి గురువారం తెలిపారు. 2017-18 విద్యా సంవత్సరానికి గాను గుంటూరు ఎన్‌జీరంగా వ్యవసాయ యూనివర్శిటీలో జరిగిన మొదటి కౌన్సెలింగ్‌లో సీట్లు భర్తీ చేశామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కోర్సులను ప్రోత్సహిస్తున్నాయన్నారు. ఈ కోర్సులు పూర్తయితే ఉద్యోగావకాశాలు మెరుగుపడుతుండటంతో కళాశాల కరస్పాండెంట్ రామ్‌కుమార్‌రెడ్డి ప్రోత్సహిస్తున్నారన్నారు. ఈ కోర్సులు వ్యవసాయ విస్తరణాధికారి, మండల వ్యవసాయ అధికారి ఉద్యోగాలకు దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ డాక్టర్ రాజా తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువతి మృతి

గూడూరు(టౌన్): మండలంలోని చెంబడిపాళెం గ్రామానికి చెందిన మనుబోలు గురవమ్మ(24) గురువారం నెల్లూరులో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు రూరల్ ఎస్ఐ బాబి తెలిపారు. చెంబడిపాళెంకు చెందిన రఘురామయ్య కుమార్తె గురవమ్మ అదే గ్రామానికి చెందిన వెంకట రమణయ్య ప్రేమించుకున్నారు. అయితే వివాహ విషయంలో మనస్పర్థలు తలెత్తడంతో గత నెల 27వ తేదీన ఇంటి వద్ద గురవమ్మ పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెకు గూడూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇద్దరు క్రికెట్ బెట్టింగురాయుళ్ల అరెస్ట్

కోట: మండలంలోని శ్యామసుందరపురం, విద్యానగర్‌కు చెందిన ఇద్దరు క్రికెట్ బెట్టింగురాయుళ్లను అరెస్ట్ చేసినట్లు ఇన్‌చార్జి ఎస్ఐ వెంకటరెడ్డి గురువారం తెలిపారు. శ్యామసుందరపురంకు చెందిన ప్రశాంత్, విద్యానగర్‌లోని చెందోడుకు చెందిన వీరాస్వామిని క్రికెట్ బెట్టింగులపై అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరుస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

లైబ్రరీకి ర్యాకుల వితరణ

గూడూరు: రెండో పట్టణ పరిధిలోని జీఎస్ఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలకు గురువారం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో రోటరీ సభ్యులు ఆశోక్‌చక్రవర్తి తన తల్లి శారదమ్మ జ్ఞాపకార్థం ఆరు లైబ్రరీ ర్యాకులను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సీనియర్ సభ్యులు జానకిరామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆశోక్‌చక్రవర్తి తన తల్లి జ్ఞాపకార్థం పేదపిల్లలు చదివే పాఠశాలల్లో సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మునిరాజా, బాలకృష్ణంరాజు, నాగేంద్రప్రసాద్, దశరథరామిరెడ్డి, ఎన్‌వీ రత్నం, కృష్ణయ్య, హెచ్ఎం మున్వర్‌బాషా పాల్గొన్నారు.

విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు

కోట: నిందనలకు వ్యతిరేకంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు పెడుతామని డిస్కం డీఈ అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని చెందోడు విద్యుత్ సబ్‌స్టేషన్‌ను గురువారం డిస్కం డీఈ అనిల్‌కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గూడూరు డివిజన్‌లో ఆక్వా కింద రూ. 9 కోట్ల మేర విద్యుత్ బకాయిలు ఉన్నాయన్నారు. బకాయిల రికవరీ కోసం స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఏఈలు వరప్రసాద్‌రెడ్డి, మాధవరెడ్డి, సిబ్బంది ఉన్నారు.



మాట్లాడుతున్న డీఈ అనిల్‌కుమార్

భవిష్యత్తులో ఎన్‌బీకేఆర్ యూనివర్సిటీ

వాకాడు: దళితులకు విద్య అందించాలన్న లక్ష్యంతో దివంగత నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి 1940లో వెలిగించిన విద్యా జ్యోతి ఇప్పటికీ వెలుగుతూనే ఉందని, రానున్న తరాలకు ఆ జ్యోతి ఎన్‌బీకేఆర్ యూనివర్సిటీగా వెలుగొందాలన్నదే లక్ష్యమని వైసీపీ నేత నేదురుమల్లి పద్మనాభరెడ్డి అన్నారు. గురువారం నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని వాకాడులోని ఆయన విగ్రహం వద్ద బాలకృష్ణారెడ్డి సేవా సమితి, ఎస్ఎవీఎస్ పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి, 2 నిమిషాల పాటు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పద్మనాభరెడ్డి మాట్లాడుతూ ఎన్‌బీకేఆర్ విద్యా సంస్థలను యూనివర్సిటీ చేయాలన్న లక్ష్యంతో కోట మండలంలో 250 ఎకరాల భూమి కూడా సిద్ధంచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఏఎల్‌సీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పద్మనాభరెడ్డి

బాధ్యతగా విధులు నిర్వహించా: చౌడేశ్వరి



గూడూరు(టౌన్): గూడూరు డీఎస్పీగా బాధ్యతగా విధులు నిర్వహించానని డీఎస్పీ చౌడేశ్వరి ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం ఆంధ్రజ్యోతిలో అంతా అవినీతి మయం అన్న కథనంపై ఆమె స్పందిస్తూ 2 సంవత్సరాల పది నెలల క్రితం గూడూరు డీఎస్పీగా పని చేస్తూ బదిలీపై వెళ్లానన్నారు. 2011లో ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టి 47 కేసులు నమోదు చేశామని, చోరీ రికవరీలు, శాంతిభద్రతలు కాపాడడంలో ఎంతో బాధ్యతగా పని చేశామని గుర్తు చేసుకున్నారు. అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు సాయశక్తులా కృషి చేశామని తెలిపారు. కొందరు లేనిపోని విమర్శలు చేయడం సరికాదని, బదిలీలన్నవి ఉద్యోగులకు సర్వ సాధారణమేనని చెప్పారు. తన విధి నిర్వహణలో డీజీపీ నుంచి ఐదు ప్రశంసలు, అదనపు డీజీపీ నుంచి రెండు, ఐజీ నుంచి నాలుగు, ఎస్పీ నుంచి పది, హైకోర్టు నుంచి ప్రశంసా పత్రాలు అందుకున్నానని వివరించారు. కొందరు చేసే ఆరోపణలు నిరాధారమైనవని వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు.

నివేశన స్థలాల కోసం గిరిజనుల ఆందోళన



ఆందోళన చేస్తున్న గిరిజనులు

కోట: ఏళ్ల తరబడి నివేశన స్థలాల కోసం దరఖాస్తులు చేసుకున్న పట్టించుకోవడం లేదని, తక్షణం స్పందించి తమకు స్థలాలు మంజూరు చేయాలంటూ గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట యానాది సమైఖ్య ఆధ్వర్యంలో గిరిజనులు ఆందోళన, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. పట్టణ పరిధిలోని కాలువగట్టు, శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీలో 300 మందికి పైగా గిరిజనులు నివేశన స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనంతరం రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు.

● ఇంటర్వ్యూ



'పది'లో నూరు శాతం 10 జీపీఏ సాధనకు చర్యలు

● చంద్రకళాదేవి, గురుకులం ప్రిన్సిపాల్, చిల్లకూరు

? పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత మెరుగుకు ఎలాంటి చర్యలు తీసుకొంటున్నారు.

! ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతిలో నూరు శాతం 10 జీపీఏ సాధించేందుకు కలెక్టర్ ముత్యాలరాజు పర్యవేక్షణలో మైక్రో షెడ్యూల్ విధానంలో ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో పాటు విద్యార్థుల సామర్థ్యం పెంచేందుకు ప్రతి శనివారం పరీక్షలు నిర్వహిస్తున్నాం.

? గురుకులంలో ప్రవేశ ప్రక్రియ ముగిసిందా.

! గురుకులాల్లో విద్యార్థులను చేర్చుకునే ప్రక్రియ జూలై 31వ తేదీ నాటికి ముగిసింది. ప్రధానంగా ఇంటర్, 5వ తరగతి విద్యార్థులను చేర్చుకోవడం, చేరిన విద్యార్థులకు టీసీలు ఇవ్వడం నిలిపివేశాం. అయితే 5వ తరగతిలో రెండు సీట్లు, ఇంటర్‌లో రెండు సీట్లు ఖాళీ ఉన్నాయి.

? ఎంసెట్, ఐఐటీ, నీట్‌లో విద్యార్థులు నైపుణ్యం సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నారా.

! ఎంసెట్, ఐఐటీ, నీట్ ప్రవేశ పరీక్షలలో రాణించేలా విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. మంత్రి నారాయణ ప్రత్యేక చొరవతో ఇంటర్ సైన్స్ గ్రూపు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతోపాటు అధ్యాపకులకు కూడా బోధనపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాం. - చిల్లకూరు

ఆంధ్రజ్యోతి
శుక్రవారం, 4 ఆగస్టు 2017
నాయుడుపేట 13
నాయుడుపేట । నాయుడుపేట రూరల్

వాహనాల సీజ్

నాయుడుపేటరూరల్ : నాయుడుపేట మండలం మేనకూరు గ్రామంలో గురువారం తెల్లవారుజామున అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను, కారును సీజ్ చేసినట్లు నాయుడుపేట ఎస్‌ఐ రవినాయక్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మేనకూరు గ్రామం వద్ద మామిడి కాలువ నుంచి శ్రీనివాసులు ఇసుకను ట్రాక్టర్‌తో అక్రమంగా రవాణా చేస్తుండగా అదే గ్రామానికి చెందిన రామకృష్ణయ్య కారులో వెళ్తూ ఆ ట్రాక్టర్‌ను వెంబడిస్తుండగా అక్రమంగా ఇసుకను తోలుతున్న ట్రాక్టర్, కారును హెడ్ కానిస్టేబుల్ తిరుపతిరావు, మనోహర్ అదుపులోకి తీసుకుని వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు.

నత్తనడకన అభివృద్ధి పనులు

నాయుడుపేట: పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి, అత్యవసర పనులు నత్తనడకతో పోటీ పడుతున్నట్లుగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. నాయుడుపేట వెల్‌కం సెంటర్ నుంచి పాతబస్టాండ్ వరకు దాదాపు 425 మీటర్లు పొడుగు డ్రైనేజీ పనులకు రూ.48 లక్షలకు టెండర్‌కు 20శాతం తగ్గింపుతో రూ.38.40 లక్షలతో జూన్ 25వ తేదీ పనులు ప్రారంభించారు. ఈ డ్రైనేజీ నాయుడుపేట పట్టణ నడిబొడ్డున ఉండటంతోపాటు బజారు వీధి ప్రధాన వీధి కావడంతో డ్రైనేజీ పనుల సమయంలో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ మార్గంలో అనేక విద్యాలయాలు, బ్యాంకులు ఉండడంతో విద్యార్థులు నానాఅగచాట్లు పడుతున్నారు. ఖాతాదారులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. రాజగోపాలపురం ప్రధాన వీధి వద్ద రోడ్డుకు అడ్డంగా మురికికాలువపై పరిచే బండలను అడ్డదిడ్డాలుగా వేసి ఉన్నారు. అది ప్రధాన వీధి కావడంతో విద్యార్థులు, ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య మరింతగా ఉంది. పట్టణంలోని జనాభాలో దాదాపు 60 శాతం పైగా, ఇతర ప్రాంతాల నుంచి కార్యకలాపాలకు వచ్చే ప్రజలు ఈ మార్గం ద్వారానే రాకపోకలు సాగించాల్సి ఉంది. అంతటి ప్రాధాన్యత కలిగిన ప్రధాన రహదారి డ్రైనేజీ పనులు తీవ్ర జాప్యంగా జరుగుతున్నాయి. వర్షాకాలం కావడంతో డ్రైనేజీ పనులు జాప్యం చేస్తే అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. అంతేకాకుండా రేగుతున్న దుమ్ము, ధూళితో ప్రజలు సతమతమవుతున్నారు. గతంలో ప్రధాన డ్రైనేజీ కాలువ 4 అడుగులు ఉండగా నేడు అది 3.25 అడుగులకు కుచించుకుపోయింది. గతంలో ప్రధాన డ్రైనేజీ నిర్మించిన సమయంలో పట్టణ జనాభా దాదాపు 15 వేలు ఉండగా నేడు పట్టణ జనాభా దాదాపు 65 వేలు ఉంది. పెరిగిన జనాభా అనుగుణంగా డ్రైనేజీ విస్తరించాల్సింది పోయి కుచించుకుపోవడం పట్ల ప్రజలు అవాక్కవుతున్నారు.


ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, ప్రజలు


అర్ధాంతరంగా ఆగిన డ్రైనేజీ పనులు

అధికారులపై ఒత్తిడి తెస్తున్నా



ప్రధాన డ్రైనేజీ కాలువ పనులు కొంత జాప్యం జరుగుతుండటంతో వేగవంతంగా జరిగేందుకు అధికారులపై ఒత్తిడి తీసుకువస్తున్నా. త్వరలోనే పనులు పూర్తి చేయిస్తాం.

- శేషం మునిగోపి, కౌన్సిలర్

నెలలోపు పూర్తి చేస్తాం



నెల రోజులలోపు ప్రధాన డ్రైనేజీ పనులను పూర్తి చేస్తాం. ప్రధాన డ్రైనేజీ కాలువ మురుగునీరు అధికంగా ఉండటంతో వాటిని మళ్లించేందుకు కొంత జాప్యం జరిగింది. అలాగే పనుల అంచనాలు కూడా రూ.3 లక్షల దాకా పెరిగే అవకాశం ఉంది.

- ఆవినేని ప్రసాద్, కమిషనర్

బాలుర ఉన్నత పాఠశాల
ప్రధానోపాధ్యాయుడిగా దొరస్వామి


దొరస్వామిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నాయుడుపేట : నాయుడుపేట పట్టణ పరిధిలోని జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కె.దొరస్వామి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రధానోపాధ్యాయులు బదిలీలలో భాగంగా చెంబేడు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న దొరస్వామి నాయుడుపేట బాలుర ఉన్నత పాఠశాలను ఎంపిక చేసుకున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వుల మేరకు గురువారం ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు టి.గోపాలకృష్ణ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ శాలువాలు కప్పి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పండిట్ జి.వెంకటేశ్వర్లు, అమలా భాస్కర్, సుబ్బారావు, కె.శ్రీనివాసులు, బి.మోహన్, కె.సంజయ్, అన్నమ్మ తదితరులు అభినందించారు.

ఒకరిపై కేసు నమోదు

నాయుడుపేటరూరల్ : నాయుడుపేట పడమటివీధిలో మద్యం దుకాణం వద్ద జరిగిన ఘర్షణలో ఒకరిపై కేసు గురువారం నమోదు చేసినట్లు ఎస్‌ఐ రవినాయక్ తెలిపారు. పట్టణానికి చెందిన చెంగయ్య మద్యం దుకాణం వద్ద ఉండగా రాజగోపాలపురానికి చెందిన షణ్ముగం రూ.50 కావాలని చెంగయ్యను అడిగాడు. నా దగ్గర లేవని అతడు సమాధానం ఇవ్వడంతో షణ్ముగం బీరు బాటిల్‌తో చెంగయ్యపై దాడి చేసి గాయపరచినట్లు బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆమేర షణ్ముగంపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

పెళ్లకూరు : స్థానిక ఎంపీడీవోగా నాగప్రసాద్ గురువారం బాధ్యతలు చేపట్టారు. కర్నూలు జిల్లా పులివెందుల మండలంలో ఈవోపీఆర్‌డీగా పనిచేస్తున్న ఆయన పదోన్నతిపై ఎంపీడీవోగా ఇక్కడకి వచ్చారు. ఈ సందర్భంగా ఆయనను ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఐకేపీ కార్యాలయ సిబ్బంది, ఎంఈవో లతోపాటు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు వేలూరు మురళీకృష్ణారెడ్డి, పేరం రమేష్‌నాయుడు, ప్రసాద్‌నాయుడు, అక్కరపల్లి గోపాల్‌రెడ్డి, సంచి కృష్ణయ్యలతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలియజేశారు.

నేటి నుంచి చెంగాళమ్మ ఆలయ ఉత్సవాలు


ఆరూరు చెంగాళమ్మ ఆలయం

చిట్టమూరు: మండల పరిధిలోని ఆరూరు గ్రామంలోని చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయ ప్రథమ వార్షికోత్సవ మహోత్సవాలు నేటి నుంచి వైభవంగా ప్రారంభంకానుంది. ఈ ఉత్సవాలను ఆలయ కమిటీ చైర్మన్ ఉక్కుజనార్దన్ ఆధ్వర్యంలో కన్నుల పండువగా నిర్వహించనున్నారు. 4న విఘ్నేశ్వరపూజ, మహాశాంతి హోమం, 12 గంటలకు అన్నప్రసాద వితరణ, సాయంత్రం 7 గంటలకు అమ్మవారికి విశేష చందనాలంకరసేవ, మంగళహారతి, రాత్రి 7 గంటలకు ప్రముఖ సినీ గాయకులు రాము బృందంచే(చెన్నై సంగీత విభాగంచే) పాటకచేరి జరుగుతుంది. 6న గ్రామ పొంగళ్లు, మొక్కుబడుల సమర్పణ గ్రామోత్సవం నిర్వహిస్తారు. అదేవిధంగా జబర్దస్త్ మిమిక్రీ వారిచే హాస్య కాలక్షేపణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ వార్షికోత్సవాలకు గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, ప్రముఖ పారిశ్రామికవేత్త వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, హైకోర్టు భారత బ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు వేదగంగోత్రి ఫౌండేషన్ నిర్వాహకులు ఆర్‌ఎస్‌ఎస్ వరప్రసాద్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

పక్కా గృహాలు పారదర్శకంగా మంజూరు చేస్తాం


మాట్లాడుతున్న తహసీల్దార్ మైత్రేయ


కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు

నాయుడుపేట: అర్హులైన వారికి ఎన్టీఆర్ పక్కాగృహాలు పారదర్శకంగా మంజూరు చేసేందుకు ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ మైత్రేయ అన్నారు. నాయుడుపేట మండలం జువ్వలపాళెంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. గ్రామాల్లో పక్కాగృహాల మంజూరు కోసం ఆగస్టు 2వ తేదీ నుంచి 10వ తేదీ వరకు మూడు బృందాలు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపీడీవో శివయ్య, మండల వ్యవసాయాధికారి బృందాలు గ్రామంలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు గతంలో ఇంటింటా నిర్వహించిన పల్స్ సర్వే ఆధారంగా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజల ఆమోదం మేర పక్కాగృహాలు అర్హులైన లబ్ధిదారులకు మంజూరవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగిరెడ్డి కల్పన, ఎంపీటీసీ పనబాక భూలక్ష్మి, ఉపసర్పంచ్ అంకమ్మ, హౌసింగ్ డీఈ నరసింహులు, ఏఈ రమణయ్య, నాయకులు తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డి, తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, బలరామిరెడ్డి, బిరదవాడ నారాయణ, రవి, కార్యదర్శి గాబ్రియల్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సిన్‌లు

చిట్టమూరు: మండల పరిధిలోని అరవపాళెం, మల్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విద్యార్థులకు గురువారం తట్టు, రుబెల్లా వ్యాక్సిన్‌లు వేశారు. మల్లాం చిట్టమూరు, మొలకలపూడి ఆరోగ్యకేంద్రాల పరిధిలో ఉన్న ఈ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి వ్యాక్సిన్‌లు వేశారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరవాక వైద్యాధికారిణి, స్థానిక నాయకులు గోపాల్‌రెడ్డి, వైద్యాధికారులు సురేష్, హెల్త్ నర్సు నూర్జహాన్, హెల్త్ సూపర్ వైజర్లు పవన్, ఆశావర్కర్లు హనుమాయమ్మ, హెచ్ఎం భూపయ్య, సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.


విద్యార్థికి వ్యాక్సిన్ వేస్తున్న సిబ్బంది

భీమవరం సీజేఎఫ్ఎస్ భూముల పరిశీలన


భూములు పరిశీలిస్తున్న ఆర్డీవో శీనానాయక్

నాయుడుపేట : నాయుడుపేట మండలం భీమవరంలోని సీజేఎస్ఎఫ్ భూములను గురువారం ఆర్డీవో శీనానాయక్, తహసీల్దార్ మైత్రేయ పరిశీలించారు. భీమవరంలో గతంలో సర్వే నెంబరు 150 నుంచి 154 వరకు వివిధ బిన్నాల్లో దాదాపు 126 ఎకరాల సీజేఎస్ఎఫ్ భూములను ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. ఈ భూముల్లో 58 ఎకరాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అమ్మకాలతో భూ మార్పిడి జరిగినట్లు ఆమేర కొనుగోలు చేసిన వారు భూములు పరిశీలించి అనుభవదారులకు పట్టాలు ఇవ్వాల్సిందిగా కోరారన్నారు. దీంతో భూములు పరిశీలించి ఆయా భూములు ఎవరి అనుభవంలో, సాగులో ఉన్నాయో పరిశీలించి ఆ నివేదికలను కలెక్టర్ ముత్యాల్రాజుకు అందజేస్తామన్నారు. ఆమేర ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ మల్లికార్జున్‌రావు, ఆర్ఐ శిరీషా, వీఆర్వో శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

పర్మిట్లు లేని లారీ సీజ్

తడ : చెన్నై నుంచి నెల్లూరుకు అక్రమంగా తిరుగుతున్న లారీని రవాణాశాఖ అధికారులు పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. చెన్నై నుంచి నెల్లూరుకు వెళ్తున్న ఏపీ 07 టీఎఫ్ 0076 అనే నెంబరు గల లారీ ఎటువంటి పర్మిట్‌లు, పన్నులు చెల్లించకుండా తిరుగుతుందని భీములవారిపాళెం రవాణాశాఖ ఎంవీఐ చంద్రశేఖర్‌రెడ్డి గుర్తించారు. వెంటనే ఆ లారీని ఆపి స్వాధీనం చేసుకొని సీజ్ చేసి నోటీసులు లారీ సిబ్బందికి అందజేశారు. ఈ విషయంపై కేసు నమోదు చేశామని సంబంధిత అధికారి పేర్కొన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి



మేనకూరులోని వసతిగృహాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో

నాయుడుపేటరూరల్: సమాజానికి ఆదర్శప్రాయులైన ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఆర్డీవో శీనానాయక్ అన్నారు. గురువారం నాయుడుపేట మండలం భీమవరంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఉదయం 10.20 గంటల ప్రాంతంలో పాఠశాలలో ఉండాల్సిన ఐదుగురు ఉపాధ్యాయుల్లో కేవలం ఇద్దరు మాత్రమే ఉండటం గమనించారు. అలాగే ఆ సమయంలో పాఠశాలను చీపుర్లతో శుభ్రం చేస్తున్న విద్యార్థులను ఆయన చూశారు. పాఠశాలలోని సిబ్బంది హాజరు రిజిస్ట్రర్‌ను పరిశీలించగా అందులో ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే సంతకాలు చేసినట్లు గుర్తించారు. మిగిలినవారు కనీసం సెలవు చీటీ కూడా పెట్టకపోవడం బాధ్యతారాహిత్యమన్నారు. అలాగే మేనకూరులోని సాంఘీక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని పరిశీలించారు. అక్కడి మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలని వార్డెన్ సంతోష్‌కుమార్‌కు సూచించారు.

సద్దుమణిగిన సరిహద్దు స్థల వివాదం

తడ : ఆంధ్రా, తమిళనాడు రాష్ట్రాల గ్రామాల మధ్య ఏర్పడ్డ స్థల వివాదం సద్దుమణిగింది. ఆంధ్రా అధికారులు మొదటి నుంచి చూపిస్తున్న హద్దులే నేడు నిజమయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని భీములవారిపాళెం వద్ద తమిళనాడు బాటకుప్పం గ్రామాల మధ్య ఉన్న మన రాష్ట్రానికి చెందిన స్థలంపై తమిళనాడు బాటకుప్పం గ్రామస్థులు కొంత కాలంగా వివాదం కొనసాగుతుంది. వాస్తవంగా ఈ స్థలం మన రాష్ట్ర పరిధిలోనే ఉందని మన రెవెన్యూ అధికారులు తెలుపుతూ వచ్చారు. అందుకు తమిళనాడు బాటకుప్పం గ్రామస్థులు అభ్యంతరాలు చెబుతూ ఆ స్థలం తమదేనంటూ చెబుతుండటంతో ఈ సరిహద్దు సమస్య ఏర్పడింది. విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో 10 రోజుల క్రితం కలెక్టర్ ఆదేశాలతో నాయుడుపేట ఆర్డీవో శీనానాయక్ ఆ స్థలాన్ని పరిశీలించారు. సర్వే సైతం జరిపించి స్థలం తమ రాష్ట్రానిదేనంటూ ఆర్డీవో శీనానాయక్ వెల్లడించారు. ఆ తరువాత ఈ విషయాన్ని తమిళనాడు రెవెన్యూ అధికారులకు తెలియజెప్పి ఇరు రాష్ట్ర అధికారులు కలసి సర్వే చేసి యధార్థంను గుర్తించి సమస్యను సానుకూలంగా పరిష్కరించుకుందామంటూ ఆహ్వానించారు. దీంతో స్పందించిన తమిళనాడు గుమ్మిడిపూడి తాలూకా తహసీల్దార్ ఆర్ఎస్ రాజగోపాల్ ఆధ్వర్యంలోని రెవెన్యూ అధికారుల బృందం గురువారం వివాదాస్పద స్థలం వద్దకు వచ్చారు. అదే సమయంలో తడ తహసీల్దార్ ఏడుకొండలు, ఇతర రెవెన్యూ అధికారులు అక్కడకు చేరుకొని ఇరు రాష్ట్రాలకు చెందిన సర్వేయర్లతో సర్వే చేయించారు. అనంతరం వివాదాస్పద స్థలం ఆంధ్రా పరిధిలోకే వచ్చిందని తమిళనాడు అధికారులు గుర్తించారు. దీంతో బాటకుప్పం గ్రామస్థులకు ఈ స్థలం ఆంధ్రాదేనంటూ చెప్పబోయినా వారు మొదట అంగీకరించలేదు. అనంతరం వారిని సముదాయించి స్థల వివాదాన్ని ముగింపు పలుకుతున్నామని ఇక వివాదం చేయవద్దంటూ అధికారులు కఠినంగా చెప్పడంతో బాటకుప్పం గ్రామస్థులు వెనుతిరిగారు. సరిహద్దు సమస్య సమస్య పోయిందని దీనిపై ఇక వివాదం లేదని గుమ్మిడిపూడి తహసీల్దార్ ఆర్ఎస్ రాజగోపాల్ తెలియజేశారు. అనంతరం ఇరు రాష్ట్రాల అధికారుల బృందం గుమ్మిపూడి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి అక్కడ దీనిపై ఒప్పంద పత్రాలు సిద్ధం చేసుకొని సంతకాలు చేశారు. ఈ సర్వేలో తహసీల్దార్‌లతోపాటు గుమ్మిడిపూడి తాలూకా కార్యాలయం ఆర్ఐ కనకవల్లీ, హెడ్ సర్వేయర్ విజయకుమార్, ఆరంబాకం ఏఎస్ఐ గజేంద్రన్, తడ వీఆర్వో మనోజ్, స్థానిక రెవెన్యూ అధికారులు, బీవీపాళెం ఎంపీటీసీ మనోహర్, సర్పంచ్ రోజారత్నం తదితరులు ఉన్నారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న గుమ్మిడిపూడి తహసీల్దార్

విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సిన్‌లు



విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

తడ : విద్యార్థులకు మూడు రోజులుగా వేస్తున్న ఎమ్మార్ వ్యాక్సిన్‌లు గురువారం కూడా కొనసాగించారు. స్థానిక కస్తూర్బాగాంధీ విద్యాలయంలో 196 మంది విద్యార్థులకు, నడిమికుప్పం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఈ వ్యాక్సిన్‌లను వేశారు. స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ మురళీధర్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

సూళ్లూరుపేట : స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థులకు గురువారం జిల్లా ప్రభుత్వ ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం తట్టు, రుబెల్లా వ్యాక్సిన్‌లను విద్యార్థులకు వేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాయిరాం, ఏవో భాగ్యరాజ, డీన్ వెంకటేశ్వర్లు, ప్రైమరీ ఇన్‌చార్జి రాధిక, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జి పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

చిట్టమూరు : మండల పరిధిలోని మల్లాం, బురదగాలికొత్తపాళెం, బురదగాలి, సోమసముద్రం పలు గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ కిష్టమ్మ తల్లిపాల విశిష్ఠతను తెలియజేశారు.

తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష



నాయుడుపేటలో మాట్లాడుతున్న సీడీపీవో ప్రమీలారాణి



కాదలూరులో తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్న సిబ్బంది

నాయుడుపేటరూరల్ : తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష అని నాయుడుపేట ఐసీడీఎస్ సీడీపీవో ప్రమీలారాణి అన్నారు. నాయుడుపేట ఏఎల్‌సీఎం హైస్కూల్‌లో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి తల్లిపాల పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. పోతపాలతో అనేక సమస్యలు ఉన్నాయని కాబట్టి ప్రతిఒక్కరూ తల్లిపాలే బిడ్డలకు ఇవ్వాలని ఆమె సూచించారు. జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే ప్రకారం(ఎన్ఎఫ్‌హెచ్ఎస్-4) అంచనాలలో దేశవ్యాప్తంగా కేవలం 41.6 శాతం పిల్లలు మాత్రమే పుట్టిన మొదటి గంటల్లో తల్లిపాలు తాగుతున్నారన్నారు. మిగిలిన శిశువులకు ఆ సౌకర్యం అందటం లేదన్నారు. తల్లులు పిల్లలు పుట్టిన వెంటనే ముర్రుపాలు ఇవ్వాలన్నారు. తల్లిపాలల్లో రోగ నిరోధకశక్తి అధికంగా ఉండటంతో చిన్నారికి వ్యాధులు దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్లు శారదాంబ, ఉమామహేశ్వరి, నాయుడుపేట, ఓజిలి, పెళ్లకూరు మండలాల అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

తడ : పురిటి బిడ్డకు తల్లిపాలు అత్యంత శ్రేష్ఠమైనవని అంగన్‌వాడీ సూపర్ వైజర్ లక్ష్మీనారాయణమ్మ తెలిపారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా గురువారం మండల పరిధిలోని తడకండ్రిగ, కాదలూరు, చేనిగుంటల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గర్భిణులకు, చంటిబిడ్డల తల్లులకు తల్లిపాల విశిష్ఠతపై వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు గర్భిణులు పాల్గొన్నారు.

'ర్యాలీ ఆఫ్ రివర్స్'పై అవగాహన సదస్సు

సూళ్లూరుపేట : నదుల ప్రాముఖ్యత, అనుసంధానాలపై స్థానిక గురుకుల పాఠశాలలో ర్యాలీ ఆఫ్ రివర్స్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం పాఠశాల ప్రిన్సిపాల్ పెంచల లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొదటగా విద్యార్థినులచే నదులను కాపాడుదాం అంటూ ప్రమాణం చేయించారు. అనంతరం దీనిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తోపాటు ఉపాధ్యాయులు పాల్, తస్నీరు శశి, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల చేత ప్రమాణం చేయిస్తున్న ప్రిన్సిపాల్ పెంచల లక్ష్మి

20 మద్యం సీసాల స్వాధీనం

తడ : మండల పరిధిలోని తడకండ్రిగ పంచాయతీ మదీనా కాలనీలో 20 మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఏఎస్ఐ సుబ్రహ్మణ్యంరాజు తెలిపిన వివరాల మేరకు మదీనా కాలనీలో ఓ వ్యక్తి బెల్టుషాపు నిర్వహిస్తున్నాడంటూ సమాచారం అందిందన్నారు. దీంతో అక్కడికెళ్లి తనిఖీ చేయగా 20 మద్యం సీసాలు దొరికిందని వాటిని స్వాధీనం చేసుకొని నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామన్నారు.

కేసు నమోదు

నాయుడుపేటరూరల్: నాయుడుపేటలో బెట్టింగ్ రాయుళ్లు అయిన వంశీ, హంసా పృథ్వీచంద్, కర్రా యశ్వంత్‌లపై ఎస్ఐ రవినాయక్ కేసు నమోదు చేసి నిందితులను గురువారం అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వీరిని కోర్టులో హాజరు పరిచారు.

లారీ బోల్తా..

ఎనిమిది మందికి గాయాలు

దొరవారిసత్రం: మండలంలోని మావిళ్ళపాడు వద్ద జాతీయ రహదారిపై గురువారం రాత్రి ధాన్యం లోడుతో వెళుతున్న లారీ బోల్తా పడింది. ముందు వెళుతున్న లారీని ఓవర్‌టేక్ చేయబోయిన లారీ డివైడర్‌ను ఢీకొని బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో లారీలో ఉన్న ఏడుగురు ముఠా కూలీలు, లారీ డ్రైవర్ స్వల్ప రక్త గాయాలతో బయట పడ్డారు. వారిలో లారీ డ్రైవర్ డి.బాబు, కూలీలు శ్రీహరి, మునికృష్ణ, సురేష్, కోదండం, రమేష్, ప్రవీణ్, శ్రీకాంత్ ఉన్నారు. కూలీలు అందరూ లారీ క్యాబిన్‌లో ఉండటంతో స్వల్ప గాయాలతో బయట పడ్డారు. వీరంతా తడ మండలం వాటంబేడు గ్రామ వాసులు. లారీకి ధాన్యం బస్తాలను లోడ్డు చేసేందుకు వెళ్లారు. నెల్లూరు నుంచి లారీ తమిళనాడులోని రెడిహిల్స్‌కు వెళుతుంది. సూళ్లూరుపేట టోల్‌ప్లాజా హైవే అంబులెన్స్ సిబ్బంది సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కోదండరామాపురంలో మందుబాబుల చిందులు

మనుబోలు : స్థానిక కోదండరామపురంలో ఇళ్ల మధ్య మద్యం దుకాణం పెట్టారు. దీంతో మందుబాబుల ఆగడాలు ఎక్కువయ్యాయి. ప్రజలకు కష్టాలు మొదలయ్యాయి. బుధవారం రాత్రి ఇద్దరు దుకాణం వద్ద మద్యం సేవించి గొడవపడ్డారు. ఆ గొడవ ముదిరి దాడులకు దారితీసింది. మెత్తాళ్ళ జయకృష్ణ తలకు గాయమైంది. స్థానిక మహిళలు, పిల్లలు ఇలాంటివి తరుచుగా చూడాల్సివస్తోందని ఆవేదన చెందుతున్నారు. మందుబాబులు మద్యం దుకాణం వద్దనే సేవించి దగ్గర్లో ఉన్న ఇళ్ళ వాకిళ్లలో మత్తులో పడిపోతున్నారు. దీంతో మహిళలు బయటకు రాలేక ఇళ్లకే పరిమితమై పోతున్నారు. ఎప్పుడు ఏ అఘాయిత్యం జరుగుతుందోనని భయపడిపోతున్నారు.

• ఇంటర్వ్యూ



ఉపాధి హామీలో ఉద్యాన పంటలకు రాయితీ

ఏపీవో వెంకటేశ్వర్లు

? : ఉపాధిహామీ పథకంలో ఉద్యానపంటలకు అవకాశం ఉందా.

! : ఉపాధి పథకంలో ఉద్యాన పంటల సాగుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. చిన్న, సన్నకారు రైతులు నిమ్మ, ఆపిల్ బేర్ తోటలు పెంచుకునేందుకు ప్రభుత్వం చేయూత ఇస్తోంది.

? : ఉద్యాన పంటల సాగులో పొదలకూరు లక్ష్యం ఎంత.

! : మండలంలో ఉడాది ఉపాధిహామీ పథకంలో వంద ఎకరాల్లో నిమ్మ, ఆపిల్ బేర్ తోటలు పెంచాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

? : ఇప్పటి వరకు దరఖాస్తులు ఎన్ని వచ్చాయి.

! : 40 ఎకరాల్లో నిమ్మసాగుకు దరఖాస్తులు అందాయి, మిగిలిన లక్ష్యం కూడా త్వరలో పూర్తిచేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతాం.

? : నిమ్మ సాగుకు ప్రభుత్వ సాయం ఏమేర ఉంటుంది.

! : ఒక్కో రైతులు ఐదెకరాల వరకు నిమ్మతోట సాగుచేసుకునేందుకు అవకాశం ఉంది. మొక్క నాటడం, ఖరీదు, సేద్యం, ఇతర ఖర్చులన్నీ కలిపి మూడేళ్ల వరకు ఎకరాకు రూ. 1.45 లక్షలు ప్రభుత్వ సాయంగా రైతు ఖాతాలో జమచేస్తారు.

? : మండలంలో సేద్యపు గుంతల పరిస్థితేంటి.

! : మండలంలో ఈ ఏడాది 700 సేద్యపు గుంతలు తవ్వాలని లక్ష్యం కాగా ఇప్పటి వరకు 140 సేద్యపు గుంత లు పూర్తి చేశాం, 385 సేద్యపు గుంతలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి.

- పొదలకూరు.

ఉపాధి కరువు.. బతుకు బరువు

• ఆదరణ కోల్పోతున్న చేనేత వస్త్రాలు • వలస బాటన కార్మికులు • స్పందించని ప్రభుత్వం

వెంకటాచలం: అగ్గిపెట్టెలో పట్టే నాజూకు చీర నేసిన చేనేత ఖ్యాతి. విదేశాల్లో భారత దేశ చేనేత వస్త్రాలంటే ఎనలేని మోజు. నేతన్నలు మహారాజుల్లా బతికారు. ఇది ఒకప్పటి మాట. నేటి పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. పనితనానికి కొదువ లేదు. యంత్రిక యుగం చేనేతకు గిట్టుబాటు ధర లేకుండా చేస్తోంది. కడుపు నిండక కొందరు అర్ధాకలితో అలమటిస్తుంటే, మరి కొందరు వలబాట పడుతున్నారు. పిల్లల నున్నతంగా చదివించుకోలేక నానా అగచాట్లు పడుతున్నారు. మండలంలోని కురుచెర్లపాడు, కసుమూరు, పూడిపర్తి, తిక్కవరప్పాడు, అనికేపల్లి గ్రామాల్లో అధిక సంఖ్యలో చేనేత కుటుంబాలు నివసిస్తున్నాయి. కసుమూరు, కురుచెర్లపాడు గ్రామాల్లో వీరి కోసం గతంలో ప్రభుత్వం కాలనీ ఏర్పాటు చేసి మగ్గాలనుఅందచేసింది. సంఘాలుగా ఏర్పడి ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించుకునేవారు. అయితే ఉత్పత్తి వ్యయం పెరగడం, గిట్టుబాటు ధర లభించకపోవడంతో నేతన్నల బతుకులు ఆర్థికంగా చితికిపోతున్నాయి.

ఇతర వృత్తుల్లోకి..

చేనేత వస్తువులు పెట్టడంతో కార్మికులు ఇతర వృత్తుల్లోకి వెళుతున్నారు. కొందరు టిఫిన్ సెంటర్లు, మరి కొందరు పట్టణాల్లో చిరుద్యోగులుగా మారిపోతున్నారు. మరి కొందరు మిఠాయి అంగళ్లు పెట్టుకోగా, ఇంకొందరు దర్జీలయ్యారు. ఆర్థిక స్థోమత లేనివారు ఆటో డ్రైవర్లయ్యారు.

ప్రభుత్వ సాయం నామ మాత్రమే

చేనేత రంగానికి పెద్దపీట వేస్తున్నామంటున్న ప్రభుత్వం ఆచరణలో మొండిచేయి చూపుతోంది. ముడిసరుకు ధరలు నానాటికీ పెరిగిపోతున్నాయి. వాటిని నియంత్రించేందుకు ప్రభుత్వ అధికారులు చేపడుతున్న చర్యలు శూన్యం. దీంతో తాతలనాటి కులవృత్తిని వదలలేక, కడుపు నింపని మగ్గం గుంటలో మగ్గిపోలేక చేనేత మానసిక స్థితి అగమ్యగోచరమైంది. తయారైన వస్త్రాలకు మార్కెట్‌లో గిట్టుబాటు ధరలు లభించడం లేదు. చేసిన అప్పుడు ఉరి కొయ్యలు చూపుతున్నాయి. ఈ స్థితిలో ప్రభుత్వం మద్దతు ధర, మార్కెటింగ్ వసతి కల్పించి చేనేతల బతుకుల్లో సంక్రాంతి తేవాలి.



చేనేత కొలుకోవడం కష్టమే

ముడిసరుకులు, వస్త్రాలు తయారయ్యే సమయం అధికం గా ఉండడంవల్లే మిల్లు వస్త్రాలతో పోలిస్తే చేనేత వస్త్రాల ధర ఎక్కువ. అందువల్ల వీటిని కొనుగోలు చేయడానికి ప్రజలు ముందుకు రావడంలేదు. నేతన్నకు రాయితీ ఇవ్వాల్సిన ప్రభుత్వాలు పన్నులు వసూలు చేస్తున్నాయి. భవిష్యత్తులో కూడా చేనేత కొలుకునే పరిస్థితి లేదు.

- చొప్పా కామాక్షయ్య

గిట్టుబాటు కాకనే వలసబాట

చేనేత వస్త్రాలకు గిట్టుబాటు ధర లభించనందువల్లనే కార్మికులు వలసబాట పట్టి ఇతర వత్తుల్లోకి వెళుతున్నారు. పిల్లలను చదివించుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. నేను కూడా ఇదే తరహాలో కిరాణా దుకాణం నడుపుకుంటున్నా. మా గ్రామంలో చాలా మంది మగ్గం గుంటలు వదలి ఇతర వృత్తుల్లో స్థిరపడుతున్నారు.

- కవర్తపు శ్రీనివాసులు

జిల్లాలో 7.4 లక్షల భూ సమస్యల గుర్తింపు

పొదలకూరు: ల్యాండ్ రికార్డుల ప్యూరిఫికేషన్‌లో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 7.5 లక్షల భూ సమస్యలను గుర్తించామని జాయింట్ కలెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలో ఇప్పటి వరకు జరిగిన ల్యాండ్ ప్యూరిఫికేషన్ పురోగతిపై తహసీల్దార్, ఆర్‌ఐలు, వీఆర్వోలతో సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రికార్డుల సవరణ కార్యక్రమానికి 'మీ భూమి సవరణ' లేదా 'మీ భూమికి భరోసా' పేర్లను నిర్ణయించనున్నామన్నారు. సీఎం చంద్రబాబు అనుమతితో ఈ రెండింటిలో ఒక పేరు ఖరారు చేయనున్నట్లు చెప్పారు. కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా తలపెట్టి ల్యాండ్ రికార్డుల ప్యూరిఫికేషన్ కార్యక్రమం విజయవంతమైతే రాష్ట్రమంతటా అములు చేసే అవకాశముందన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక సాఫ్ట్‌వేర్ (ఫ్యూల్) రూపొందించినట్లు ఆయన తెలిపారు. 24 రకాల భూ సమ్యలను గుర్తించడం జరిగిందని, వాటి తీవ్రతను బట్టి నాలుగు కేటగిరి (ఏ బీ సీ డీ)లుగా విభజించారన్నారు. ఈ ఏడాది డిసెంబర్ నా టికి ప్యూరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించా మన్నారు. వీఆర్వోలు తక్కువగా ఉన్నందున పొదలకూరు మండలంలో ఈ సవరణ కార్యక్రమం కొంతమేరకు వెనుకబడిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అన్నదాత నిర్మలానందబాబా, డిప్యూటీ తహసీల్దార్ పవన్‌కిషోర్, ఆర్‌ఐలు తులసీరామ్, సుప్రియ, వీఆర్వోలు పాల్గొన్నారు.



అధికారులు, వీఆర్వోలతో సమీక్షిస్తున్న జేసీ ఇంతియాజ్ అహ్మద్

నేడు వరలక్ష్మీ వ్రతం

పొదలకూరు: స్థానిక కన్యకాపరమేశ్వరీ ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తామని ఆలయ వ్యవస్థాపక పాలకమండలి అధ్యక్షుడు ఆదూరు వెంకటసుబ్బయ్య గురువారం తెలిపారు. ఉదయం 8గంటల నుంచి అమ్మవారికి అభిషేకాలు, విశేష పూజలు ఉంటాయన్నారు.

బెట్టింగ్ నిందితుల అరెస్టు

మనుబోలు : మనుబోలుకు చెందిన ఇద్దరు క్రికెట్ బెట్టింగ్ నిందితులను గురువారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకువారం రోజులుగా క్రికెట్ బెట్టింగ్ రాయుళ్లు, బుకీలపై విచారణలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే జిల్లా బుకీల దగ్గర నుంచి వచ్చిన సమాచారం మేరకు మనుబోలు బీసీ కాలనీకి చెందిన జే.నవకుమార్, కే. ప్రసాద్‌లను నాలుగు రోజుల కిత్రం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బెట్టింగ్ గురించి విచారించి సమాచారం వివరాలు రాబట్టారు. విచారణ అనంతరం అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

పోలీస్‌స్టేషన్ తనిఖీ

మనుబోలు : స్థానిక స్టేషన్‌ను గురువారం గూడూరు రూరల్ సీఐ అక్కేశ్వరరావు తనిఖీ చేశారు. దస్త్రాలు పరిశీలించారు. రోడు ప్రమాదాల నియంత్రణ, రాత్రి గస్తీలు, నేరాల అదుపునకు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాసరెడ్డి, పీసీలు పాల్గొన్నారు.



పోలీస్ స్టేషన్ తనిఖీ అనంతరం మాట్లాడుతున్న సీఐ అక్కేశ్వరరావు

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

మనుబోలు : పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు రెండు రోజులుగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి అలుపూరు పాపాయ్య మాదిగ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. లేదంటే నంద్యాల ఉప ఎన్నికల్లో మాదిగల గురించి పట్టించుకోని రాజకీయపార్టీలకు బుద్ధి చెపుతామన్నారు. అనంతరం వికలాంగుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ చాంద్‌బాషా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వలన 59 కులాలు ఏ, బి, సీ, డీలుగా వర్గీకరిస్తే మాదిగ, మాదిగ ఉపకులాలకు లబ్ది చేకూరుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి దామవరపు సుధాకర్ మాదిగ, మండల అధ్యక్షుడు తాటిపర్తి మస్తానయ్య మాదిగ, కార్యదర్శి మాతంగి మాతయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.



దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

హిందూ ధర్మ పరిరక్షణకు కృషి

పొదలకూరు: హిందూ ధర్మ పరిరక్షణకు ప్రత్యేక కృషి చేస్తున్నామని సమరత సేవా ఫౌండేషన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సాయిరామ్‌జీ పేర్కొన్నారు. పట్టణంలోని సాయిబాబా మందిరంలో గురువారం రెండు మండలాల స్థాయిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మత మార్పిడిలను నివారించేందుకు రాష్ట్రంలోని అన్ని మండలాల్లో ఆలయాలు నిర్మిస్తున్నామన్నారు. ఒక్కో మండలానికి ఆరు నుంచి పది వరకు ఆలయాలు కేటాయించామని, కొన్ని మండలాల్లో ఆలయాల నిర్మాణం జరుగుతోందన్నారు. ఫౌండేషన్ జిల్లా కో-ఆర్డినేటర్ భాను, పొదలకూరు గౌరవాధ్యక్షుడు నాగిశెట్టి దామోదర్‌రావు, కన్వీనర్ లక్కాకుల ఆనందరావు, ప్రచారక్ ఏ అమర్‌నాథ్ ఈ సమావేశంలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు, చేజర్ల మండలాల్లోని సమరత సేవా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఆవుల రామకృష్ణ

కావలిరూరల్: జాతీయ మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడిగా తుమ్మలపెంటకు చెందిన ఆవుల రామకృష్ణను ఎంపికచేస్తు గురువారం జాతీయ మత్స్యకార సంఘం ప్రకటించింది. విశాఖపట్నంలో జూలైలో జరిగిన జాతీయ మత్స్యకారుల సదస్సులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకార సంఘం అధ్యక్షుడు అనంత నగేష్ అధ్యక్షతన ఆప్కాఫ్ చైర్మన్ కొండూరు పాలిశెట్టి ఆధ్వర్యంలో జిల్లా కమిటీ ఎంపిక చేశారు. ఈ కమిటీలో ఆవుల రామకృష్ణను జిల్లా అధ్యక్షుడిగాను, సంయుక్త కార్యదర్శిగా సోమయ్యగారి రమణను ఎంపిక చేశారు. ఆవుల రామకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి వచ్చేందుకు కృషిచేసిన బీద సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణను ఆప్కాఫ్ చైర్మన్ పాలిశెట్టి, సర్పంచుల సంఘ అధ్యక్షుడు నాగన్నగారి శ్రీనివాసులు, మత్స్యకార నాయకులు సన్మానించారు.

ఇన్‌స్పైర్ అవార్డుకు వీఆర్‌జేసీ విద్యార్థులు

వెంకటగిరి: ఇంటర్‌లో రాష్ట్రస్థాయిలో అగ్రస్థానంలో నిలిచిన వారికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఇన్‌స్పైర్ అవార్డుకు స్థానిక వీఆర్‌జేసీ ఎంపీసీ విద్యార్థులు మహ్మద్‌హనీఫా, పీ జయమాధురి, కే రమ్య, ఏ ప్రసన్నసాయి ఎంపికయ్యారు. ఈ నలుగురు విద్యార్థులకు డిగ్రీ మూడు సంవత్సరాలు, ఎంఎస్సీ కోర్సులో రెండు సంవత్సరాలతో కలిపి 5 ఏళ్ల ఏడాదికి ఒక్కొక్కరికి రూ.80 వేల చొప్పున నగదు పురస్కారం అందుతుందని కళాశాల కరస్పాండెంట్ సురేష్‌కుమార్ గిండి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు.

తురిమెర్లలో ప్రజాభిప్రాయ సేకరణ

సైదాపురం: తురిమెర్ల పంచాయతీలో గురువారం శ్రీభగవాన్ మైన్ ఏర్పాటు కోసం పర్యావరణ శాఖ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయసేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ ఇంతియాజ్ మాట్లాడుతూ పరిశ్రమల వలన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలతోపాటు గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. శ్రీభగవాన్ మైన్స్ 33 హెకార్టులలో మైనింగ్ ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించామన్నారు. మైనింగ్ ఏర్పాటుకు గ్రామప్రజలకు ఎటువంటి అభ్యంతరం లేదని, ముఖ్యంగా తాగునీటి సమస్యకు మైనింగ్ యాజమానులు ముందుకురావడం మంచి పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంటు జిల్లాఅధికారి ప్రమోద్‌కుమార్‌రెడ్డి, మైన్ ఓనర్ నాగరాజు, తహసీల్దారు మునిలక్ష్మి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జేసీ ఇంతియాజ్

వరలక్ష్మి వత్రానికి ఆలయాల ముస్తాబు

డక్కిలి: వరలక్ష్మి వ్రతాన్ని మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొంటారు. శుక్రవారం వరలక్ష్మి వ్రతం ఆచరించి అమ్మవారికి పూజలు చేసి భర్తల ఆశ్వీరాదం తీసుకొంటే అంతా శుభమే జరుగుతుందన్నది భక్తులు గట్టిగా నమ్ముతున్నారు. దీంతో వరలక్ష్మి వ్రతం సందర్భంగా మండంలోని ఆలయాలన్నీ ముస్తాబయ్యాయి. మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలు అయిన దేవునివెల్లంపల్లి స్తంభాలగిరి ఈశ్వరయ్య స్వామి ఆలయం, కొలితోటలోని చెంచమ్మతల్లి ఆలయం, వెంబులూరు సమీపంలోని యోగాలక్ష్మీనరసింహ స్వామి ఆలయాలు వరలక్ష్మి వ్రతానికి సిద్ధం చేశారు. ఈ ఆలయాలకు వచ్చే భక్తులకు అనుగుణంగా ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

'ఎర్ర' స్మగ్లింగ్ నియంత్రణపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న టాస్క్‌పోర్స్ అధికారులు

వెంకటగిరి(టౌన్): పట్టణంలోని పాతబస్టాండులో మొబైల్ వ్యాను ద్వారా ఎర్రచందనం స్మగ్లింగ్ నిరోధకానికి టాస్క్‌పోర్స్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండేళ్లుగా ఐదు జిల్లాల్లో ఎర్రచందనం స్మగ్లింగ్ గణనీయంగా తగ్గిందన్నారు. ఇప్పటి వరకు మొబైల్ వ్యాను ద్వారా ఆటపాటలతో అవగాహన కల్పిస్తూ 25,300 కిలో మీటర్లు పర్యటించామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, రమేష్, పాపారావు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

వెంకటగిరి: రక్తదానం మరొకరికి ప్రాణదానంతో సమానమని సంబోధిని ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు, న్యాయవాది రాంప్రసాద్ అన్నారు. సొసైటీ ప్రథమ వార్షికోత్సవాన్ని పురష్కరించుకొని గురువారం స్థానిక విశ్వోదయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సిమ్స్ రక్తనిధికి 35 మంది యువత రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, వల్లి కార్జున్, లక్ష్మీకాంతమ్మ, వైద్యులు సుధాకర్, అరుణ్, సింధుజా, వినోద్‌కుమర్, ప్రిన్సిపాల్ నరసింహులు, వైస్‌ప్రిన్సిపాల్ ఉదయ ం భాస్కర్ పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న యువత

భూముల విలువ పెంపుతో రైతుల దిగాలు!

డక్కిలి: పెద్దనోట్ల రద్దుతో స్థిరాస్తి లావాదేవీలు తగ్గిపోగా రిజిస్ట్రేషన్ శాఖకు లక్ష్యం సమకూరడంలేదు. ఈ పరిస్థితిని ఎలాగైనా అధిగమించాలని భావించిన ప్రభుత్వం భూముల విలువ పెంచేందుకు ముమ్మరంగా కసరత్తు చేస్తోంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వ్యవసాయ భూముల వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్ విలువల వివరాలను కూడా సేకరిస్తున్నారు. ఈ మేరకు సబ్ రిజిస్ట్రారు కార్యాలయ సిబ్బంది రెవెన్యూ కార్యాలయాలకు వెళ్లి భూముల వివరాలు, వాటి మార్కెట్ విలువలను లెక్కకడుతున్నారు. అయితే ప్రతి ఏడాది ఆగస్టు ఒకవ తేదీ నుంచి భూముల ధర పెంచి రిజిస్ట్రేషన్ చేయడం ఆనవాయితీగా వస్తోంది. దీనిపై ఈ ఏడాది కూడా తగిన నిర్ణయం తీసుకోవాలని సంబంధిత శాఖ నుంచి ప్రభుత్వానికి నివేదికలు వెళ్లాయని తెలిసింది. అయితే ఇంతవరకు ఎటువంటి నిర్ణయం వెలువడలేదని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు అంటున్నారు. ఆఖరి నిమిషంలో వెలువడే అవకాశాలు ఉండటంతో వివరాలు సేకరణలో అధికారులు బిజీబిజీగా ఉన్నారు. అంతే కాకుండా ధరలు ఎలా పెంచాలి, పెంచితే ఎంత పెంచవచ్చు అన్న అనుమాలనాలు ప్రజల్లో నెలకొన్నాయి. ముఖ్యంగా భూముల రిజిస్ట్రేషన్ ధరలు పెంపుపై రైతుల్లో ఆందోళన నెలకొంది. కొంతకాలంగా భూముల క్రయవిక్రయాలు జరగక రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం బాగా పడిపోయింది. పెద్దనోట్ల రద్దుకు ముందు వరకు నిర్దేశిత లక్ష్యానికి 80 శాతం ఆదాయాన్ని ఆర్జించిన ఆశాఖ ప్రస్తుతం లక్ష్యానికి దూరంగా ఉంది. ఇదే అదునుగా భూముల మార్కెట్ ధరను బహిరంగ ధరకు అనుగుణంగా కొంచెం పెంచితే తప్ప ఆదాయంలో పురోగతి సాధ్యపడదని, అందుకే ధరలు పెంచడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోందని రిజిస్ట్రేషన్ శాఖ అధికారి ఒకరు తెలిపారు. ఏ క్షణంలోనైనా భూముల ధరలు పెరగవచ్చని సంకేతాలు వెలువడంతో రైతులు క్రయవిక్రయాలపై దృష్టి సారించారు.


పంట పొలాలు

భూముల విలువ పెంచడం దారుణం



భూముల విలువ ఒక్క సారిగా పెంచడం దారుణం. రైతులు భూములు అమ్మాలన్నా కొనాలన్నా తడిసి మోపెడు అవుతుంది. రైతు పండించిన ధాన్యంకు గిట్టుబాటు ఇవాల్సింది పోయి భూముల ధరలు పెంచడం సరికాదు.

– వెంకటేశ్వర్లు, రైతు

ప్రభుత్వం పునరాలోచించాలి



భూముల విలువ పెంచడం వల్ల రైతులు భూములు కొని వాటిని రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే మళ్లీ అప్పులు చేయాల్సి వస్తుంది. ఈ అంశాన్ని ప్రభుత్వం లోతుగా ఆలోచించి నిర్ణయం తీసుకొంటే మంచిది. ఆదాయం కోసం రైతులపై భారం తగదు.

– మాదమాల నారాయణరెడ్డి, రైతు

కరుణామయి సేవలు ప్రశంసనీయం

రాపూరు: మండలంలోని పేదలకు ఉచితంగా విద్య, వైద్యం అందిస్తున్న కరుణామయి సేవలు ప్రశంసనీయమని పెంచలకోన ఆలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ నెల్లూరు రవీంద్రరెడ్డి పేర్కొన్నారు. గోనుపల్లి కరుణామయి విద్యాలయం విద్యార్థులకు నిర్వాహకులు అందించిన పుస్తకాలను గురువారం ఆయన అందజేశారు. ప్రతి ఒక్కరికీ విద్య, వైద్యం అందుబాటులో ఉండాలన్న లక్ష్యంతో పనిచేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇక్కడి విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి సేవా తత్పరత పెంచుకోవాలన్నారు. ట్రస్టీ భరత్, గోనుపల్లి మాజీ సర్పంచు శివకుమార్‌రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం మస్తానయ్య పాల్గొన్నారు.

తెగచెర్లలో..

తెగచెర్ల ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఆ గ్రామానికి చెందిన వీరపురెడ్డి వెంకట నరసారెడ్డి తనయుడు రామనారాయణరెడ్డి గురువారం రూ.10వేలు విలువచేసే విద్యా సామగ్రిని విద్యార్థులకు ఉచితంగా అందజేవారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాసులు, హెచ్‌ఎం పెంచలయ్య పాల్గొన్నారు.


విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న రవీంద్రరెడ్డి

సంక్షిప్తం..

ముగ్గురు క్రికెట్ బుక్కీల అరెస్టు

వెంకటగిరి: పట్టణంలో క్రికెట్ బెట్టింగ్ బుకీలుగా వ్యవహరిస్తున్న ముగ్గురు వ్యక్తులను గురువారం ఎస్‌ఐ కొండప్ప నాయుడు అదుపులోకి తీసుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదుపులోకి తీసుకొన్న ముగ్గర్ని విచారించి కోర్టుకు హాజరు పరిచినట్లు వివరించారు.

ఐదుగురి అరెస్ట్

కలువాయి : క్రికెట్ బెట్టింగ్ కేసులో గురువారం ఐదుగురు యువకులను అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పర్చినట్లు ఎస్‌ఐ ఆవుల సైదులు తెలిపారు. నాలుగు రోజుల క్రితం క్రికెట్ బెట్టింగుల వ్యవహారానికి సంబంధించి పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్న కలువాయికి చెందిన ఐదుగురిపై కేసు నమోదు చేశారు.

పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు

వెంకటగిరి: పట్టణంలోని పేకాట స్థావరాలపై గురువారం ఎస్‌ఐ కొండప్ప నాయుడు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పాల కేంద్రం వద్ద పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకొని రూ.65 వేలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదుపులోకి తీసుకొన్న ఆరుగురిని కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్‌ఐ వివరించారు.

ఎమ్మార్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి

రాపూరు: తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల లోపు చిన్నారులకు తప్పని సరిగా ఎమ్మార్ వ్యాక్సిన్ వేయించుకోవాలని వేపినాపి వైద్యులు నర్మదాదేవి తెలిపారు. స్థానిక అగర్తకట్టలో వైద్య సిబ్బంది వేస్తున్న వ్యాక్సిన్ కార్యక్రమాన్ని గురువారం ఆమె పరిశీలించారు. పాఠశాలల్లో ఉన్న పిల్లలందరికీ తొలుత చుక్కలు వేయాలని, అనంతరం బడులకు రాని పిల్లలను గుర్తించి చుక్కలు వేయాలన్నారు.

ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు

వెంకటగిరి: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో చట్టబద్ధత కల్పించాలని కోరుతూ గురువారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట రిలే దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పల్లిపాటి రవి మాదిగ, కంటేపల్లి మణి, పందిటి రమణయ్య పాల్గొన్నారు.

డక్కిలి: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు డక్కిలిలో 13 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మల్లికార్జున మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ దీక్షలపై ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ నోరుమెప్పెకపోవడం దారుణమన్నారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే వరకు దీక్ష కానసాగిస్తామన్నారు.


వెంకటగిరి: దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

రాపూరు: ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ చేపడుతున్న దీక్షలు గురువారం నాటికి 6వ రోజుకు చేరుకున్నాయి. నాయకులు రంగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి పార్లమెంటు సమావేశాల్లో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు.

● ఇంటర్వ్యూ



ఎర్రచందనం అక్రమ రవాణా అరికట్టేందుకు చర్యలు

● మరిదినాయుడు, ఎస్‌ఐ

? ఎర్రచందనం స్మగ్లింగ్ నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకొంటున్నారు.

! వెలుగొండ అడవుల్లో ఎర్రచందనం స్మగ్లింగ్ పూర్తిగా అరికట్టాలని ఎస్పీ రామకృష్ణ ఆదేశాలు ఇచ్చారు. ఎర్రచందనం స్మగ్లింగ్ పూర్తిగా రూపుమాపేందుకు పటిష్ట చర్యలు తీసుకొంటున్నాం.

? కొండకింద గ్రామాల్లో ఎర్రచందనం చెట్లు నరికేందుకు వెళుతున్న కూలీలను ఎలా కట్టడి చేయగలరు.

! ఎస్పీ ఆదేశాల మేరకు ఇప్పటికే కొండకింద గ్రామాల్లో గట్టి నిఘా ఏర్పాటు చేశాం. ఎర్రచందనం పుల్ల కూడా అడవుల్లోంచి వెళ్లకుండా అడ్డుకొంటాం.

? ఎర్రచందన స్మగ్లింగ్ పూర్తిగా తగ్గిందని భావిస్తున్నారా.

! ఈ ప్రాంతంలో ఎర్రచందనం స్మగ్లింగ్ పూర్తిగా తగ్గుముఖం పట్టింది. ఇతర ప్రాంతాల నుంచి ఈ మార్గంలో వెళుతూ అక్కడక్కడ ఎర్రచందనం పట్టుబడుతుంది.

– డక్కిలి

సినిమా గైడ్

వెంకటగిరి

త్రిభువని:	గౌతమనంద
జ్యోతిమహల్:	నాయకి
భ్రమరాంబ :	ఫిదా

రాపూరు

శ్రీనివాసమహల్:	గౌతమ్‌నందా
వెంకటేశ్వరమహల్:	ఫిదా